Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శనివారం, మే 16, 2026 | సంపుటి - 20 | సంచిక 238 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల

### లీటర్‌పై కనీసంగా రూ.3 పెంపు
### ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం




న్యూఢిల్లీ : ఊహించినట్లుగానే.. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న సంక్షోభం నేపథ్యంలో..

తరువాయి 2లో

## పెట్రో ధరల పెంపు అనివార్యం



### కాంగ్రెస్, బిఆర్ఎస్‌లవి పనీపాటలేని విమర్శలు
### మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ : పెట్రోల్, డీజిల్ ధరల పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకొంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పనీపాట లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు



## జహీరాబాద్‌లో
# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

### రూ.650 కోట్ల పెట్టుబడితో భారీ ఫుడ్ ఇండస్ట్రీ

- దామోదరతో కలసి ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు
- త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం అని వెల్లడి

సంగారెడ్డి : తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ కోసం తాము పనిచేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. జహీరాబాద్ లాంటి ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం తాము కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం కొండాపూర్ మండలం తొగర్‌పల్లిలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహలు పర్యటించారు. రూ.650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల్లో భారీ ఫుడ్




ఇండస్ట్రీకి మంత్రులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. 1500 మంది స్థానిక మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కేజేఎస్ యూనిట్‌కి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు.

తరువాయి 2లో



## వచ్చే ఏడాది నీట్ ఆన్‌లైన్ పరీక్ష

### లీకేజీని అరికట్టేందుకు చర్యలు
### కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ : నీట్ పేపర్ లీక్ వ్యవహారం సంచలనం సృష్టించింది. దాంతో మే 3న నిర్వహించిన పరీక్షను రద్దు చేసి, మళ్లీ జూన్ 21న ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మీడియాతో మాట్లాడారు. వచ్చే ఏడాది నుంచి నీట్ పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని వెల్లడించారు. జూన్ 21న నీట్ రీఎగ్జామ్ తేదీ ఖరారైంది. నీట్ ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలపై

2లో



## హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులు

### రైల్వేశాఖతో కలసి ప్రతిపాదనలు సిద్ధం చేయండి
### అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు

హైదరాబాద్ : హైదరాబాద్ కేంద్రంగా ప్రతిపాదిత హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం డా.బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర రైల్వే శాఖ భాగస్వామ్యంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు.

తరువాయి 2లో

## నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్

### జూన్ 21న ఎగ్జామ్ నిర్వహణకు తేదీ ఖరారు
### వివరాలు వెల్లడించిన ఎన్‌టిఎ

న్యూఢిల్లీ : ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో రద్దయిన నీట్ యూజీ 2026 పరీక్షను మళ్లీ నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారైంది. జూన్ 21న, ఆదివారం ఈ పరీక్ష జరగనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ మేరకు ఎన్‌టీఏ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రీఎగ్జామ్‌కు సంబంధించి అధికారిక మార్గాల్లో వచ్చే సమాచారాన్నే విశ్వసించాలని విద్యార్థులను ఎన్‌టీఏ కోరింది. హాల్‌టికెట్, ఇతరత్రా వివరాలను త్వరలోనే వెల్లడించనుంది. దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 3వ తేదీన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష-యూజీని (నీట్-యూజీ) నిర్వహించిన సంగతి తెలిసిందే.

తరువాయి 2లో

## యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్



### రక్షణ రంగంలో భారత్ స్వావలంబన దిశగా పురోగతి
### పుట్టపర్తి పర్యటనలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్

పుట్టపర్తి : యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్ అని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్యానించారు. ఆర్థిక, వ్యవసాయ శాఖల్లో డ్రోన్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఏపీలో రూ.480 కోట్లతో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ప్రారంభిస్తున్నామని చెప్పుకొచ్చారు. శుక్రవారం పుట్టపర్తిలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, సీఎం చంద్రబాబు పర్యటించారు. పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. రూ.15,803 కోట్లతో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టారు. పుట్టపర్తి - కోడూరు రోడ్డులోని 130 ఎకరాల విస్తీర్ణంలో డిఫెన్స్ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడారు. ఆయుధ ఉత్పత్తిలో స్వావలంబన దిశగా భారత్ అధ్యయనం చేస్తోందని తెలిపారు. రక్షణ శాఖలో సంపూర్ణ స్వావలంబన సాధించాలనేది కేంద్ర లక్ష్యమని ఉద్ఘాటించారు. గత పదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య అంతరం తగ్గించడానికి కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. డ్రోన్ హబ్‌గా కర్నూలు ఉంటుందని స్పష్టం చేశారు. ఆ దిశగా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. పబ్లిక్, ప్రైవేటు రంగాలు చేయిచేయి కలిపి నడుస్తున్నాయని తెలిపారు. గత పదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య అంతరాన్ని తగ్గించామన్నారు.

2లో



## ఆత్మహత్యలు కావు..
## వ్యవస్థలు చేసిన హత్యలు

### నీట్ విద్యార్థుల ఆత్మహత్యపై రాహుల్ ఆందోళన
### ప్రభుత్వం ఎప్పుడు కళ్లు తెరుస్తుందని ప్రశ్న

న్యూఢిల్లీ : నీట్ పరీక్షల రద్దుతో ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థులవి వ్యవస్థలు చేసిన హత్యలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నీట్ పరీక్షలకు సంబంధించిన ఆత్మహత్య ఘటనలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల కుంభకోణాలు, అవినీతి కారణంగా విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతోందని ఆరోపించారు. సోషల్ మీడియా వేదికగా రాహుల్ గాంధీ పోస్టు పెట్టారు. లఖింపూర్ ఖేరీకి చెందిన 22 ఏళ్ల హృతిక్ మిశ్రా చివరిసారిగా 'నేను ఇకపై పోటీ పరీక్షలు రాయను' అని చెప్పిన మాటలను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ

తరువాయి 2లో

## దేశం గర్వించేలా
# పుట్టపర్తి అభివృద్ధి

- రాయలసీమ ఒకప్పుడు డ్రాట్ జోన్
- ఇప్పుడు గ్రోత్ జోన్‌గా మారింది
- జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 600 కిలోల బంగారం ఉత్పత్తి
- అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టుకు శంకుస్థాపన
- దేశ అభివృద్ధిలో ఇక ఏపి కీలక భూమి అన్న చంద్రబాబు




పుట్టపర్తి : దేశం గర్వించే రక్షణ కేంద్రంగా పుట్టపర్తి తయారుకాబోతందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో 650 ఎకరాల్లో అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టు నిర్మాణానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. పుట్టపర్తి అనగానే సత్యసాయిబాబా గుర్తొస్తారు. తన బోధనలతో విశ్వశాంతికి కృషి చేశారు.రాయలసీమ ఒకప్పుడు డ్రాట్ జోన్ అని.. ఇప్పుడు గ్రోత్ జోన్‌గా మారిందన్నారు. ఒకప్పుడు గోల్డ్ అంటే కేజీఎఫ్ గుర్తొచ్చేదని.. ఇకపై జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ అని చెప్పుకుంటారని తెలిపారు. ఈ ఏడాది జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 600 కిలోల బంగారం ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 1,500 కిలోల బంగారం ఉత్పత్తి చేస్తామన్నారు. బంగారం ఉత్పత్తికి చిరునామాగా ఏపీ నిలవనుందని చెప్పుకొచ్చారు.

2లో



## ఫైటర్‌జెట్ల తయారీ కేంద్రం ఏర్పాటు

### ప్రధాని మోడీకి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు

అమరావతి : శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఏఎంసీఏ ప్రాజెక్టుకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. పుట్టపర్తిలో రూ.15,803 కోట్ల పెట్టుబడితో ఫైటర్‌జెట్ల తయారీ కేంద్రం ఏర్పాటు కానుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 7,500 మంది ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఏఎంసీఏ ప్రాజెక్టుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి, పరివర్తనాత్మక జాతీయ కార్యక్రమాల ద్వారా రాష్ట్రాలకు

2లో

# కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

**బ్రిడ్జిపై నుంచి అదుపుతప్పి కిందపడ్డ ట్రాక్టర్**

**ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం**

బెంగళూరు,మే15 : కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మునీరాబాద్ సమీపంలో బ్రిడ్జిపై వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి కిందపడటంతో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడగా, వారిలో 10 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న వారు ఓ కార్యక్రమం ముగించుకుని తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బ్రిడ్జిపై మలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ట్రాక్టర్ కిందకు పడిపోయిందని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే లారీ ఢీకొట్టడంతో వంతెన పైనుంచి ట్రాక్టర్ కిందపడిందని కూడా అంటున్నారుజ ఈ ప్రమాదంలో ఏడాది చిన్నారి సహా ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. మరో 10 మందికి గాయాలయ్యాయి. కొప్పల తాలూకా మునీరాబాద్ వద్ద వంతెనపై ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగే సమయానికి ట్రాక్టర్‌లో 16 మంది ఉన్నారు. మునీరాబాద్ సమీపంలోని హులిగమ్మ దర్శనానికి ట్రాక్టర్‌లో భక్తులు వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టింది. మృతులను సండూరు, కూడ్లిగి ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. ఘటనాస్థలాన్ని కొప్పల, విజయనగర ఎస్పీలు పరిశీలించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన 10 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదానికి గల అసలు కారణాలపై విచారణ చేపట్టారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పరువు నష్టం కలిగించేలా వార్తల ప్రసారం

**సిటీసివిల్ కోర్టును ఆశ్రయించిన బండి సంజయ్**

హైదరాబాద్,మే15 : కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. తనపై మీడియా, సోషల్ మీడియా, యూట్యూబ్‌లో పరువు నష్టం కలిగించేలా వార్తలు ప్రసారం చేస్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. తన కుమారుడు భగీరథ్ పోక్సో కేసుతో పాటు తనపైన దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో తన పేరు, ఫొటోలు, వీడియోలు వాడొద్దంటూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన పేరుతో ఇప్పటివరకు సోషల్ మీడియాలో, యూట్యూబ్ ఛానళ్లలో ఉన్న వీడియోలను తొలగించాలని కోర్టును బండి సంజయ్ కోరారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగేలా ప్రచారం జరుగుతోందని న్యాయస్థానానికి బండి సంజయ్ వివరించారు. ఈ క్రమంలో సోషల్ మీడియా, యూట్యూబ్, మీడియాలో బండి సంజయ్‌పై వచ్చిన కథనాలను వెంటనే తొలగించాలని సిటీ సివిల్ కోర్టు ఆదేశించింది. తదుపరి ఆదేశాల వరకు ఎలాంటి కథనాలు ప్రసారం చేయొద్దని న్యాయస్థానం స్పష్టం చేసింది. యూట్యూబ్, సోషల్ మీడియాలో బండి సంజయ్‌కి వ్యతిరేకంగా ఉన్న పోస్టులను వెంటనే తొలగించాలని సిటీ సివిల్ కోర్టు ఆదేశించింది.

# బండి సంజయ్ కుమారుడిని అప్పగించాలి

**నైతికిత నిరూపణలకు ఇదే సమయం: రేవంత్**

హైదరాబాద్,మే15 : పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్ పారిపోవడం తప్పు అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ నైతిక బాధ్యత తీసుకుని కుమారుడిని అప్పగించాలని.. అలా చేస్తే ఆయన గౌరవం పెరుగుతుందని తెలిపారు. ఎలాంటి కేసులనైనా ధైర్యంగా ఎదుర్కోవాలని.. పారిపోతే సమస్యలకు పరిష్కారం దొరకదని చెప్పారు. బండి సంజయ్ కింది నుంచి కష్టపడి పైస్థాయికి వచ్చారని.. కుమారుడి కారణంగా ఆయనకు తలవంపులు వచ్చాయని సీఎం అన్నారు. తప్పయినా.. ఒప్పయినా ఆయన నిలబడి సమాధానం చెప్పాలన్నారు. తక్షణమే కుమారుడిని పీఎస్‌లో అప్పగించాలని రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ కేసులో ఎవరిది తప్పనే విషయాన్ని విచారణ అధికారులు తేలుస్తారన్నారు.

# యువతి మోసం చేయడంతో వ్యక్తి ఆత్మహత్య

రంగారెడ్డి,మే15 : సహజీవనం చేసిన మహిళ మోసగించిందని ఆరోపిస్తూ ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొహెడలో ఈ ఘటన చోటుచేసుకుంది. యువతి మోసం చేసిందంటూ వీడియో రికార్డు చేసి గోవర్ధన్ అనే వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. నాలుగేళ్లుగా గోవర్ధన్, ఆ యువతి సహజీవనం చేస్తున్నారు. పుట్టిన కుమారుడిని ఆమె విక్రయించి మరో వివాహం చేసుకుందని వీడియోలో గోవర్ధన్ ఆరోపించాడు. అతడి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఆగివున్న రైలు బోగీలో మంటలు

హైదరాబాద్,మే15 : నాంపల్లి రైల్వేస్టేషన్‌లో అగ్నిప్రమాదం జరిగింది. జైపుర్ వెళ్లాల్సిన రైలు ఏసీ బోగీలో మంటలు వచ్చాయి. నాలుగో నంబర్ ప్లాట్‌ఫామ్‌పై నిలిపి ఉండగా ఈ ఘటన చోటుచేసుకుంది. అగ్నిమాపక సిబ్బంది మూడు ఫైరిరజన్లతో ఘటనాస్థలికి చేరుకుని బీ1 బోగీలో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు.

# పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేయాల్సిందే

**ఆందోళనలకు సిద్ధం అవుతున్న బిఆర్ఎస్ నేతలు**

**నర్లపూర్ నుంచి ఉదండాపూర్ వరకు పాదయాత్ర**

**మాజీమంత్రి శ్రీనివాసరెడ్డి వెల్లడి**



మహబూబ్‌నగర్ : పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకులు పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రైతాంగాన్ని, జిల్లా ప్రజలను ఆదుకోవాలనే సంకల్పంతో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. మహబూబ్ నగర్ జిల్లా అత్యధికంగా వలస పోయిన జిల్లా. సాగునీరు ఇస్తే వలసలు తగ్గుతాయాని భావించి బీఆర్ఎస్ హయాంలో పాలమూరు ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేసి 90 శాతం పనులు పూర్తి చేశాం. పది శాతం పనులు పూర్తి చేస్తే రైతులకు సాగునీరు అందుతుంది. కానీ ఇప్పటికి మోటార్లు ఆన్ చేయడం లేదు. పాలమూరు ప్రాజెక్ట్ పూర్తి చేయాలని నర్లపూర్ నుంచి ఉదండాపూర్ వరకు పాదయాత్ర చేసి ప్రభుత్వం మెడలు వంచుతామని వెల్లడించారు. కేసీఆర్‌ను కలిసి పాదయాత్ర పై చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామని, జూన్ నెలలోనే పాదయాత్ర ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, అంజయ్య యాదవ్, మర్రి జనార్ధన్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, బీఅర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, వాణి దేవి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఆంజనేయులు గౌడ్, వాల్య నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, ఇంతియాజ్, బీఆర్ఎస్ గద్వాల ఇన్‌ఛార్జ్ హనుమంతు నాయుడు తదితరులు పాల్గొన్నారు.పాలమూరు వ్యక్తి ముఖ్యమంత్రి అయి జిల్లాకు ఏమైనా చేస్తారని ఎక్కువ మంది ఓట్లు వేశారు. కానీ ఇప్పుడు పాశ్చతాపం పడుతున్నారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. పాలమూరు ప్రాజెక్ట్ ద్వారా ఉమ్మడి జిల్లాలో 10 లక్షల ఎకరాలకు సాగునిరు ఇచ్చే అవకాశం ఉందని వివరించారు. ప్రాజెక్ట్ ను సందర్శించి పనులు పూర్తి చేసేందుకు పాలకులు దృష్టి పెట్టాలని సూచించారు. కాళేశ్వరం మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా మంత్రులకు ప్రాజెక్ట్‌లపై అవగాహన లేదని దుయ్యబట్టారు. పాలమూరు ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి సమీక్షా చేయాలని, ప్రతిపక్ష పార్టీ నాయకుల అభిప్రాయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. వడ్లు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. ÷–రభుత్వం వ్యవసాయ రంగాన్ని విస్మరించిందని, ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. పండించిన పంట కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆరోపించారు. పాలమూరు ప్రాజెక్ట్ మీద కనీసం రివ్యూ చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. కాంగ్రెస్ నాయకులు కేసులు వేసి ప్రాజెక్ట్ ఆపాలని చూసినా 90 శాతం పనులు పూర్తి చేసి ఒక పంపును కేసీఆర్ ప్రారంభించారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ తిరిగి అధికారం లోకి వచ్చి ఉంటే 5 నెలల్లోనే పాలమూరును పూర్తి చేసే వాళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసి ఉంటే రిజర్వాయర్లు నింపుకునేందుకు అవకాశం ఉండేదని, పాలమూరు ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు.

# ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ అత్యాచార కేసు

**నిర్లక్ష్యం వహించిన ముగ్గురు పోలీస్ అధికారుల సస్పెన్షన్**

కోల్‌కతా,మే15 : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో విద్యార్థిని అత్యాచారం, హత్య కేసులో విధినిర్వహణల్లో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు అధికారులపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి వేటు వేశారు. ఆ ముగ్గురినీ సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. వీరిలో అప్పటి కోల్‌కతా పోలీస్ కమిషనర్ వినీత్ గోయెల్, అభిషేక్ గుప్తా, మనోజ్ ముఖోపాధ్యాయ్ ఉన్నారు. కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పటల్‌లోని 31 ఏళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్ 2024 ఆగస్టులో అత్యాచారం, హత్యకు గురైంది. ఈ ఘటన సంచలనమైంది. వైద్యులు, విద్యార్థులు, పౌర సమాజం నిరసనలకు దిగారు. ఈ ఘటనలో నిందితులను శిక్షించి న్యాయం చేయాలని, పనిప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ఆసుపత్రి అధికారులు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యత వహించాలని డిమాండ్లు వెల్లువెత్తాయి. సాక్ష్యాలను తారుమారు చేయడం, పోలీసు చర్యలో జరుగుతున్న జ్యాపం, సంస్థాగతమైన నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు ఆదేశాలతో ఈ కేసును సీబీఐ చేపట్టింది. పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో ఈ ఘటనను బీజేపీ ప్రధానంగా ప్రస్తావించింది. ఆర్జీ కర్ బాధితురాలికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చింది. బాధితురాలి తల్లికి రత్న దేబ్‌నాథ్‌కు పానిహతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టిక్కెట్ కూడా ఇచ్చింది. ఆ నియోజకవర్గం నుంచి టీఎంసీ అభ్యర్థి తీర్థంకర్ ఘోష్‌పై రత్న దేబ్‌నాథ్ 28,836 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు. ఈ క్రమంలో ఆ ముగ్గురు అధజకారులపై సిఎం తక్షణ చర్యలకు ఉపక్రమించారు.

# నందిగ్రామ్‌కు రాజీనామా చేసిన సువేందు

**భవానీపూర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తానని వెల్లడి**

**రాజీనామాను స్పీకర్‌కు అదంచేసిన సిఎం**

కోల్‌కతా,మే15 : పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో రెండు సీట్లలో గెలిచిన ఆయన నందిగ్రామ్ అసెంబ్లీ సీటుకు శుక్రవారంనాడు రాజీనామా చేశారు. గెలిచిన మరో నియోజకవర్గం భవానీపూర్‌ను తనవద్దే ఉంచుకున్నారు. నందిగ్రామ్ నియోజకవర్గానికి చేసిన రాజీనామాను స్పీకర్ రతీంద్ర బోస్‌కు సువేందు అందజేశారు. అసెంబ్లీ నిబంధనల ప్రకారం ఎవరైనా రెండు నియోజకవర్గాల్లో గెలిచినప్పటికీ ఒక నియోజకవర్గాన్ని14 రోజుల లోపు వదులుకోవాల్సి ఉంటుంది. పూర్వ మేదినీపూర్ జిల్లాలోని నందిగ్రామ్, సౌత్ కోల్‌కతాలోని భవానీపూర్ నుంచి ఇటీవల సువేందు పోటీ చేశారు. నందిగ్రామ్ నియోజకవర్గంలో టీఎంసీ అభ్యర్థిగా పబిత్ర కర్ పోటీ చేశారు. ఆయనపై సువేందు 9,655 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. భవానీపూర్ నుంచి టీఎంసీ అభ్యర్థిగా ఆ పార్టీ అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పోటీ చేశారు. అయితే సువేందు చేతిలో 15,105 ఓట్ల తేడాతో ఆమె ఓడిపాయారు. నందిగ్రామ్ సీటుకు రాజీనామాచేసిన అనంతరం సువేందు మాట్లాడుతూ, భవానీపూర్ నుంచి తాను ప్రమాణస్వీకారం చేశారని, నిబంధనల ప్రకారం ఒక సీటును వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు. నందిగ్రామ్ నియోజకవర్గం అభివృద్ధిని కొనసాగిస్తానని, నియోజకవర్గానికి తాను దూరమయ్యాయని ప్రజలు అనుకోవద్దని అన్నారు. ఫిరోజా బీబీ సమయం నుంచి కూడా తాను ఆ నియోజకవర్గం కోసం పాటుపడుతున్నట్టు చెప్పారు.

# రాహుల్ విదేశీ పర్యటనలపై కిరణ్ రిజిజు అభ్యంతరం

**పార్లమెంట్‌కు సమాచారం ఇవ్వండ లేదన్న కేంద్రమంత్రి**

న్యూఢిల్లీ,మే15 : లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శుక్రవారనాడు ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంటరీ నిబంధనలను రాహుల్ పాటించాలని, నిబంధనల ప్రకారం విదేశీ పర్యటనలకు ముందు లోక్‌సభ లేదా రాజ్యసభ సెక్రటేరియట్‌కు ఆ వివరాలు తెలియజేయాల్సి ఉంటుందని శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. రాహుల్ విదేశీ పర్యటనలు చేసే హక్కును తాము నిరోధించడం లేదని, అయితే సమాచారం మాత్రం ఇవ్వాలని కోరుతున్నామని కిరణ్ రిజిజు చెప్పారు. 'ప్రతి ఎంపీ విదేశీ పర్యటనలకు వెళ్లొచ్చు. కానీ మూడు వారాల ముందు సమాచారం ఇవ్వాలి. రాహుల్ గాంధీని ఆహ్వానించే ఏజెన్సీలు, సంస్థలు ఆ ఖర్చులు పెట్టుకోవచ్చు. అయితే అది విదేశీ కంట్రిబ్యూషన్ (నియంత్రణ) చట్టం కిందకు వస్తుంది. అందువల్ల ఆ సమాచారాన్ని హోం శాఖకు షేర్ చేయాల్సి ఉంటుంది' అని అన్నారు. రాహుల్ గాంధీ 2004లో తొలిసారి ఎంపీ అయినప్పటి నుంచి 54 సార్లు విదేశీ పర్యటనలు చేసినట్టు రిజిజు చెప్పారు. '54 పర్యటనలకే అది పరిమితం కాదు. ఎన్నిరోజులు ఆయన విదేశాల్లో ఉన్నారు, ఖర్చుల సంగతేమిటి? ఇవన్నీ లెక్కల్లోకి వస్తాయి. ఆ దృష్ట్యా రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నిబంధనలు పాటించి తగిన సమాచారాన్ని అధికారులకు ఇవ్వాలి. మూడు వారాలకు ముందే ప్రతిపాదిత పర్యటనను లోక్‌సభ స్పీకర్‌కు చెప్పాలి. విదేశీ అతిథ్యాన్ని ఆయన అంగీకరించి ఉంటే ఆ విషయాన్ని ఎఫ్‌సీఆర్‌ఏ కింద హోం శాఖకు తెలియజేయాల్సి ఉటుంది' అని వివరించారు. చట్టం అనేది అందరికీ సమానమేనని, కేవలం లోక్‌సభ విపక్షనేతను ఉద్దేశించి తాను ఈ విజ్ఞప్తి చేయడం లేదని చెప్పారు. దేశంలో అమల్లో ఉన్న చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు

**కేశరావు చైర్మన్‌గా కమిటీ ఏర్పాటు**

హైదరాబాద్,మే15 : ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి, వారి సేవలు,త్యాగాలను గౌరవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ శుక్రవారం జీఓ ఆర్టీ నం.679 జారీ చేసింది. ఉద్యమంలో కొందరు ప్రాణత్యాగం చేయగా, మరికొందరు శారీరక వైకల్యానికి గురయ్యారు. పలువురిపై కేసులు నమోదై జైలు జీవితం గడిపిన నేపథ్యంలో, వారి సేవలను అధికారికంగా గుర్తించాలనే చాలాకాలంగా ఉన్న డిమాండ్‌పై ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కమిటీకి ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావు చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. సభ్యులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ విప్ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి నియమితులయ్యారు. సాధారణ పరిపాలన శాఖ పొలిటికల్ సెక్రటరీ ఈ కమిటీకి కన్వీనర్‌గా ఉంటారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ముందుగా స్పష్టమైన ప్రమాణాలను రూపొందించడం ఈ కమిటీ ప్రధాన బాధ్యత. ఆ ప్రమాణాల ఆధారంగా ఉద్యమకారుల జాబితాను సిద్ధం చేస్తుంది. అనంతరం వారికి ఎలాంటి గుర్తింపు, గౌరవం, సౌకర్యాలు కల్పించాలనే అంశాలపై ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుంది. కమిటీ అవసరమైతే అధికారులను పిలిపించుకోవచ్చు. సమాచారం సేకరించవచ్చు. సమావేశాలు నిర్వహించవచ్చు. అవసరమైన ఇతర వ్యక్తులు, అధికారులను కూడా సంప్రదించవచ్చు. కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి వీలైనంత త్వరగా సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, కార్యదర్శులు కమిటీకి అవసరమైన సహకారం అందించాలని ప్రభుత్వం ఆదేశించింది.

# ధరల పెంపుపై భగ్గుమన్న కాంగ్రెస్

**ఇక సైకిలే దిక్కన్న అఖిలేశ్ యాదవ్**

న్యూఢిల్లీ,మే15 : దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను లీటర్‌కు రూ.3 చొప్పున పెంచుతూ ఆయిల్ కంపెనీలు కీలక నిర్ణయం తీసుకోవడంపై ప్రతిపక్షాలు తీవ్రంగా తప్పుబట్టాయి. ఈ క్రమంలో ప్రధాని మోదీపై కాంగ్రెస్ ఘాటు విమర్శలు చేసింది. 'ద్రవ్యోల్బణ వ్యక్తి మోదీ. ఈరోజు మరోసారి ప్రజలపై కొరడా ఝుళిపించారు' అంటూ కాంగ్రెస్ తన అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు చేసింది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ధరల పెంపును ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికలకు ముడిపెట్టింది. ఎన్నికలు ముగిసిన వెంటనే మోదీ తన వసూళ్లు ప్రారంభించారంటూ ఆరోపించింది. ఎన్నికల తర్వాత ఇంధన ధరలు పెరుగుతాయన్నది ఊహించినదే అంటూ తృణమూల్ కాంగ్రెస్ దుయ్యబట్టింది. ప్రజలపై భారాన్ని తగ్గించేందుకు పెట్రోల్, డీజిల్‌పై విలువ ఆధారిత పన్ను తగ్గిస్తుందా అంటూ పశ్చిమబెంగాల్‌లో కొత్తగా కొలువుదీరిన భాజపా నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కేంద్రం ఇంధన ధరలు పెంచడంపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ వ్యంగ్యంగా స్పందించారు. 'మీరు ముందుకుసాగాలంటే.. సైకిల్ ఒక్కటే ఆప్షన్' అని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. దీనికి సైకిల్ తొక్కుతూ ఉన్న క్యారికేచర్‌ను పంచుకున్నారు. 'సైకిల్ పైనే ప్రయాణం కొనసాగిస్తామని ఇదివరకే చెప్పాం' అని దానికి ఆయన క్యాప్షన్ పెట్టారు. కాగా.. సమాజ్‌వాదీ పార్టీ గుర్తు సైకిల్ కావడం గమనార్హం. ఇక, పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. దీంతో ప్రభుత్వరంగ చమురు కంపెనీలపై ఆర్థిక ఒత్తిళ్లు ఎక్కువయ్యాయి. ఈక్రమంలోనే లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి.

# తమిళనాడులో విదేశీయుల ఓటు

**ఇమ్మిగ్రేషన్ అధికారుల దర్యాప్తుతో బయటపడ్డ వ్యవహారం**

**పదిమందిని అరెస్ట్ చేసిన పోలీసులు**

చెన్నై,మే15 : తమిళనాడు ఎన్నికల్లో విదేశీయులు ఓటేసిన వైనం బయటపడింది. ఎన్నికల అధికారుల కళ్లు గప్పి ఓట్లేయడం సంచలనంగా మారింది. ఎన్నికల ఫలితాలు వెల్లడైన తర్వాత.. విదేశీయులు ఓటింగ్ పాల్గొన్నట్లు వచ్చిన సమాచారంతో దర్యాప్తు జరిపిన ఇమ్మిగ్రేషన్ అధికారులు.. పది మందిని అరెస్టు చేశారు. గత ఎన్నికల్లో ఓట్లేసిన వారిని చెన్నై, మధురై విమానాశ్రయాలలో అరెస్టు చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఎక్కువగా శ్రీలంకకు చెందినవారే ఉన్నారు. విదేశీ వీసా ఉండి కూడా తమిళనాడులో ఎలా ఓట్లు వేశారనేది ప్రశ్నార్థకంగా మారింది. అరెస్టైన 10 మందిలో.. రంజిని (59), సర్ఫుదీన్ (68), నీలాంతి (44), జయంతన్ (40), చార్లీ బాలచంద్రన్ (48), చక్రవర్తి లోగప్రియ (50), సునీత చక్రవర్తి (48) మొదలైన వారు శ్రీలంకం పౌరులు. వీరితో పాటు బ్రిటన్‌కు చెందిన అయ్యదురై (53), ఇండోనేషియాకు చెందిన టిటిన్ మరియాట్టి (47), కెనడాకు చెందిన జితేంద్రనాథ్ (38) అరెస్టైన వారి లిస్టులో ఉన్నారు. చెన్నై, మధురై ఎయిర్ పోర్టులలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇండియా నుంచి విదేశాలకు వెళ్తున్న క్రమంలో.. వారి చూపుడు వేలుకు ఇంకు గుర్తు ఉండటం గమనించారు. విదేశాల వీసా కలిగి ఉండి.. ఇంకు మార్కు గుర్తులు ఉండటమేంటనే అనుమానంతో విచారించారు. దీంతో వాళ్లు మొన్నటి ఎన్నికల్లో ఓటేసినట్లు ఒప్పుకున్నారు. శ్రీలకం వీసాతో వచ్చిన వారికి కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఓటరు గుర్తింపు కార్డులు ఉండటం గమనార్హం. విదేశీయులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం చట్టవిరుద్ధంగా నేరమని.. జారీ చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. అయితే మొటి అరెస్టు మంగళవారం (మే 12) చేసినట్లు పోలీసులు తెలిపారు. విదేశీయులు ఓటు వేశారనే అంశం ఇప్పుడు తమిళనాడు రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఇప్పటికే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కారణంగా లక్షల ఓట్లు తొలగించారు. అలాంటి పరిస్థితుల్లో మళ్లీ విదేశీ ఓటర్లు ఎలా ఓట్లు వేశారని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం తమిళనాడులో 74 లక్షల పేరర్లను తొలగించారు. దాదాపు 28 క్షల కొత్త ఓటర్లను యాడ్ చేశారు. ఒకవైపు సర్ ప్రక్రియ పూర్తయ్యాక కూడా విదేశీయులు ఎలా ఓట్లేశారని ప్రశ్నిస్తున్నారు. ఓటర్ లిస్టులో పేర్లు ఉంటే.. ఎన్నికల అధికారులు తొలగించలేదా అని ప్రశ్నిస్తున్నారు. అంటే సర్ పక్రియ సరిగ్గా జరగటం లేదా అనే ప్రశ్నలు లేవనెత్తున్నారు.

# గిరిజన ఆర్థిక స్వావలంబనకు ఇప్ప పువ్వు ప్రాజెక్ట్

**గిరిజనుల ఆర్థికాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం**

**అడవిని ఆదాయ వనరుగా మార్చే దిశగా ముందడుగు**

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

హైదరాబాద్ : గిరిజన ప్రాంతాల్లో సంప్రదాయ జీవన విధానానికి ఆధారమైన ఇప్ప పువ్వును గిరిజన కుటుంబాల ఆర్థికాభివృద్ధికి ప్రధాన వనరుగా మలిచే దిశగా తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రి కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన 'మహువా ఫ్లవర్ ప్రాజెక్ట్ అమలు'పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క,రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... గిరిజన ఆదివాసీ మహిళలు, రైతులు, యువత, ముఖ్యంగా అత్యంత వెనుకబడిన గిరిజన వర్గాల జీవనోపాధి మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని స్పష్టం చేశారు. అడవుల్లో సహజసిద్ధంగా లభించే ఇప్ప పువ్వు గిరిజన సంస్కృతి, ఆహార సంప్రదాయాలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రస్తుతం ఇప్ప పువ్వును కేవలం సంప్రదాయ వినియోగానికి మాత్రమే పరిమితం కాకుండా, ఆహార ఉత్పత్తులు, ఔషధ వినియోగాలు, విలువ ఆధారిత పరిశ్రమలు, గ్రామీణ సూక్ష్మ పరిశ్రమల అభివృద్ధికి ఉపయోగించే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. గిరిజన ప్రాంతాల్లో శాస్త్రీయ సేకరణ, నిల్వ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ వ్యవస్థలను అభివృద్ధి చేసి గిరిజన కుటుంబాలకు స్థిరమైన ఆదాయం అందించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. ప్రత్యేకంగా గిరిజన మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, యువజన సమాఖ్యలను ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామ్యం చేసి గ్రామీణ స్థాయిలో ఉపాధి అవకాశాలు పెంచాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. అటవీ సంపదపై గిరిజనుల హక్కులను పరిరక్షిస్తూ, అదే సమయంలో వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా సమగ్ర విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన, పోషకాహార భద్రత, మహిళా సాధికారత, యువతకు ఉపాధి కల్పన వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ఇప్ప పువ్వు ఆధారిత ప్రాజెక్టులను రూపొందిస్తున్నామని మంత్రి వెల్లడించారు.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి అడవి ఉత్పత్తుల విలువను పెంచడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం గిరిజన సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకొని పనిచేస్తోందని మంత్రి అన్నారు. గిరిజన ప్రాంతాల్లో సహజ వనరుల ఆధారంగా స్థిరమైన ఉపాధి అవకాశాలు సృష్టించి యువత వలసలను తగ్గించడం, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలతో అలాగే ప్రభుత్వ యంత్రాంగం ఉమ్మడిగా సమన్వయంతో పైలట్ ప్రాజెక్టులు చేపట్టి, భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే దిశగా కార్యాచరణ చేపట్టాలని మంత్రి సూచించారు. గిరిజన సంపద గిరిజనులకే లాభదాయకంగా మారే విధంగా పారదర్శక విధానాలతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## ట్రంప్ కుంపటితో ఆర్థిక రంగం కుదేలు !

ఇరాన్‌పై దాడితో ప్రపంచ దేశాలను ప్రమాదంలో పడేసిన ట్రంప్ ఇంకా మేల్కొనలేదు. తనవల్ల ప్రపంచం అతలాకుతలం అయ్యిందే అన్న కించిత్ చింతన కూడా కానరావడం లేదు. పైపచ్చు..ఇరాన్‌ను భూమండలం మీద లేకుండా చేస్తామని కూడా ప్రకటించారు. ఇరాన్ సంగతి ఎలా ఉన్నా...భారత్ లాంటి దేశాలు చమరు ధరలతో విలవిల్లాడుతున్నాయి. ఆర్థిక సంక్షోభం తప్పేట్లుగా లేదు. చమురు రవాణా ఆగిపోవడంతో పాటు, ముడి చమురు ధరలు పెరగడంతో నానాయాతన పడాల్సి వస్తోంది. తాజాగా భారత్‌లో పెట్రీ, డీజిల్ దలరు పెరిగాయి. ఈ పెరుగుదల ఒక్క ఇంధనంపైనే ఉండదు. ఇకనుంచి అన్నిరంగాల పై దీని ప్రభావం పడుతుంది. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతాయి. విమానయాన రంగం ఇప్పటికే గగనకుసుమమైంది. ఇది మరింత ప్రమాదంలో పడనుంది. వెరసి సామాన్యుల బతుకులు భారం కానున్నాయి. పొదుపు మంత్రం ప్రకటించిన ప్రధాని మోడీ కాన్వాయ్‌లను తగ్గించారే తప్ప, అసలు పొందుపు విషయంలో మాట్లాడడం లేదు. దేశంలో ప్రజాప్రతినిధుల దుబారాను తగ్గించే ప్రయత్నాలపై ఎవ్వరు కూడా మాట్లాడడం లేదు. దీనికితో తోడు ఈ సంక్షోభం దృష్ట్యా ఐటి కంపెనీల్లో ఉద్యోగాల కోతలు మొదలయ్యాయి. రిక్రూట్‌మెంట్లు తగ్గాయి. ప్రధాని మోడీ ఇచ్చిన వర్క్‌ఫ్రమ్ హోమ్ విధానం అమలు సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. కరోనా సమయంలో విధిలేక ఆఫీసులు మూసుకున్న ఐటి కంపెనీలు ఇప్పుడు ఉద్యోగులను వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు పరిమితం చేయదల్చుకోలేదు. దేశంలో పెరుగుతున్న ఇంధన వినియోగాన్ని తగ్గించి, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక కీలక ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చారు. ఉద్యోగులు వీలైనంత వరకు ఇంటి నుండే పని చేసే విధానాన్ని పాటించాలని ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో, దేశీయ ఐటీ హబ్‌లలో ఒకటైన హైదరాబాద్‌పై ఈ నిర్ణయం ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం సుమారు 9 లక్షల మంది ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో మెజారిటీ ఉద్యోగులు తమ కార్యాలయాలకు చేరుకోవడానికి ప్రతిరోజూ సగటున 50 కిలోమీటర్ల మేర ప్రయాణిస్తున్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణం వల్ల అటు ట్రాఫిక్ సమస్యలు పెరగడమే కాకుండా, భారీగా ఇంధనం ఖర్చవుతోంది. ప్రధాని సూచన మేరకు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని అమలు చేస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. హైదరాబాద్ ఐటీ రంగంలో ఈ విధానం వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలపై ప్రాథమిక అంచనాలు వెలువడ్డాయి. నగరంలోని మొత్తం ఐటీ ఉద్యోగులలో కనీసం సగం మంది, అంటే సుమారు 4.5 లక్షల మంది వారానికి కేవలం మూడు రోజులు ఇంటి నుండి పని చేసినా అద్భుతమైన ఫలితాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల నెలకు దాదాపు 140 కోట్ల రూపాయల విలువైన ఇంధనం ఆదా అయ్యే అవకాశం ఉందని అంచనా. ఇది దేశీయ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఊరటనిస్తుందని భావిస్తున్నారు. ఇలా ఒక్కో నగరాన్ని తీసుకుంటే గణనీయమైన మార్పులు ఉంటాయని అంటున్నారు. కోవిడ్ సమయంలో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం విజయవంతంగా అమలు జరిగినప్పటికీ, ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఐటీ కంపెనీలు ఈ విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. పెద్ద కంపెనీలు ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తుండగా, కొన్ని చిన్న స్థాయి సంస్థలు మాత్రం ఈ విధానం వల్ల తమ ఉత్పాదకత దెబ్బతింటుందని లేదా ఇతర నష్టాలు వస్తాయని ఆందోళన చెందుతున్నాయి. ప్రభుత్వం నుండి స్పష్టమైన మార్గదర్శకాలు వస్తే తప్ప ఈ విషయంలో క్లారిటీ వచ్చేలా లేదు. కేవలం వర్క్ ఫ్రమ్ హోమ్ మాత్రమే కాకుండా, పెట్రోల్ , డీజిల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం కూడా అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఇంటి నుండే పని చేయడం వల్ల ఇంధన దిగుమతులు తగ్గి, అంతర్జాతీయ మార్కెట్‌లో భారత రూపాయి విలువ పెరగడానికి తోడ్పడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు దేశ ఆర్థిక భవిష్యత్తుకు ఈ 'వర్క్ ఫ్రమ్ హోమ్' విధానం ఒక కీలక మలుపు కానుంది. ఇకపోతే ఆర్థిక సంక్షోభం కారణంగా అనేక ఐటి కంపెనీలు కుదింపు మోజులో పడ్డాయి. ఎడాపెడా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. గత నెలలో ప్రపంచవ్యాప్తంగా 30,000 మంది ఉద్యోగులను తొలగించిన అంతర్జాతీయ టెక్నాలజీ కంపెనీ ఒరాకిల్.. తాజాగా మరో షాకిచ్చింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్‌ఐటీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) వంటి పలు ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్ పక్రియ ద్వారా విద్యార్థులకు జారీ చేసిన జాబ్ ఆఫర్ లెటర్లను, ప్రీ–ప్లేసమెంట్ ఆఫర్ల (పీపీఓ)ను కంపెనీ రద్దు చేసింది. ఒరాకిల్ తాజా నిర్ణయంతో ప్రభావితమైన కాలేజీల్లో ఎన్‌ఐటీ వరంగల్, వీఎన్‌ఐటీ నాగ్‌పూర్, ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ రూర్కీ, ఐఐటీ బీహెచ్‌యూ కూడా ఉన్నాయి. ఆఫర్ లెటర్ల రద్దు విషయాన్ని కంపెనీ ఈ వారంలోనే విద్యార్థులకు వెల్లడించింది. దాంతో వారు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఎందుకంటే, చాలావరకు ఇంజనీరింగ్ కాలేజీలు ప్రాంగణ నియామకాల విషయంలో ఒక విద్యార్థి– ఒక ఉద్యోగం విధానాన్ని అనుసరిస్తున్నాయి. అంటే, క్యాంపస్ రిక్రూట్‌మెంట్ పక్రియలో ఒక కంపెనీ నుంచి జాబ్ ఆఫర్ అందుకున్న విద్యార్థికి ఇతర కంపెనీల ఆఫర్లను దక్కించుకునే అవకాశం ఉండదు. దాంతో ఒరాకిల్ ఆఫర్ కోల్పోయిన వారిప్పుడు కొత్త ఉద్యోగం కోసం అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికన్ టెక్నాలజీ దిగ్గజాల్లో ఒకటైన సిస్కో కూడా భారీగా ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. వ్యాపార పునర్‌వ్యవస్థీకరణలో భాగంగా సిబ్బంది సంఖ్యను దాదాపు 4,000 మేర తగ్గించుకునే ఆలోచనలో ఉన్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ప్రభావిత సిబ్బందికి నేరుగా తెలియజేయడం జరుగుతుందని కంపెనీ పేర్కొంది. సిస్కో కూడా తన పెట్టుబడులను కృత్రిమ మేధ (ఏఐ)తో పాటు వేగంగా వృద్ధి చెందుతున్న ఇతర విభాగాల వైపు పెట్టుబడులను మళ్లించే ప్రయత్నాల్లో ఉంది. మైక్రోసాఫ్ట్‌పరమైన వృత్తి నిపుణుల సోషల్ నెట్‌వర్కింగ్ ఎ÷–లాట్‌ఫామ్ లింక్డ్‌ఇన్ సైతం ఉద్యోగులను తగ్గించుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలిసింది. వృద్ధి చెందుతున్న విభాగాలపై దృష్టిపెట్టేందుకు సిబ్బంది పునర్‌వ్యవస్థీకరించాలను కుంటున్న కంపెనీ.. అందులో భాగంగా 5 శాతం ఉద్యోగాలకు కోత పెట్టాలనుకుంటోందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. లింక్డ్‌ఇన్‌లో ప్రపంచవ్యాప్తంగా 17,500 ఉద్యోగులు పనిచేస్తున్నారు. మొత్తంగా ట్రంప్ పెట్టిన కుంపటి ఇప్పట్లో చల్లారేలా లేదు. ప్రపంచ ఆర్థిక స్థితిని ఎంతగా దిగజారుస్తుందో ఇప్పుడే చెప్పలేం. భారత్ ఆర్థిక వ్యవస్థపై మాత్రం తీవ్ర ప్రభావం పడడం ఖాయమని చెప్పవచ్చు.

# లక్షల మంది అభ్యర్థులతో చెలగాటం




లక్షల మంది అభ్యర్థులు పాల్గొన్న నీట్ యుజి2026 పరీక్ష రద్దు కావడం తీవ్ర ఆందోళనలకు దారి తీయడమే కాక, నీట్ విశ్వసనీయతకు భారీ విఘాతం కలిగించింది. పేపర్ లీక్‌తో మే 3న నిర్వహించిన ఈ పరీక్ష రద్దు చేస్తున్నట్టు మే 12న ఎన్‌టిఎ ప్రకటించింది. సాధారణ ప్రవేశ పరీక్షల నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) గతంలో ఎన్నోసార్లు ఇబ్బందులను ఎదుర్కొంది. అయినా గత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకున్నట్టు లేదు. తప్పులు ఎక్కడ జరిగాయో సరిదిద్దుకోవడం లేదు. సిబిఐ దర్యాప్తులో ఈ లీకేజీ వ్యవహారం ఎలా చాపకింద నీరులా సాగిందో బయటపడుతోంది. గెస్ పేపర్ లక్షల రూపాయలకు అమ్ముడుపోయింది. రాజస్థాన్ పోలీసులు ఇంతవరకు ఈ గూడుపుఠానీకి సంబంధించి ఐదుగురు మాస్టర్‌మైండ్ వ్యక్తులనే కాకుండా మరో 15 మందిని అరెస్టు చేశారు. ఇంత స్పష్టంగా మోసం జరుగుతుంటే ఇలాంటి మోసాలు మళ్లీ జరగకుండా నివారించాలంటే ఏం చేయాలో ఆలోచించకుండా విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఎన్‌టిఎపై గల విశ్వాసాన్ని గుర్తించి పరీక్షలు రద్దు చేసినట్టు ఎన్‌టిఎ సమర్థించుకోవడం గమనార్హం. పైగా తిరిగి పరీక్ష రాయనున్న అభ్యర్థులు ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించనక్కర లేకుండా మాఫీ చేసినట్టు గొప్పగా ప్రకటించింది. అసలు ప్రశ్న ఏమిటంటే ఇప్పటికీ ఎన్‌టిఎ తనపై నమ్మకాన్ని, విశ్వసనీయతను నిలబెట్టుకుందా? ప్రారంభం నుంచీ నీట్ వివాదాలతో సతమతమవుతూ వస్తోంది. నీట్ మెడికల్ పరీక్ష ప్రవేశపెట్టినప్పటి నుంచి తమిళనాడు వంటి రాష్ట్రాలు దీని విధానాన్ని వ్యతిరేకిస్తూనే ఉన్నాయి. అయినా అమలు ఆగలేదు. వివాదాలు తగ్గలేదు. దీంతో నీట్‌పై ప్రజలకు ఉన్న నమ్మకం క్రమేపీ తగ్గిపోతోంది. 2019లో తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎన్‌పిఎస్‌సి) గ్రూప్ 1ఇ పరీక్షలో రామేశ్వరం, కిళాకరై కేంద్రాల నుండి పరీక్ష రాసిన దాదాపు 40 మంది అభ్యర్థులు టాప్ 100 ర్యాంకుల్లో నిలిచారు. అయితే ఇందులో జరిగిన మోసాలు బయటపడ్డాయి. పరీక్ష రాసేటప్పుడు సిరా మాయమయ్యేలా ప్రత్యేక పెన్నులు వాడారు. కుటుంబ బంధాలే సమాజానికి పునాది వేరే వ్యక్తులచే పరీక్షలు రాయించి, పరీక్ష పూర్తయిన తరువాత ఆన్సర్ షీట్లు మార్చివేశారు. ఈ మోసాల కోసం అభ్యర్థుల నుండి రూ. 5 లక్షల నుండి రూ. 15 లక్షల వరకు వసూలు చేశారు. ఈ కుంభకోణంలో పాల్గొన్న 99 మంది అభ్యర్థులను జీవితకాలం ప్రభుత్వం నిషేధించింది. అభ్యర్థులు, మధ్యవర్తులు, ప్రభుత్వ ఉద్యోగులతో సహా మొత్తం 118 మంది దోషులను అరెస్టు చేసింది. 2022లో కేరళలోని కొల్లాం జిల్లాలో ఒక ప్రైవేట్ కాలేజీలో నీట్ యుజి పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థినులను తనిఖీ పేరుతో లోదుస్తులను తొలగింప చేయడం విద్యార్థినుల ఆత్మగౌరవాన్ని భంగపరిచే చర్యగా దేశమంతా తీవ్ర ఆందోళనలకు దారి తీసింది. 2024 మే 5న జరిగిన నీట్ పరీక్షకు ముందు రోజు పేపర్ లీక్ అయిందని, బీహార్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో కొందరు పేపర్ అమ్ముకున్నారని ఆరోపణలు వచ్చాయి. ాశ్రీంశీ =ఘుం – గాంధీ అహింస, పోప్ సందేశం.. ప్రపంచ శాంతికి అత్యవసరం ాంజవతీఅంవఎవత్ ఎన్‌టిఎ పరీక్ష సమయం సరిపోలేదని ఆరోపించిన 1563 మంది విద్యార్థులకు గ్రేస్ మార్కులు (అదనపు మార్కులు) ఇచ్చారు. పేపర్ లీక్, అశాస్త్రీయమైన గ్రేస్ మార్కుల వల్ల 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. దేశవ్యాప్తంగా నిరసనలు చెలరేగడంతో సిబిఐ దర్యాప్తు చేపట్టింది. ఈ కుంభకోణాల నేపథ్యంలో పరీక్ష వ్యవస్థను పూర్తిగా సంస్కరించడానికి కె. రాధాక్రిష్ణన్ కమిటీ ఎన్‌టిఎను తిరిగి వ్యవస్థీకరించాలని సిఫార్సు చేసింది. పరీక్షల నిర్వహణలో లీకేజీలు, అక్రమాలు జరగకుండా ఉండడానికి ఎన్‌క్రిప్ట్ సాఫ్ట్‌వేర్, ఆన్‌లైన్ పోర్టల్స్, డిజిటల్ లాక్‌లు తదితర ఆధునిక విధానాలు అవలంబించి భద్రత కట్టుదిట్టం చేయాలని కమిటీ సూచించింది. ఈ మేరకు రాష్ట్రాలు, జిల్లాల సమన్వయంతో పటిష్టమైన పరీక్షల వ్యవస్థను రూపొందించాలని సూచించింది. ఇంతేకాకుండా మరికొన్ని సిఫార్సులు వచ్చాయి. పరీక్ష మొత్తం ఒకేసారి కాకుండా దశల వారీగా కంప్యూటర్ ఆధారిత హైబ్రిడ్ విధానం, డిజిటల్ టెక్నాలజీ అనుసరించాలని సూచనలు వచ్చాయి. ప్రశ్నపత్రాలు ఎన్‌క్రిప్టెడ్ రూపంలో కంప్యూటర్ ద్వారా పరీక్ష కేంద్రానికి పంపడం మంచిదని కొందరు సూచించారు. ప్రశ్నపత్రాలు ప్రింటింగ్ విషయంలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. పరీక్ష సమయానికి కొద్ది సేపటి ముందు ఆ కేంద్రంలోనే ప్రశ్నపత్రాలను ప్రింట్ చేస్తారు. దీనివల్ల పేపర్ లీక్ కాదు. కానీ నీట్ నిర్వాహకులకు ఇవేం పట్టడం లేదు. ఎప్పటికప్పుడు పాత పద్ధతుల్లోనే పరీక్షలు నిర్వహించడం, మోసాలకు, కుంభకోణాలకు ఆస్కారం కలిగించడం జరుగుతోంది. ఇంత అసమర్థంగా పరీక్షలు ఎన్‌టిఎ నిర్వహిస్తుండడానికి అనుమతించడం నేరమే అవుతుంది. దీని ప్రభావం కొన్ని లక్షల మంది అభ్యర్థుల భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తోంది. మెడికల్ ఎగ్జామినేషన్‌లో ఏకైక, ప్రామాణిక, పారదర్శక ప్రవేశపరీక్షగా ఉండడానికి నీట్‌ను ప్రవేశపెట్టారు. కానీ ఇప్పటివరకు అది చూపిన పారదర్శకత వాస్తవానికి భిన్నంగా కనిపిస్తోంది. లీకేజీలు, గోప్యత ఉల్లంఘనలు షరా మామూలవుతున్నాయి. పేపర్ లీకేజీ వల్ల పరీక్షలు రద్దు చేశామని ప్రభుత్వం ఎంతనచ్చచెప్పినా అభ్యర్థుల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించలేవు. అలాగే రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించకుండా తిరిగి పరీక్షలు రాయవచ్చని అనుమతించినా సంతృప్తి లభించదు. భౌతిక విధానాలతో పరీక్షలు నిర్వహించడం, ప్రశ్నపత్రాలను ప్రింటింగ్ చేయడం, ఆ ప్రెస్‌లనుంచి పరీక్ష కేంద్రాలకు వాహనాల ద్వారా పంపించడం ఇలాంటి భౌతిక విధానాలకు పూర్తిగా స్వస్తి పలికేలా సంస్కరణలు చేపట్టాలి. రాధాక్రిష్ణన్ కమిటీ వంటి కమిటీల సిఫార్సులను తక్షణం అమలు చేస్తే కానీ కుంభకోణాలు అరికట్టవు.

## గతేడాది కూడా నీట్ ప్రశ్నాపత్రం లీక్

**లీక్ పేపర్లతో ప్రభుత్వ వైద్య కళాశాల్లో సీట్లు**

**టెన్త్. ఇంటర్‌లో అత్తెసరు మార్కులు వచ్చినా నీట్‌లో హవా**

**గతేడాది లీక్ ఆనవాళ్లపై దృష్టి సారించిన సిబిఐ**



న్యూఢిల్లీ : నీట్ 2026 పరీక్ష పత్రం లీకేజీపై దృష్టిపెట్టిన అధికారులకు గతేడాది లీక్ ఆనవాళ్లు బయట పడుతున్నాయి. కీలక నిందితుడైన వికాస్ బివాల్ గతేడాది యశ్ యాదవ్ నుంచి నీట్ ప్రశ్నపత్రం కొనుగోలు చేసినట్లు సీబీఐ అనుమానిస్తుంది. దీంతో ఈ యేడాది కూడా యశ్ నుంచే వికాస్ ఈ పేపర్‌ను కొన్నాడు. ఈ వ్యవహారంలో యశ్ తండ్రి మంగిలాల్ బివాల్, అంకుల్ దినేశ్ బివాల్ హస్తం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. వికాస్ అతడి సోదరిలు ప్రగతి, కజిన్స్ సానియా, గుంజన్, పలాక్‌లు కూడా గతేడాది వైద్యవిద్య సీట్లు పొందారు. వీరంతా కూడా లీకైన పేపర్ సాయంతోనే సీట్లు సాధించినట్లు తెలుస్తోంది. వికాస్‌కు పదో తరగతిలో 63శాతం, 12వ తరగతిలో 55శాతం మార్కులు వచ్చాయి. ఇక 2024లో నీట్ పరీక్ష రాస్తే కేవలం 720కి గాను 240తో సరిపెట్టుకొన్నాడు. సికార్‌లోని ఓ కోచింగ్ సెంటర్‌లో 46 పరీక్షలు రాస్తే సగటున 384 మార్కులు వచ్చాయి. కానీ, 2025లో మాత్రం 85.11 పర్సెంటైల్‌తో గవర్నమెంట్ కాలేజీలో సీటు సాధించడం విశేషం. ఇక ఆయన సోదరి ప్రగతి 10వ తరగతిలో 69శాతం , 12వ తరగతిలో 91శాతం మార్కులు వచ్చాయి. 2024 నీట్‌లో 720కి 355 మార్కులే వచ్చాయి. కానీ, సికార్‌లోని కోచింగ్ సెంటర్‌లో 50 నమూనా పరీక్షలు రాస్తే మార్కులు ఏనాడు 320– 342 దాటలేదు. కానీ, 2025లో హఠాత్తుగా 92.53 పర్సంటైల్‌తో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది. ఇక మరో కజిన్ సోనియాకు 10వ తరగతిలో 63?, 12వ తరగతిలో 89 మార్కులు వచ్చాయి. 2024 నీట్‌లో 320 మార్కులతో సరిపెట్టుకొంది. సికార్‌లోని కోచింగ్ సెంటర్‌లో 49 మాక్‌టెస్ట్‌లు రాస్తే 341-361 మధ్య మార్కులు వచ్చాయి. అదే నీట్ పరీక్ష రాస్తే మాత్రం అలవోకగా 94.07 పర్సంటైల్‌తో ప్రభుత్వ కాలేజీలో సీటు పొందింది. ఇక పలాక్‌కు 10వ తరగతిలో 93శాతం, 12వ తరగతిలో 89 శాతంమార్కులు వచ్చాయి. 2024 నీట్‌లో 512 మార్కులు మాత్రమే సాధించింది. సికార్‌లోని కోచింగ్ సెంటర్లలో నిర్వహించిన 50 నమూనా పరీక్షల్లో ఆమెకు ఏనాడు 515–550 మార్కులు దాటలేదు. కానీ, 2025 నీట్‌లో 98.61 పర్సంటైల్‌తో జైపుర్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. ఇప్పుడు అదే కుటుంబం లోని రిషి కోసం పేపర్ కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అతడు 10వ తరగతిలో 43శాతం, 12వ తరగతిలో గ్రేస్ మార్కులు 50శాతం సాధించాడు.

## ఆదివారం నుంచి అధిక జేష్టమాసం


**పెళ్లిళ్లు తదితరాలకు నెలపాటు విరామం**

**శుభముహూర్తాలకు బ్రేక వేళ తగ్గిన బంగారం ధరలు**

విజయవాద : అధిక జేష్టమాసంతో శుభముహూర్తాలు అయిపోయాయి. మరో నెలరోజుల తరవాతనే పెళ్లి తదితర ముహూర్తాలకు ఛాన్స్ ఉంది. గురువారం నుంచి అన్నిరకాల శుభ ముహూర్తాలు ముగిసాయని పండితులు చెబుతున్నారు. ఫిబ్రవరి నుంచి మే 13 వరకూ తెలుగు లోగిళ్ళను వివిధ రకాల శుభకార్యాలతో కళకళలాడాయి. ఇప్పుడు ముహూర్తాలు నెల రోజుల పైబడి లేవని సెలవిచ్చారు. ఆదివారం నుంచి అధిక జ్యేష్ట మాసం రానుండడంతో జూన్ 20 వరకూ మంచి రోజులు లేవని పురోహితులు చెపుతున్నారు.జూన్‌లో చివరి 8 రోజులు మంచి ముహూర్తాలున్నాయని పండితులు వివరిస్తున్నారు. జూలైలో మరో నాలుగు రోజులు మాత్రమే ముహూర్తాలున్నాయిని ఆ తరువాత చతుర్మాసం తదితర కారణాలతో ఆగస్టులో 11 రోజులు, సెప్టెంబరులో 4, అక్టోబరులో మరో 4 రోజులు మాత్రం ముహూర్తాలున్నా చతుర్మాసం అడ్డొస్తోందని పురోహితులు అంటున్నారు. ఆ తరువాత నవంబరులో కార్తీక మాసం కారణంగా 11 రోజులు, డిసెంబరులో మరో 14 రోజుల్లో కూడా అనువైన ముహూర్తాలున్నాయంటున్నారు. దీంతో పెళ్లిళ్లపై ఆధారపడ్డ వారు ,ఇతర కార్యక్రమాలపై ఆధారపడ్డ వారికి ఖాళీగా ఉండాల్సిన ఆగత్యం ఏర్పడింది. కారణం ఏదైనా భారత్‌లో బంగారం ధరల ర్యాలీకి బ్రేక్ పడినట్టు కనిపిస్తోంది. అంతర్జాతీయ అనిశ్చితులు, కేంద్రం దిగుమతి సుంకాల పెంపు నేపథ్యంలో బంగారం, వెండి ధరల్లో భారీ కోత కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శుక్రవారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,60,090కు పడిపోయింది. నిన్నటి ముగింపుతో పోలిస్తే ధరలో ఏకంగా రూ.2,240ల మేర కోత పడింది. 22 క్యారెట్ల పసిడి ధర కూడా రూ.1,46,750కు చేరుకుంది. నిన్నటితో పోలిస్తే ధర రూ.2,050ల మేర తగ్గింది. నగరంలో వెండి ధరలో కూడా రూ.10 వేల కోత పడింది. ప్రస్తుతం కిలో వెండి రూ.3.05 లక్షల వద్ద ట్రేడవుతోంది ఇతర ప్రధాన నగరాల విషయానికి వస్తే చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,63,390గా ఉంది. ఢిల్లీలో రూ.1,60,240గా, ముంబైలో రూ.1,60,090 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల ఆర్నమెంటల్ పసిడి ధర రూ.1,49,500గా, ఢిల్లీలో రూ.1,46,900గా, ముంబైలో రూ.1,46,750గా ఉంది. చెన్నై సహా పలు నగరాల్లో వెండి దర రూ.3.05 లక్షల వద్ద ట్రేడవుతోంది. నిన్నటితో పోలిస్తే దేశంలో కిలో వెండి ధర రూ.10 వేల మేర తగ్గింది.

## నైతికబలమే ఆత్మశక్తి

ప్రభువు చుట్టూ ప్రజలు తండోపతండాలుగా ఉండేవారు. ఆయన సన్నిధిలో ఆకలి నిద్రలు మరచి పులకించిపోయేవారు. ప్రభువు పలుకులే వారికి దివ్యౌషధాలు. అలాంటి వారిని అప్పుడప్పుడూ కొందరు అహంకారులు పట్టి పీడించేవారు. వారిపై దౌర్జన్యానికి పాల్పడేవారు. అయినా వారంతా మొక్కవోని ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో ప్రభువు దగ్గరే అచంచలమైన దీపాల్లా వెలుగుతుండేవారు. వారిని చూసి జాలిపడిన ప్రభువు.. 'ఆత్మవిషయమై దీనులైన మీరు ధన్యులుబీ పరలోకరాజ్యము మీదే' అని ఊరట కలిగించేవారు. ప్రభువు కొండమీద కూర్చొని అలా పలుకుతుంటే, చిన్నగా జాలువారే అమృతధారలు వారిలో జీవం ఉప్పొంగించేవి. అలా ఆయన మాటలు దుఃఖపడే వారిని ఓదార్చేవి. నీతి కోసం నిలబడే నైతిక బలమే ఆత్మశక్తిని, తృప్తినీ ఇస్తాయని ప్రభువు వారికి బోధిస్తుండేవారు. ప్రభువు బోధనలు ఆధ్యాత్మిక, భౌతిక, తాత్వికతకు మూలబీజాలుగా ఉండేవి. ఎందరెందరో బాధితుల జీవితాల్లో కొత్త ఆశలు చిగురింపజేసేవి. బాధితుల మనసుకు సాంత్వన చేకూర్చేవి.



ఆధ్యాత్మికం

# వరి, మొక్కజొన్న చివరి గింజ వరకు మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం

**● మే 20 నాటికి 80 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తాం ● ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు ● రవాణా, హమాలీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు ● గన్నీ సంచులు తీసుకువచ్చిన రైతులకు ఒక్కో సంచికి రూ.21 చెల్లింపు ● పెద్దకల్వలలోని అన్నపూర్ణ రైస్ మిల్లుతో పాటు పలు రైస్ మిల్లులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్**





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో రైతు వద్ద ఉన్న చివరి గింజ వరి, మొక్కజొన్న పంటను మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తో కలిసి పెద్దపల్లి మండలం పెద్దకల్వలలోని అన్నపూర్ణ రైస్ మిల్లు, పెద్దబొంకూరు లోని రాఘవేంద్ర రైస్ మిల్ తో పాటు పలు రైస్ మిల్లు, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం నిల్వలు, లిఫ్టింగ్, మిల్లింగ్ ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఫీల్డ్ స్థాయిలో ఉన్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు రైస్ మిల్లులను సందర్శిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో సుమారు 4 లక్షల నుంచి 4.25 లక్షల మెట్రిక్ టన్నుల వరకూ ధాన్యం వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు 1.6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.280 కోట్ల చెల్లింపులు చేశామని తెలిపారు. మరో 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వివిధ దశల్లో ఉందన్నారు. రెండో శనివారం, ఆదివారం రోజుల్లో కూడా రైతుల ఖాతాల్లో చెల్లింపులు చేశామని , జిల్లాలో 62 లక్షల గన్నీ సంచులు సిద్ధంగా ఉంచామని చెప్పారు. ఈ ఏడాది వరి దిగుబడి అధికంగా రావడంతో పాటు మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లు ఒకేసారి రావడం వల్ల రవాణా, హమాలీ సమస్యలు ఎదురయ్యాయని తెలిపారు. తీవ్ర ఎండల ప్రభావం కూడా ఉందన్నారు. గత వారం వరకు రోజుకు 6 నుంచి 6.5 వేల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు జరుగగా, ప్రస్తుతం రోజుకు 13 వేల మెట్రిక్ టన్నుల వరకూ కొనుగోళ్లు పెరిగాయని తెలిపారు. మే 20 నాటికి 80 శాతం కొనుగోళ్లు పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులు సిబ్బందికి సహకరించాలని కోరారు. పీపీసీలకు టార్పాలిన్ కవర్లు అందించామని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు సుమారు 700 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసినా, ఆ ధాన్యాన్ని కూడా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేశామని పేర్కొన్నారు. రైతులు సహనంతో ఉండాలని, ప్రతి రైతు వద్ద ఉన్న చివరి గింజ వరి, మొక్కజొన్న పంటను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని తెలిపారు. జిల్లాలోని 120 మంది రైస్ మిల్లర్లు ఎలాంటి అభ్యంతరాలు లేకుండా ప్రభుత్వానికి సహకరిస్తున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ యాసంగిలో జిల్లాలో సుమారు 18 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగిందని, దిగుబడులు 25 క్వింటాళ్ల నుంచి 35-40 క్వింటాళ్ల వరకూ పెరిగాయని తెలిపారు. ఐదేళ్ల తర్వాత జిల్లాలో మొక్కజొన్న కొనుగోళ్లు చేపడుతున్నామని, ఇందుకోసం పెద్దపల్లి జిల్లాలో 8 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని చెప్పారు. రైతులు తమ ట్రాక్టర్ల ద్వారా కొనుగోలు కేంద్రాల నుంచి గోదాములకు మొక్కజొన్న తరలించినా రవాణా చార్జీలు చెల్లిస్తున్నామని తెలిపారు. గన్నీ సంచుల కొరత సమస్య పరిష్కారానికి రైతులు స్వయంగా గన్నీ సంచులు తీసుకువస్తే ఒక్కో సంచికి రూ.21 చెల్లిస్తామని తెలిపారు. హమాలీల కూలీ చెల్లింపును ఒక్కో సంచికి రూ.6 న ుంచి రూ.8.50కు పెంచామని చెప్పారు. జిల్లాలో ఎక్కడా కటింగ్‌లు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని, రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అనంతరం సుల్తానాబాద్ మండలం దుబ్బపల్లి చెక్ పోస్ట్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. బక్రీద్ పర్వదినం రానున్న నేపథ్యంలో అక్రమంగా ఆవుల రవాణా జరగకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో ఏసిపి జి. కృష్ణ, డీటీ సివిఎస్ మహేష్, మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు జ్ఞానానికి పునాది, పఠన సంస్కృతికి మార్గదర్శి

**● జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ● పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కోసం ఆధునిక గ్రంథాలయ భవనం నిర్మాణం ● ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ● ఎడ్యుకేషన్ వీక్‌లో భాగంగా జిల్లావ్యాప్తంగా విశేష స్పందన ● పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ చైర్మన్, జిల్లా విద్యాశాఖాధికారి**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఎడ్యుకేషన్ వీక్ కార్యక్రమాలలో 5వ రోజు "గ్రంథాలయాలు -- జ్ఞానానికి పునాది, పఠన సంస్కృతికి మార్గదర్శి" అనే అంశంపై జిల్లావ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు నిర్వహించినట్లు జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, జిల్లా విద్యాశాఖాధికారి జి. శారదతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శనలు, పుస్తక సమీక్షలు, పఠన చర్చా వేదికలు, గ్రంథాలయాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ, గ్రంథాలయాలు జ్ఞానానికి పునాది, పఠన సంస్కృతికి మార్గదర్శిగా నిలుస్తాయని తెలిపారు. జిల్లాలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల కోసం సుమారు రూ.5 కోట్ల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఆధునిక గ్రంథాలయ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రంథాలయాలు పుస్తక పఠనానికి ప్రశాంతమైన కేంద్రాలని, రీడర్స్‌తో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కోసం వివిధ రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలోని వివిధ మండలాల్లో మొత్తం 253 పుస్తక ప్రదర్శనలు, 224 పఠన, పుస్తక సమీక్షా సమావేశాలు, 171 అంశాధారిత చర్చలు, 143 గ్రంథాలయ, డిజిటల్ లైబ్రరీ అవగాహన కార్యక్రమాలు, 27 పుస్తక దాన కార్యక్రమాలు నిర్వహించగా, మొత్తం 1,969 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద



మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు ఉపయోగపడే ప్రాథమిక స్థాయి, హైస్కూల్ స్థాయి పుస్తకాలను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తన విద్యార్థి దశను స్మరించుకుంటూ, "ఈ గ్రంథాలయమే నన్ను, నా కుటుంబాన్ని ఉన్నత స్థితికి తీసుకువచ్చింది" అని భావోద్వేగంగా పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో పఠన సంస్కృతిని అభివృద్ధి చేయడం ద్వారా విద్యార్థుల్లో జ్ఞానార్జనతో పాటు విలువలు, సృజనాత్మకత, ఆలోచనా సామర్థ్యాలు పెరుగుతాయని, కార్యక్రమాలను విజయవంతం చేసిన మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రంథపాలకులను, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి సి. హెచ్. మల్లేష్ ,అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్. పి.ఎం. షేక్, జి. కవిత, స్థానిక కౌన్సిలర్ కమల్, గ్రంథపాలకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా ఉద్యమకారుల ముందస్తు అరెస్టు ఎన్నికల హామీని నెరవేర్చాలని డిమాండ్..



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఎన్నికల సందర్భంగా తెలంగాణా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికోసం హైద్రాబాదుకు వెళుతున్న ఉద్యమకారులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి శుక్రవారం పోలీసు స్టేషనుకు తరలించారు. ఈ సందర్భంగా మండల ఉద్యమకరుల ఫోరం మండల అధ్యక్షుడు దామ సదయ్య, ప్రధాన కార్యదర్శి గుర్రాల వీరేశం మాట్లాడుతూ, ప్రాణాలకు తెగించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమాలు చేపట్టిన తమకు ప్రభుత్వాలు మొండిచేయి చూపించడం విచారకరమన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు పూర్తవుతున్న 250 గజాల నివేశన స్థలాలు కేటాయించక పోవడం, ఇతర హామీలు నెరవేర్చకపోవడం బాధగా ఉందన్నారు. హక్కుల సాధనకై ఉద్యమిస్తున్న తమను అక్రమంగా అరెస్టు చేసినంత మాత్రానా ఉద్యమాన్ని ఆపబోమని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ఆందోళన కొనసాగిస్తామని ఇరువురు స్పష్టం చేశారు. అరెస్టయిన వారిలో ఉద్యమ ఫోరం నాయకులు రాజేష్, కొమురయ్య తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళలో సామాన్య రైతులపై రాజకీయ వివక్ష

## కాంగ్రెస్ కార్యకర్తల ధాన్యానికే ప్రాధాన్యత బిజెపి నేత వెళ్ళంపల్లి శ్రీనివాస్ ఆరోపణ



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ కబంద హస్తాల్లో ఇరుక్కున్న రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా మీడియా ఇంచార్జ్ వెళ్ళంపల్లి శ్రీనివాస్ విమర్శించారు. గురువారం పెద్దపల్లి మార్కెట్ యార్డును సందర్శించిన ఆయన సామాన్య రైతుల ధాన్యాన్ని పక్కనపెట్టి, కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ధాన్యాన్ని మాత్రమే సంబంధిత అధికారులు తూకం వేస్తున్నట్లు రైతులు గోడు వెళ్ళబోసుకున్నారని తెలిపారు. ఆరుగాళం కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన రైతుకు అసలు కష్టాలు ఇక్కడి అధికారులు చూపెడుతున్నారని మండిపడ్డారు. వరుసక్రమంలో కాకుండా కాంగ్రెస్ పెద్దల అండదండలు ఉన్నా వారి ధాన్యం తూకం వేయడం పట్ల ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మరో నాలుగురోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందనే విషయాన్ని వాతావరణ శాఖ తెలిపినప్పటికీ వేగంగా కొనుగోల్లు చేపట్టకపోవడం దారుణమన్నారు. అధికారులు స్పందించి వరుసక్రమంలో ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో నగదు జమచేయాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిజెపి ఆద్వర్యంలో ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.

# స్వచ్ఛంద సేవకులను కొనియాడిన నవ శకం ఫౌండర్ మేకల రమేష్..






**మధిర ప్రతినిధి మే15 (ది క్రైమ్ న్యూస్):** నవ శకం ఆధ్వర్యంలో మధిర పట్టణంలో రిక్రిషన్ క్లబ్ శుక్రవారం నాడు నియోజకవర్గ లో ఉన్న,అనాధ వృద్ధ ఆశ్రమాల నిర్వాహకులు, చేస్తున్న సేవను గుర్తించిన నవ శకం ఫౌండేషన్ వారి సేవలను గుర్తించి సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమం, నవ శకం మధిర మండల అధ్యక్షులు కూరపాటి సురేష్, అధ్యక్షతన,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నవ శకం ఫౌండర్ మేకల రమేష్ ప్రముఖ వైద్యులు డాక్టర్ కోటా రాంబాబు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు వనమా కిరణ్ పుటుంబక కృష్ణ ప్రసాద్ శివాలయం చైర్మన్ రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల రమణ గుప్తా పాత్రికేయ మిత్రులు వివిధ హోదాలలో ఉన్న పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సత్కరించిన, మధిర నాయకులు



**మధిర ప్రతినిధి మే15 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల, నాగేశ్వరరావును శుక్రవారం నాడు, గండుగలపల్లి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన 40 సంవత్సరాల వారి సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూ ఉన్న వారిని శాలువాతో సత్కరించిన మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిలూరి వెంకటేశ్వర రెడ్డి, మొండితోక సుధాకర్ రావు, చెరుకూరి నాగార్జున పలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామినేని చంద్రమ్మ వృత్తికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మధిర ప్రతినిధి మే15 (ది క్రైమ్ న్యూస్):** ప్రముఖ రాజకీయ నాయకులు వ్యాపారవేత్త ఎస్ నాగేశ్వరరావు మాతృమూర్తి రామినేని చంద్రమ్మ అనారోగ్యం చేత మృతి చెందగా వారి స్వగ్రామం అయిన అష్టగుర్తి లో శుక్రవారం నాడు ,వారి భౌతిక కాయానికి పూలమాలు వేసిన వాళ్ల అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన మధిర మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణఏం సి డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించినారు.

# మధిర నియోజక వర్గం నుంచి తెలంగాణ రక్షణ సేన పార్టీలోకి ఆహ్వానించిన కల్వకుంట్ల కవిత









**మధిర ప్రతినిధి మే15 (ది క్రైమ్ న్యూస్):** బంజారాహిల్స్ లోని ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నీ బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రక్షణ సేన పార్టీ మధిర నియోజకవర్గ బాధ్యులు పగిడిపల్లి వినోద్. ఈ సందర్భంగా కవిత అక్క మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి వచ్చే నెల 20 వరకు మధిర నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున జెండా పండుగలు నిర్వహించాలని ఆదేశించారు. అంతేకాకుండా పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలకు తెలియజేయాలని ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. తదనంతరం పార్టీ కండువాలు వేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మధిర పట్టణ నాయకులు కొల్లా రఘురాం యూత్ నాయకులు దుంపల మనోహర్ కొల్లా మల్లికార్జున్ రావు, కొల్లా రాకేష్, గడ్డం గోపి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కుమారుడు బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి

## ● మంత్రి పదవి నుండి బండి సంజయ్‌ను బర్త్ ఆఫ్ చేయాలి




**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్ ):** మైనర్ బాలికకు బలవంతంగా మద్యం తాగిపించి అత్యాచారం చేశాడని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ పై హైదరాబాద్ లోని బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఈనెల 8వ తేదీన పోక్సో కేసు నమోదు అయింది. ఈ కేసు నమోదయి ఐదు రోజులు కావస్తున్న నేటికీ పోలీసులు ఇప్పటివరకు బండి భగీరథ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివమణి, టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు దగ్ధం చేయడం జరిగింది. అనంతరం శిరోమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానులే అని చెప్పే బీజేపీ ప్రభుత్వం, చట్టం ప్రకారం ఎందుకు అరెస్ట్ చేయడం లేదని, పోక్సో కేసు నమోదైతే వెంటనే అమ్మాయి వాయిస్ ను జడ్జి ముందు రికార్డు చేయాలని, నేరారోపణ ఎదుర్కొంటున్న నిందితుడిని వెంటనే అరెస్టు చేసి విచారించాలని, నిబంధనలు ఉన్నా పోలీసులు అటువంటి చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది అని, ధర్మం కోసం, దేశం కోసం అరెస్ట్ కాకుండా ఆపుతున్నారా అని అన్నారు. గతంలో కూడా బండి సాయి భగీరథ చదువుకుంటున్న కాలేజీలో విద్యార్థుల్ని ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేశాడని భౌతిక దాడులకు పాల్పడ్డాడని పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. అటువంటి ఘటనకు సంబంధించిన వీడియోలు ఫోటోలు సాక్షధారలుగా పెద్ద ఎత్తున వచ్చాయి. ఇప్పుడు మైనర్ బాలికను హత్యాచారం చేశాడని కేసు నమోదు అయింది.

ఈ కేసు నుండి తప్పించుకోవడం కోసం బండి సాయి భగీరథ కరీంనగర్ లో సదరు బాలిక పై హనీ ట్రాప్ చేసిందని కేసు పెట్టాడు. ఆరోపణలను చట్టం ముందు ధైర్యంగా ఎదుర్కోవడం చేతకాక ఇలాంటి కౌంటర్ కేసులు పెట్టడం దుర్మార్గం. బండి సంజయ్ అతని కుమారుడు భగీరథ తన ఆర్థిక, రాజకీయ, అంగ బలాన్ని ఉపయోగించి ఈ కేసును ఎలా అయినా మాఫీ చేయాలని తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నారు. సాక్షాత్తు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ తన కుమారుడి పై మైనర్ బాలిక పై అత్యాచార ఆరోపణలు వస్తే స్వచ్ఛందంగా ఆ పదవికి రాజీనామా చేయాల్సింది పోయి అదొక రాజకీయ కుట్ర అని ప్రకటించడం తన బాధ్యతారాహిత్యాన్ని తెలియజేస్తుంది. బిల్కిస్ భానో అత్యాచార నిందితులను విడుదల చేయడానికి కేంద్ర ప్రభుత్వం సహకరించింది. వారు విడుదలయ్యాక బిజెపి నాయకులు సన్మానాలు కూడా చేశారు. మహిళల పై బాలికల పై అత్యాచారాలు చేసిన ఆశారాంబాపు, డేరాబాబా లాంటి అనేకమంది అత్యాచార నిందితులకు సంవత్సరాల తరబడి పెరోల్ ఇచ్చి కాపాడుతున్నారు. బిజెపి ప్రజా ప్రతినిధులు నాయకుల పై ఇలాంటి ఆరోపణలు వస్తే కనీసం విచారణ కూడా చేయడం లేదు. ఇది బిజెపి పార్టీ చెప్పే "బేటి బచావో బేటి పడావో" అసలు నినాదాన్ని తేటతెల్లం చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం ఈ ఘటన పై వెంటనే స్పందించి అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. బాధిత మైనర్ బాలికకు రాష్ట్ర ప్రభుత్వం భద్రత ఇవ్వాలని, కేసును నిష్పక్షపాతంగా విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం హోంశాఖ సహాయ మంత్రి గా ఉన్న బండి సంజయ్ ను వెంటనే భర్త రఫ్ చేయాలి. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నామని వారు అన్నారు. ఈ దిష్టిబొమ్మ కార్యక్రమంలో టి యుసిఐ సాహాయ కార్యదర్శి ఆవుల అశోక్, డి శ్రీను, కే శ్రీనివాస్, పి ఓ డబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి శోభ, చైతన్య, లక్ష్మి, కవిత, పి డి ఎస్ యు జిల్లా నాయకులు వినయ్, సురేష్, శ్రవణ్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టౌన్ కార్యదర్శి సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే రసమయి పుట్టినరోజు వేడుకలు






**తిమ్మాపూర్, మే15(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుడు, ధూమ్ ధామ్ వ్యవస్థాపక అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం తిమ్మాపూర్ మండల కేంద్రంతో పాటు అలుగునూరు బిఆర్ఎస్ డివిజన్ కార్యాలయ ఆవరణలో నాయకులు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. మండలకేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేష్ మాట్లాడుతూ..... నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్ చేసిన అభివృద్ధికి కృతజ్ఞతగా అన్ని గ్రామాల్లో నేడు రసమయి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారని, రైతులు, మహిళల ఆశీర్వాదాలతో ఆయురారోగ్యాలతో ఉండి రానున్న రోజుల్లో ఎమ్మెల్యేగా ప్రజలకు సేవచేసే భాగ్యాన్ని రసమయికి భగవంతుడు ప్రసాదించాలని కోరుతూ తిమ్మాపూర్ మండల పక్షాన రసమయికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, సింగిరెడ్డి స్వామి రెడ్డి, కార్పొరేటర్ కాల్వ మల్లేశం, పొరండ్ల సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి స్వామి రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు సల్ల మహెందర్, రైతు సమితి అధ్యక్షుడు కంది రాంచంద్రారెడ్డి, నాయకులు నాయిని వెంకట రమణారెడ్డి, బొల్లాడి నర్సింహారెడ్డి, సిరిసిల్ల అంజయ్య, గట్టెపల్లి దీపక్, సుదగోని సదయ్య గౌడ్, కార్యకర్తలు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేయాలి

● గ్రౌండింగ్ పూర్తైన ఇందిరమ్మ ఇళ్లకు 5 రోజుల్లోపు శాంక్షన్ ఆర్డర్లు జారీ చేయాలి ● ఉపాధి హామీ పనుల్లో కార్మికుల సమీకరణ పెంచి మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలి ● ప్రతి మండలంలో 10 నుంచి 15 ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి ● ఎల్-3 నుంచి ఎల్-1 మార్పులు కచ్చితంగా నిబంధనల ప్రకారమే జరగాలి ● 2బిహెచ్‌కే ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, కేటాయింపు ప్రక్రియ వేగవంతం చేయాలి ● ఇందిరమ్మ ఇండ్లు ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధి, ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పనుల అమలు మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే 25 రోజుల్లో కార్మికుల హాజరు గణనీయంగా పెంచి, మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఎంపీడీవోలు ఉపాధి హామీ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.నెలాఖరు వరకు ఎక్కువ మంది కార్మికులను సమీకరిస్తే అదనపు కాంపోనెంట్ నిధులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి మండలంలో కనీసం 200 మంది కార్మికులతో ఉపాధి హామీ పనులు నిర్వహించాలని, పాలకుర్తి, ముత్తారం, ఓదెల, సుల్తానాబాద్, పెద్దపల్లి, ధర్మారం మండలాల్లో కనీసం 150 నుంచి 200 మంది వరకు కార్మికుల హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతిరోజూ ఉదయం 5.30 గంటల నుంచి 6.30 గంటల మధ్య కార్మికుల మొబిలైజేషన్ జరిగేలా చూడాలని, ప్రతి మండలంలో సగటున 305 మంది వరకు హాజరు సాధించే లక్ష్యంతో పని చేయాలని తెలిపారు. కార్మికులు చేసిన పనికి ఎంత చెల్లింపు వచ్చిందో అదే రోజున స్పష్టంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. కొన్ని మండలాల్లో ఆఫ్ కార్డుల సమస్యలు ఉన్నాయని గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో ప్రధాన పనులు, ఎంఎంఎస్ నమోదు, సగటు హాజరు, అవసరమైన అభివృద్ధి పనులు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.ముత్తారం, జూలపల్లి, శ్రీరాంపూర్ మండలాల్లో పాడైపోయిన కాలువల పూడికతీత పనులను ప్రాధాన్యతతో చేపట్టి సాగునీటి సౌకర్యాలను మెరుగుపరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్షిస్తూ రద్దు చేసిన ఇళ్లను ఇతర అర్హులైన లబ్ధిదారులకు వేగంగా కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం 605 శాంక్షన్ ఆర్డర్లు పెండింగ్‌లో ఉన్నాయని, గ్రౌండింగ్ పూర్తిచేసిన ప్రతి ఇంటికి 5 రోజుల్లోపు శాంక్షన్ ఆర్డర్లు జారీ చేయాలని ఆదేశించారు.ప్రతి మండలంలో కనీసం 10 నుంచి 15 ఇళ్లకు గృహ ప్రవేశ కార్యక్రమాలు నిర్వహించేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎల్-3 నుంచి ఎల్-1కు మార్పుల విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, ఫీల్డ్ స్థాయిలో పరిశీలన అనంతరం గెజిటెడ్ అధికారి తుది నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు.వచ్చే వారం వ్యక్తిగత ఐహెచ్‌హెచ్ఎస్ శాంక్షన్లు జారీ చేయాలని, అవసరమైన చోట చీటా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. బిల్లులు జమ అయిన అనంతరం స్వయం సహాయక సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పెండింగ్‌లో ఉన్న 2బిహెచ్‌కే ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్ పిడి హౌసింగ్ రాజేశ్వర్, ఎంపీడీవోలు, ఈఈ పీఆర్, హౌసింగ్ ఏఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

## సిపిఎం ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం: వై విక్రమ్




**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్ ):** జనం ఓట్లు వేసి గెలిపిస్తే ఆ జనంపైనే ప్రతి రోజూ ధరలు వేస్తున్న మోడీ ప్రభుత్వానికి సిగ్గు వుండాలని సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ విమర్శించారు. శుక్రవారం ఎన్ ఎస్ టి రోడ్ పై పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశాన్ని నిస్సిగ్గుగా తాకట్టు పెట్టడం బిజెపి ప్రభుత్వానికే దక్కిందని విమర్శించారు. దేశభక్తి పేరుతో దేశ సంపదను, దేశ ప్రభుత్వ రంగాలను, లాభాల్లో వున్న పరిశ్రమలను అమ్మాలని మోడీ ప్రభుత్వం నిర్ణయం చేయడం పెద్ద దేశద్రోహం అని అన్నారు. ప్రతి రోజు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచడం అత్యంత దుర్మార్గం అని విమర్శించారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రజలపై భారాలు వేయడమే ప్రధమ కర్తవ్యంగా మోడీ ప్రభుత్వం పని పెట్టుకుంది అని విమర్శించారు. నాలుగు రాష్ట్రాల ఎన్నికలు కాగానే భారాలు వేశారని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం వచ్చే నాటికి లీటరు ధర 60 రూపాయలు వుంది అని నేడు పెంచిన 3 రూపాయలు ధరతో ఖమ్మం నగరంలో ఒక లీటరు పెట్రోలు ధర 110 రూపాయలు పెరిగింది అని దుయ్యబట్టారు. రాబోయే కాలంలో పెట్రోల్ ధర లీటరు 200 రూపాయలు పెంచే వరుకు మోడీ నిద్ర పోడు అని ఎగతాళి చేశారు. వెంటనే ధరలు తగ్గించకపోతే ప్రజలు సరియైన టైం లో బుద్ధి చెప్పటం ఖాయం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంగల తిరుపతిరావు, భుక్యా శ్రీనువాసురావు, ఎస్ కే నాగులు మీరా, వజేనేపల్లి శ్రీనువాసురావు, పి మోహన్ రావు, ప్రవీణ్, రాజు, బండారు యాకయ్య, మెహరిన్నసా బేగం, జె వెంకన్న బాబు, సి ఎహ్ భద్రం, కూరపాటి శ్రీనువాసురావు, బాగం అజితా తదితరులు పాల్గొన్నారు.

# రైతు గర్జన సమరభేరి సభకు తరలి రండి: పొలాడి రామారావు



**మానకొండూర్, మే15(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో రైతు ప్రజాసంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ జాతీయ అధ్యక్షుడు పొలాడి రామారావు స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి చలో కరీంనగర్ రైతు గర్జన సమరభేరి సభ గోడ ప్రతులను శుక్రవారం ఆవిష్కరించారు.అనంతరం రామారావు మాట్లాడుతూ....యాసంగి ముగిసినా ఇంతవరకు రైతుల ఖాతాల్లో నిధులు జమ కాక రైతు భరోసా విడుదలలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ ధాన్యాన్ని కామన్ గ్రేడ్ కింద జమ కొడుతూ తాలు పేరుతోకోత విధిస్తున్నా ప్రభుత్వం పట్టిపట్టనట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. రైతుల డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ రైతు ప్రజాసంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 30న నిర్వహించే రైతు గర్జన సమరభేరి సభకు పార్టీలకతీతంగా మండలం నుండి అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, పార్టీ సర్పంచులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, పారునంది కిషన్, తాళ్ళపల్లి సంపత్, నాయకులు రామంచ గోపాల్ రెడ్డి, పిట్టల మధు, దేవ సత్తీష్ రెడ్డి, కసిరెడ్డి రాజేందర్ రెడ్డి, ఆడెపు రమేష్, తదితరులు ఆవిష్కరణలో పాల్గొన్నారు.

# సహకార సంఘాల ఎన్నికల్లో చర్చనీయాంశంగా మహమ్మద్ యూసుఫ్ లల్లూ పేరు



**మంథని, మే 15(ది క్రైమ్ న్యూస్):** సహకార సంఘాల ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి కమాన్‌పూర్ మండలంలో రాజకీయంగా పోటాపోటీ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి గత 25 సంవత్సరాలుగా సేవలందిస్తున్న యువ నాయకుడు మహమ్మద్ యూసుఫ్ లల్లూ పేరు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు అనుచరుడిగా గుర్తింపు పొందిన యూసుఫ్ లల్లూ, కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ ప్రజల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనూ, అధికారంలో లేకున్నా కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన ఆయన, పలు ఉద్యమాల్లో పాల్గొని కేసులను కూడా ఎదుర్కొన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై స్పందిస్తూ, ప్రజలతో మమేకమై ముందుకు సాగుతున్న నాయకుడిగా స్థానికంగా గుర్తింపు పొందుతున్నారు. సామాజిక, రాజకీయ రంగాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న మహమ్మద్ యూసుఫ్ లల్లూ, రాబోయే సహకార సంఘాల రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## ఎన్‌టిపిసి సిఐ కృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసిన బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంథని రఘు





**మంథని, మే 16 (ది క్రైమ్ న్యూస్):** ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌లో సి ఐ కృష్ణని శుక్రవారం పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సిఐ కృష్ణ ని శాలువాతో కప్పి పుష్పగుచ్చాలు ఇచ్చిఘనంగా సన్మానించారు.శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర.ఈ సందర్భంగా బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంథని రఘు మాట్లాడుతూ. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం,ప్రజలకు రక్షణ కల్పించడంలో సీఐ కృష్ణ కరీంనగర్లో అందినా సేవలు అభినందనీయమనిమా రామగుండంలో కూడా అదే విధంగా అందించాలని కొనియాడారు. పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతూ, ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేయడంలో ఆయన ముందున్నారని పేర్కొన్నారు. అంకితభావానికి నిదర్శనం నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉంటూ, రామగుండం కి వచ్చి రాగానే సమస్యాత్మక ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంలో సీఐ కృష్ణ చూపే చొరవ అద్భుతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్ర బిసి పేరడేసన్ ఎక్స్ డైరెక్టర్. మంథని లక్ష్మణ్ బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బులగం రవీందర్ గౌడ్, ఏ.వెంకట్ రెడ్డి, కాసుల పూరి సాగర్ మంథని సాత్విక్ బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంథని రఘు మంథని రఘు తదితరులు పాల్గొన్నారు. తమను సాదరంగా ఆహ్వానించి, ప్రజా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించినందుకు వారు ధన్యవాదాలు తెలిపారు.

# టిపిసిసి ఎస్సీ సెల్ కో-ఆర్డినేటర్‌గా ఆరేపల్లి రాజేందర్



**మానకొండూర్, మే15(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రానికి చెందిన ఆరెపల్లి రాజేందర్ ను టిపిసిసి ఎస్సీ సెల్ కో-ఆర్డినేటర్ గా నియమిస్తూ టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ కమిటీల ఏర్పాటు, దరఖాస్తుల స్వీకరణ, పార్టీ బలోపేతం వంటి తదితర పనుల పర్యవేక్షణ కోసం రాష్ట్ర కో-ఆర్డినేటర్ ను నియమించినట్టు పేర్కొంటూ విద్యావేత్తైన రాజేందర్ దళిత ఉద్యమం, తెలంగాణ మలి దశ ఉద్యమంలో పాల్గొని దళితుల ఐక్యత, సామాజిక న్యాయం కోసం పాటుపడ్డారని ఎమ్మెల్యే కొనియాడారు.తనపై నియామకానికి సహకరించిన వ్యక్తం చేస్తూ ఎస్సీ సెల్ చైర్మన్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని రాజేందర్ తెలిపారు.

# బండి భగీరథను వెంటనే ఫోక్సో కేసు మీద అరెస్టు చేయాలి

**• బండి సంజయ్ రాజీనామా చేయాలి: సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్**




**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజాస్వామిక విలువలను, చట్టాన్ని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు. అత్యాచారాలను బహిరంగంగా సమర్థిస్తున్నారు. ధర్మం, దేశం అంటూ, మహిళలకు రక్షణ, గౌరవం అంటూ మాట్లాడే బీజేపీ నాయకులు, మంత్రులు తమ కోసం ధర్మాన్ని, దేశాన్ని, చట్టాన్ని అవహేళన చేస్తున్నారు. ధార్మిక సమావేశాలలో, హిందూ సమ్మేళనాలలో బండి సంజయ్ తన కొడుకు భగీరథ్ అరాచకాలను, అత్యాచారాలను, దౌర్జన్యాలను వెనకేసుక వస్తూ, రాజకీయ కుట్ర అంటూ, ఒక్కొక్కరి సంగతి చూస్తానంటూ రెచ్చగొడుతూ, విద్వేషం చిమ్ముతున్నారు. ధర్మరక్షణ, సనాతన ధర్మం, మహిళలకు గౌరవం అని మాట్లాడే బీజేపీ పరివారం ఈ విషయంపై నోరుమెదపకుండా, పరోక్షంగా అత్యాచారాలను సమర్థిస్తున్నారు. పోలీస్ అధికారులు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ మైనర్ బాలిక అత్యాచారాలను కప్పిపుచ్చడానికి, నీరుకార్చడానికి శత విధాలా ప్రయత్నం చేస్తున్నది. బాధితురాలి మీద, కుటుంబం మీదనే 308 / సెక్షన్ 168 కింద తీవ్రమైన కేసు అన్యాయంగా కరీంనగర్ పోలీస్ స్టేషన్ లో నమోదు చేశారు. బాధితురాలు అఘోరిస్తూ, విలపిస్తున్నా- బండి భగీరథ ను తగిన కేసు నమోదు చేయకుండా విచారణ పేరుతో సాగదీస్తున్నారు. బండి భగీరథ ను అరెస్టు చేయకుండా తమ అధికార రాజకీయాల పట్ల, అమాత్యుల పట్ల ప్రేమను, లొంగుబాటును ప్రదర్శిస్తున్నారు. ఇది చట్టాన్ని రక్షించాల్సిన వారు, చట్టాన్ని అధికారంలోని వారి చుట్టంగా మార్చారు. వెంటనే బండి భగీరథ ను అరెస్టు చేయాలి. ఫోక్సో కేసు నమోదు చేయాలి. అతని ఇతర అరాచకాలు, దౌర్జన్యాలు, అత్యాచారాలపై విచారించి, కేసు నమోదు చేయాలి. చట్టాన్ని రక్షించాల్సిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కొడుకు అరాచకాలను, అత్యాచారాలను వెనకేసుక రావడం భారత రాజ్యాంగ చట్టం ప్రకారం ప్రమాణం చేసిన దానికే విరుద్ధం. పైగా ప్రతీకారమంటూ, విద్వేషాన్ని రెచ్చగొట్టడం మరింత చట్ట ఉల్లంఘన. దీనికి బాధ్యత వహించి కేంద్ర హోం శాఖా సహాయ మంత్రి పదవికి రాజీనామా చేయాలి. ఈ కేసును నీరుగార్చే యత్నం చేయడం, బాధితురాలిపైనే 10 సం॥ల శిక్ష పడే, స్టేషన్ బెయిల్ రాకుండా పెట్టిన దుర్మార్గానికి పోలీసు అధికారులు, డీజీపీ నైతిక బాధ్యత వహించాలి. బాధితురాలి పై పెట్టిన కేసును విత్ డ్రా చేసుకోవాలి. ៖14/05, 12:09 జూఎరి జూబశ్రీశ్రీఖుఖుష్టషఎ: రేవంత్ రెడ్డి ఈ డ్రగ్ మాఫియా, అత్యాచారాల నేరస్థుల పట్ల సాచివేత వైఖరిని విడనాడాలి. కఠినంగా వ్యవహరించాలి. చట్టం ముందు అందరూ సమానులే అనే ధర్మాన్ని పాటించాలి. సామాన్యులకు ఒక న్యాయం, అమాత్యులకు మరొక పక్షపాత న్యాయం అమలు చేయడం సరికాదు. బాధితురాలికి సంఘీభావంగా, భగీరథ్ను అరెస్టు చేయాలని, బండి సంజయ్ రాజీనామా చేయాలని 14, 15 తేదీలలో అన్ని స్థాయిలలో నిరసనలు తెలియజేయాలని పార్టీ శ్రేణులను, ప్రజలను కోరుతున్నాము. **మొక్క, వరి ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి.** ఎకరాకు 45 క్వింటాళ్ళ మొక్కజొన్న పండింది. కానీ ప్రభుత్వం ఎకరాకు 20 క్వింటాళ్ళు కొంటున్నది. ఇది అన్యాయం. అలానే గోనె సంచుల కొరతను నివారించలేదు. కొనుగోళ్ళు నత్తనడకన నడుస్తున్నాయి. రైతులు పంటలు ఆరబోసి, వర్షానికి తడిసి అంగోస పడుతున్నారు. కొందరు ఆందోళనతో ఆత్మహత్యల వైపు నెట్టబడుతున్నారు. అలానే వరి పంట కొనుగోళ్ళలో కూడా తీవ్ర జాప్యం జరుగుతున్నది. లోడింగ్, అన్ లోడింగ్, తూకాలలో కూడా నిర్లక్ష్యం కొనసాగి, గంటల, రోజుల తరబడి రైతులు నిరీక్షించాల్సి వస్తున్నది. ప్రభుత్వం రైతు పంటను మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. రైతు పంటనే శీఘ్రంగా తూకాలు వేయాలి. వారి బిల్లులు కూడా తక్షణమే చెల్లించాలి. గోనే సంచులు, హమాలీల కొరతను నివారించాలి. రైతు పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అలానే తడిసిన మొక్క, వరి మొత్తం పంటలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు చేయాలి. ఈ ప్రెస్ మీట్ లో ఆవుల వెంకటేశ్వర్లు, సి.వై. పుల్లయ్య, జి. రామయ్య, ఆవుల అశోక్, సిహెచ్. శిరోమణి, ఝాన్సీ, శోభ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల రవాణాపై అప్రమత్తంగా ఉండాలి

**• నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు • పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** బక్రీద్ పండుగ (ఈ నెల 27) సందర్భంగా పశువుల అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లి జోన్ సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుబ్బపల్లి వద్ద ఏర్పాటు చేసిన అంతర్‌జిల్లా సరిహద్దు చెక్‌పోస్టును రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసి, వివరాల నమోదు రిజిస్టర్లను పరిశీలించారు. సీపీ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెక్‌పోస్ట్ వద్ద అమలులో ఉన్న భద్రతా చర్యలను పరిశీలించి విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, ప్రతి వాహనం, పశువుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని, సంబంధిత పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించాలని ఆదేశించారు. అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో మరింత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని తెలిపారు. పండుగ సమయంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సీపీ వెంట పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, సుల్తానాబాద్ సీఐ రంజిత్, సుల్తానాబాద్ ఎస్ఐ చంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

# తక్షణమే బండి భగీరథ ను అరెస్టు చేసి శిక్షించాలి

**• సిపిఐ(ఎం)ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**




**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్ ):** ఇటీవల ఒక మైనర్ బాలికకు మద్యం తాగించి హత్యాచారానికి పాల్పడ్డ బండి భగీరథ ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ టి రోడ్ వద్ద బండి భగీరథ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తనయుడు బండి భగీరథ తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇలాంటి నీచానికి పాల్పడటం సిగ్గుచేటు అని ఈ ఘటనను యావత్తు దేశ ప్రజలందరూ ఖండిస్తున్నా కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు అయినా లేదని నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. బండి సంజయ్ భావోద్వేగ ప్రసంగాల ద్వారా కొడుకు క్రూరుడుగా మారడని, బండి సంజయ్ ప్రసంగాల్లో కూల్చటం, చీల్చడం, తొక్కడం, చంపడం, శివాలు, శవాలు అని రెచ్చగొట్టే మాటలు మాట్లాడటం వల్ల కుమారుడు కూడా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ నేను ఏ నేరం చేసిన నన్ను ఎవరు ఏమి చేయలేరు అహంకారంతో తన తండ్రి తన వెనుక ఉన్నాడని భరోసాతో నన్ను కాపాడుతాడు అని నమ్మకంతో ఇలాంటి నిజమైన పనులకు ఒడిగడుతున్నాడని అని ఆరోపించారు. గతంలో కూడా తన తోటి విద్యార్థుల పై అరాచకంగా దాడి చేసిన ఘటనలు కూడా మన ముందున్నాయని అప్పుడే అతనిపై చర్య తీసుకుని ఉంటే ఇప్పుడు ఈ నేరానికి పాల్పడి ఉండేవాడు కాదని ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం అతనిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి పదవికి బండి సంజయ్ రాజీనామా చేయాలని లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వం అతన్ని పదవి నుంచి తొలగించాలని నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మహిళల పట్ల బిజెపి పార్టీ ఎంత చులకన భావంతో ఉన్నదో ఎంత లెక్కలేని తనంతో ఉన్నదో అనేక ఘటనలు రుజువు చేస్తున్నాయని బిజెపి నాయకులు ఒక్కొక్కలుగా మహిళలపై విరుచుకు పడుతున్నారని మహిళలకు చదివు ఎందుకని మాట్లాడు తున్నారని మహిళలు రాజకీయాల్లోకి రాకూడదని కుట్రబుద్ధితో మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా అమలు చేయడం లేదని ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు దొంగల తిరుపతిరావు, భుక్యా శ్రీనువాసురావు, పి నాగసులోచన, ఉపేంద్ర, మాజీ కార్పొరేటర్లు యర్రా గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నూతన మండలాధ్యక్షులు




**మానకొండూర్, మే15 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలో నూతనంగా నియామకమైన కాంగ్రెస్ మండలాధ్యక్షులు శుక్రవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. నూతన మండలాధ్యక్షులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బొద్దు సునీల్, లింగాల శ్రీనివాస్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకులు నందగిరి రవీంద్ర చారి, ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, అలువాల కోటి తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

# కిందపడ్డ గ్రానైట్.... లారీలతో గ్రామస్తుల ఇబ్బందులు



**తిమ్మాపూర్,మే15(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్లలో గురువారం ఓ గ్రానైట్ లారీ నుండి గ్రానైట్ క్రింద పడి పెనుప్రమాదం తప్పింది. సమీప గ్రామం మన్నెంపల్లిలోని ఓ క్వారీ నుండి అతివేగంగా వెళ్తున్న లారీలోని గ్రానైట్ అదుపుతప్పి కిందపడి రోడ్డు ధ్వంసం కాగా సమయానికి అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. గ్రామం గుండా నిత్యం పరిమితికి మించి ఓవర్ లోడ్ తో గ్రానైట్ లారీలు అతివేగంగా వెళుతుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సంభందిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి గ్రానైట్ లారీలపై క్వారీ నిర్వాహకులపై చర్యలు తీసుకుని ఇలాంటి పునరావృతం కాకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బీసీ, ఓబీసీ పర్సనల్ మేనేజర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన ఎల్. తిరుపతి



**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** బీసీ మరియు ఓబీసీ కొత్తగూడెం ఏరియా అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సకినాల సమ్మయ్య అధ్యక్షతన నూతనంగా పర్సనల్ మేనేజర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీ ఎల్. తిరుపతి ని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సకినాల సమ్మయ్య మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియాలో బీసీ మరియు ఓబీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించేలా నూతన పర్సనల్ మేనేజర్ తిరుపతి పనిచేయాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల సంక్షేమం, పరిపాలనా పారదర్శకత, కార్మికులతో సమన్వయం వంటి అంశాల్లో ఆయన సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే బీసీ మరియు ఓబీసీ ఉద్యోగుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అసోసియేషన్ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం మరియు ఉద్యోగుల మధ్య వారధిగా పనిచేస్తూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు అనంతరామయ్య, మురళి, సందబోయిన శ్రీనివాస్, మెంగని అశోక్, వల్లాల సాంబమూర్తి, పిల్లి భరత్, వాసంపల్లి రాహుల్, లగ్గాల అజయ్, వలబోజు రమేష్ కుమార్, దాసరి రవికాంత్, అమృత జనార్దన్ రావు, నాలె మల్లికార్జున్, నరసింహమూర్తి, వేల్పుల వినయ్, బింగి గోపాల్, బెజ్జంకి శ్రీనివాస్, కార్తీక్ చంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడి భయంతో ఉద్యమ నేతల నిర్బంధం

**పొత్కపల్లిలో తెల్లవారుజామునే పోలీసుల చర్యలు**

**అసెంబ్లీ ముట్టడికి ముందు భారీ అరెస్టులు**

**ప్రజా గొంతుకను అణచివేస్తున్నారా.. ఉద్యమకారుల ఆగ్రహం**




**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. తెల్లవారుజామునే గ్రామాల్లోకి చేరుకున్న పోలీసులు ఉద్యమకారులను అదుపులోకి తీసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా అడ్డుకునేందుకే ప్రభుత్వం పోలీసులను వినియోగిస్తోందని ఉద్యమకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా అరెస్టయిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, ఆర్ఎంపీ-పీఎంపీ విభాగం జిల్లా అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాసరెడ్డి, జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ చర్లపల్లి సురేష్ గౌడ్, మండల అధ్యక్షులు సాతూరి రాజేశం, జిల్లా ఉపాధ్యక్షులు వేయిగండ్ల తిరుపతి, వేయిగండ్ల వెంకట్రాజం, మాచర్ల రవీందర్ గౌడ్, అక్కల సుధాకర్, పల్లె కుమారస్వామి, ఉడుత రాజయ్య, ఇట్టవేణి ఎల్లయ్య, రామినేని కుమారస్వామి, గుండ మల్లయ్య, వేల్పుల సదాశివ్ తదితరులు ఉన్నారు. అరెస్టుల సందర్భంగా ఉద్యమకారులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తే అరెస్టులు చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఉద్యమాలను అణచివేయాలనే ప్రయత్నాలు ఎంత చేసినా ప్రజా పోరాటాలు ఆగవని హెచ్చరించారు.

# స్కూల్‌లో 11 కెవి పోల్ ఏర్పాటు.. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం

**మండల బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు.. లోక్ యుక్త కు పిర్యాదు..**

**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లా లోని మల్యాల మండలం తాటిపల్లి గ్రామంలోని గ్రామీ పాఠశాల ఆవరణలో అక్రమంగా 11 కెవి కరెంట్ పోల్ ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండల బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సుంకపాక టైటస్ ఆరోపించారు. ఈ విషయమై ఇప్పటికే ప్రజావాణిలో మరియు ఐాచీూణజూ ఎస్ఈ సుదర్శన్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించలేదన్నారు. స్కూల్ ప్రహరీ గోడకు కేవలం 8 అడుగుల దూరంలో భారీ విద్యుత్ పోల్ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు ప్రాణాపాయం ఏర్పడుతోందన్నారు. స్కూల్ బయట పోల్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నప్పటికీ, ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌కు ప్రయోజనం చేకూర్చేందుకు ఉద్దేశపూర్వకంగా స్కూల్ ఆవరణలోనే పోల్ వేశారని ఆరోపించారు. ఈ పోలు వెయ్యడానికి గ్రామ పంచాయతీ కార్యవర్గం తీర్మానం చెయ్యడం వెంటవెంటనే ఇంప్లిమెంటేషన్ చెయ్యడం అలాగే పోల్ పక్కనే స్కూల్ కిచెన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం మరింత ప్రమాదకరమని పేర్కొన్నారు. 11 కెవి తీగల కింద కిచెన్ నిర్మాణం విద్యార్థులు, సిబ్బందికి ముప్పుగా మారుతుందన్నారు. ఇదే వ్యవహారం లో సంబంధిత కార్యదర్శి మరియు లైన్ మ్యాన్ అడగగా ఇద్దరు వేరు వేరు కారణాల సమాధానాలు చెప్పడం గమనర్హం ఈ వ్యవహారంలో సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శి మరియు పాలకవర్గంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూలోక్ యుక్త కు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# బెజ్జంకిలో రసమయి పుట్టినరోజు వేడుకలు



**బెజ్జంకి, మే15(ది క్రైమ్ న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలకేంద్రంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పుట్టినరోజు వేడుకలను బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కేక్ కోసి మిఠాయిలు పంచి నాయకులు ఘనంగా నిర్వహించారు. తొలిపొద్దు కార్యక్రమం ద్వారా నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి రసమయి కృషి చేసేవారని, నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో సంపూర్ణ ఆరోగ్యంతో ఉండి ప్రజాసేవలో రసమయి మరిన్ని విజయాలు సాధించాలని నాయకులు కోరారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, అభిమానులు వేడుకలో పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఉన్మాదం

# తల్లిని కాపాడబోయిన తండ్రి దారుణ హత్య

**కరీంనగర్ టౌన్, మే15(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నగర పరిధిలోని కాశ్మీర్‌గడ్డ ప్రాంతంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మద్యం మత్తులో తలెత్తిన ఘర్షణ రక్తపాతానికి దారితీయగా కన్నతండ్రిని కుమారుడే గొడ్డలితో నరికి చంపిన ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలు రేకెత్తించింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం స్థానిక నివాసి ఆరెల్లి మల్లేష్ కుమారుడు నరసయ్య తీవ్రంగా మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో ఇంట్లో కుటుంబ సభ్యులతో గొడవకు దిగాడు. మద్యం మత్తులో విచక్షణ కోల్పోయిన నరసయ్య తన తల్లిపై భౌతిక దాడికి పాల్పడ్డాడు. కళ్లెదుటే భార్యను కొడుతుండటంతో కొడుకు ఆరెల్లి నర్సయ్య వెంటనే అడ్డువచ్చి తండ్రిని వారించే ప్రయత్నం చేశారు.తల్లిపై దాడిని చూసి నరసయ్య ఆగ్రహం మరింత నశాలానికి అంటింది. ఇంట్లో ఉన్న గొడ్డలిని తీసుకుని తండ్రి మల్లేష్‌పై విచక్షణా రహితంగా దాడి చేశాడు. ఈ ఘోర దాడిలో తీవ్రంగా గాయపడిన





మల్లేష్ రక్తపు మడుగులో మునిగి, ఘటనా స్థలంలోనే అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కళ్లెదుటే జరిగిన ఈ దారుణాన్ని చూసిన చిన్న కుమారుడు ఆరెల్లి రమేష్ వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్, ఉన్నతాధికారులు వివరాలు సేకరించారు. కేవలం తల్లిపై దాడిని అడ్డుకున్నందుకే ఈ హత్య జరిగిందా? లేక వీరి మధ్య గతంలో ఏవైనా ఆస్తి వివాదాలు, పాత కక్షలు ఉన్నాయా? అనే పలు కోణాల్లో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. జనసమ్మర్థం ఎక్కువగా ఉండే కాశ్మీర్‌గడ్డ ప్రాంతంలో ఇలాంటి ఘోరం జరగడంతో స్థానికులు షాక్‌కు గురయ్యారు. ప్రస్తుతం నిందితుడు నరసయ్యను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఘటనపె కేసు నమోదు చేసిన పోలీసులు మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు.

# రోడ్లపై పశువులు వదిలితే కఠిన చర్యలు తప్పవు

- మూడు ఆవులను తాటిపల్లి గోశాలకు తరలించిన మున్సిపల్ అధికారులు



**ధర్మపురి, మే 15, (ది క్రైమ్ న్యూస్):** రోడ్లపై పశువులు వదిలితే కఠిన చర్యలు తప్పవని మూడు ఆవులను శుక్రవారం తాటిపల్లి గోశాలకు తరలించినట్లు పట్టణ మున్సిపల్ అధికారులు తెలిపారు. ధర్మపురి పట్టణంలో రోడ్లపై ఒంటరిగా తిరుగుతున్న పశువుల విషయంలో పోలీసులు మరియు మున్సిపల్ అధికారులు ఇప్పటికే పలుమార్లు యజమానులకు హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రజల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ మరియు పశువుల సంరక్షణ దృష్ట్యా ఆవులు, ఎద్దులు, బర్రెలను బయట వదలకుండా యజమానులు తమ ఇళ్ల వద్దనే కట్టివేసుకోవాలని సూచనలు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో చాలా మంది పశువుల యజమానులు బాధ్యతగా స్పందించి తమ పశువులను తీసుకెళ్లి జాగ్రత్తగా సంరక్షించుకున్నారు. అయితే కొంతమంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మూడు ఆవులు పట్టణంలోని ప్రధాన రహదారులపై స్వేచ్ఛగా తిరుగుతూ ప్రజలకు మరియు వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు గుర్తించబడిందని మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు.దీనిపై వెంటనే స్పందించిన ధర్మపురి పోలీసులు మరియు మున్సిపల్ సిబ్బంది సంయుక్తంగా చర్యలు చేపట్టి ఆ మూడు ఆవులను సురక్షితంగా తాటిపల్లి గోశాలకు తరలించడం జరిగింది. అలాగే సంబంధిత పశువుల యజమానులపై చట్టపరమైన కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజల ప్రాణ భద్రతకు భంగం కలిగించే విధంగా పశువులను రోడ్లపై వదిలేయడం తీవ్రమైన నిర్లక్ష్యంగా పరిగణించ బడుతుందని తెలిపారు. ఇకపై కూడా రోడ్లపై ఎవరూ లేకుండా ఒంటరిగా పశువులు కనిపించిన పక్షంలో వాటిని స్వాధీనం చేసుకొని గోశాలలకు తరలించడంతో పాటు సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు స్పష్టంచేశారు. ధర్మపురి పట్టణ ప్రజలు, పశువుల యజమానులు పోలీసు మరియు మున్సిపల్ అధికారులకు సహకరించి పట్టణంలో శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ మరియు పరిశుభ్రత పరిరక్షణలో భాగస్వాములు కావలసిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోళ్లు....

- జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్
- రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- తప్పుడు వార్తలను నమ్మొద్దు....



**ఖమ్మం ప్రతినిధి మే15: (ది క్రైమ్ న్యూస్):** ఖమ్మం జిల్లాలో యాసంగి సీజన్ 2025-26లో మొక్కజొన్న కొనుగోళ్లు రికార్డు స్థాయిలో కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరగడం ఒక కొత్త రికార్డని పేర్కొన్నారు. మొక్కజొన్న కొనుగోళ్లు, లిఫ్టింగ్‌లో తీవ్ర జాప్యం జరుగుతోందంటూ కొన్ని దినపత్రికల్లో ప్రచురితమైన వార్తలు అసంపూర్ణ సమాచారం ఆధారంగా వచ్చినవని స్పష్టం చేస్తూ కలెక్టర్ రిజాయిండర్ విడుదల చేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం పూర్తి స్థాయిలో రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు జిల్లా యంత్రాంగం, టీజీ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో సమర్థవంతంగా కొనసాగుతోందన్నారు. ఈ యాసంగి సీజన్‌లో అనుకూల వాతావరణ పరిస్థితులతో పాటు సాగు విస్తీర్ణం పెరగడం వల్ల భారీ స్థాయిలో దిగుబడులు వచ్చాయని తెలిపారు. దీని కారణంగా కొన్ని కొనుగోలు కేంద్రాల వద్ద లోడెడ్ వాహనాల రాకపోకల్లో తాత్కాలిక ఒత్తిడి ఏర్పడిందన్నారు. అధిక స్థాయిలో స్టాక్ నిల్వలు ఉండటం, అన్‌లోడింగ్‌కు పరిమిత స్థలం ఉండటం వల్ల కొంత ఆలస్యం చోటుచేసుకున్నప్పటికీ, పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి జిల్లా యంత్రాంగం వేగంగా చర్యలు చేపడుతోందని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అదనపు రవాణా వాహనాలు ఏర్పాటు చేస్తున్నామని, అవసరమైన చోట్ల ప్రత్యామ్నాయ గోదాములు, నిల్వ కేంద్రాలను సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం, మొక్కజొన్న నిల్వలు పేరుకుపోకుండా నిరంతరం లిఫ్టింగ్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కొనుగోలు కేంద్రాల పనితీరును జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యత ప్రమాణాల ప్రకారమే మొక్కజొన్న కొనుగోళ్లు కొనసాగుతున్నాయని, రైతులకు మద్దతు ధర పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యం, మొక్కజొన్న పంటకు ఎవరైనా అక్రమంగా కోతలు విధించినా లేదా రైతులను ఇబ్బందులకు గురి చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ 1077 అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా రైతులు వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, అసత్య ప్రచారాలు, అసంపూర్ణ వార్తలను నమ్మి ఎవరూ ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్పష్టం చేశారు.

## నూతన మార్కెట్ కమిటీని రద్దు చేయాలని కోరుతూ టిపిసిసి చీఫ్ కు ఎస్.ఎల్ గౌడ్ వినతిపత్రం



**తిమ్మాపూర్, మే15(ది క్రైమ్ న్యూస్):** నూతనంగా ఏర్పాటు చేసిన కరీంనగర్ మార్కెట్ కమిటీని రద్దు చేయాలని కోరుతూ హైదరాబాదులోని గాంధీభవన్లో టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎల్ గౌడ్ శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు.కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పదవిని తొలగించి, కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీలో సముచిత న్యాయం జరగేలా అధిష్టానం ఆలోచన చేయాలని కోరగా పార్టీ పరంగా సముచిత స్థానం కల్పిస్తామని ఎస్ఎల్ గౌడ్ కు మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. కరీంనగర్ రూరల్ మండలాధ్యక్షుడు రామ్ రెడ్డి కొత్తపల్లి మండలాధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్, మన్నెంపల్లి మాజీ సర్పంచ్ మేడి అంజయ్య, కార్పొరేషన్ నాయకులు గంగుల దిలీప్, తిమ్మాపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రెడ్డి గాని రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి కిరణ్ గౌడ్, లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ అధ్యక్షుడు బుర్ర కనకయ్య, రావుల శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్, గుంటి మధుకర్ బూడిద సంపత్, బూడిద మహేందర్, బూడిద శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, కరీంనగర్, కొత్తపెల్లి మండలా కార్యకర్తలు టిపిసిసి చీఫ్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## తెలంగాణ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** డా. బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ తరఫున ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు మరియు పెండింగ్ డిమాండ్లపై సంఘం అధ్యక్షులు గిరి శ్రీనివాస్ రెడ్డి క్లుప్తంగా వివరించారు. సచివాలయ ఉద్యోగులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు కీలక అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. సచివాలయంలో పెరుగుతున్న పనిభారం దృష్ట్యా కొత్త పోస్టుల సృష్టి, కోర్టు కేసుల కారణంగా పెండింగ్‌లో ఉన్న డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీలు (ఖూజం) నిర్వహించడం, సచివాలయంలో ఉద్యోగులకు సరిపడా స్థల కేటాయింపు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లుల పరిశీలన పరిమితిని రూ.2 లక్షలకు పెంచడం వంటి అంశాలను సమావేశంలో ప్రస్తావించారు. అదేవిధంగా అసిస్టెంట్ సెక్రటరీలు, సెక్షన్ ఆఫీసర్లకు వాహన సౌకర్యం కల్పించడం, అసిస్టెంట్ సెక్రటరీ పోస్ట్ చేంజ్ ఖఅనవతీ ావషితీమ్ఘితీఎ గా చేయాలనీ, సచివాలయ ఉద్యోగుల భార్యాభర్తల బదిలీలను సానుకూలంగా పరిగణించడం, సచివాలయం మరియు హెచ్ఓడీలలో పైలట్ ప్రాజెక్ట్‌గా 5 రోజుల పని విధానం అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలలో హెల్త్ కార్డుల తక్షణ జారీ, పెండింగ్ బిల్లుల క్లియరెన్స్,ా=జ మరియు ణూా బకాయిల విడుదల, జూూ రద్దు చేసి ూూా అమలు, ప్యానెల్ ఇయర్ మార్పు, రిటైర్డ్ ఉద్యోగుల రీ-ఎంప్లాయ్‌మెంట్ నిలిపివేత, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్‌ను 730 రోజుల వరకు పెంపు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు వంటి ప్రధాన డిమాండ్లను సమావేశంలో వివరించారు. ఈ సమస్యలను ప్రభుత్వం మానవీయ దృక్పథంతో పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని సంఘం నాయకత్వం విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశంలో డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయ సంఘం జనరల్ సెక్రటరీ జె. ప్రేమ్ (దేవేందర్) కూడా పాల్గొన్నారు.

## శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఆలయానికి 50 గ్రాముల వెండి బహుకరణ....




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని, మినీ ట్యాంక్ బండ్, శ్రీ కట్ట మైసమ్మ ఆలయానికి, 50 గ్రాముల వెండిని, చందపల్లె మాజీ ఎంపిటిసి, గంగుల భారతి-వెంకటేశం దంపతులు బహుకరించినారు. శుక్రవారం శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో ప్రత్యేకమైన పూజలు నిర్వహించి, ఆలయ అర్చకులు, వారికి తీర్థ ప్రసాదాలు, పూలమాల, కండవతో సత్కరించి, వేద మంత్రాల ద్వారా ఆశీర్వదించినారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ కట్ట మైసమ్మ తల్లి శుభాశీస్సులు అందరిపై ఉండాలని, పట్టణ ప్రజలు, సుఖ సంతోషాలతో, గడపాలని, అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గండు రంగయ్య, భూత గడ్డ సంపత్, మున్సిపల్ కౌన్సిలర్, దొడ్డుపల్లి జగదీష్, రజక సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి, గుడికందుల మల్లయ్య, పవనూరి లక్ష్మణ్, గుడికందుల శ్రీనివాస్, ముక్కెర రాజేశం, రాచమల్ల అంజయ్య, మధునయా, బొడ్డుపల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్సై



**బెజ్జంకి,మే15(ది క్రైమ్ న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం వడ్లూరు, తోటపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్సై తోట తిరుపతి శుక్రవారం ప్రారంభించారు.ఎస్సై మాట్లాడుతూ...సిపి సాధన రష్మీ పెరుమాళ్ళ ఆధ్వర్యంలో చేపట్టిన "సురక్షా నేత్ర" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని, ఒక్క కెమెరా 100 మంది పోలీసులతో సమానమని పేర్కొన్నారు. నిందితులను సులభంగా పట్టుకుని, నేరాల నివారించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయని, కెమెరాల సంరక్షణకై పోలీసులకు ప్రజలు సహకరించాలని ఎస్సై కోరారు.తమ గ్రామాలను సురక్షితంగా మార్చడంలో పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని తెలుపుతూ "సురక్షా నేత్ర" కార్యక్రమంపై ప్రజలు అభినందలు తెలిపారు.

## సుల్తానాబాద్‌లో ఘనంగా సేవా కార్యక్రమాలు

**మానసిక వికలాంగుల కేంద్రంలో పండ్లు, జ్యూస్ పంపిణీ**

**పుట్టినరోజున మానవత్వం చాటుకున్న దాత**

**చిన్నారుల చెంతకు చేరిన మానవత్వం**



**సుల్తానాబాద్, మే 15(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో శుక్రవారం ఉదారత చాటుకునే సేవా కార్యక్రమం నిర్వహించారు. గాంధీనగర్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, కృష్ణ సాయి మెడికల్ స్టోర్ ప్రొప్రైటర్ బొడ్ల శ్రీనివాస్ పుట్టినరోజును పురస్కరించుకుని స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలో చిన్నారులకు పండ్లు, జ్యూస్ పంపిణీ చేశారు. ఆడంబరాలకు పోకుండా అనాథ, వికలాంగ చిన్నారుల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం పట్ల పలువురు శ్రీనివాస్‌ను అభినందించారు. అదే విధంగా సుద్దాల గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు అల్లాడి వెంగళరావు చిన్నారుల రవాణా ఖర్చుల నిమిత్తం తన వంతు సహాయం అందించారు. కేంద్రంలోని పిల్లల ఆటో కిరాయి కోసం ప్రతినెలా రూ. 500 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేస్తానని ప్రకటించి, నగదును నిర్వాహకులకు అప్పగించారు. సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్నవారు ఇలాంటి నిరుపేద, వికలాంగ పిల్లలను ఆదుకోవడానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్, సెంటర్ ఇన్‌ఛార్జ్ శ్రీనివాస్, నిర్వాహకులు సరస్వతి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్ గోరేబి కుటుంబానికి 'మబ్బు అబ్బాస్ ఫౌండేషన్' ఆర్థిక సాయం



**గుండాల, మే 15 (ది క్రైమ్ న్యూస్):** గుండాల మండల పరిధిలోని పెద్ద పాడిశాల గ్రామానికి చెందిన మహమ్మద్ గోరేబి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న "మానవ సేవే మాధవ సేవ" నినాదంతో ముందుకెళ్తున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్, బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఆ కుటుంబానికి ఆసరాగా నిలిచేందుకు రూ.5016 ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామా మణికంఠ ఫౌండేషన్ చైర్మన్ రణమల్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ మటగజ్జ మల్లేష్,వార్డు సభ్యులు బుర్ర పురుషోత్తం, వైస్ చైర్మన్ బత్తిని భరత్,కోశాధికారి మలిపెద్ది విక్రమ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ్ పీకే,కందుకూరి చందు ఫౌండేషన్ సమన్వయకర్తలు మల్లెపాక పరశురామ్, మదన్ మోహన్,గొల్లపల్లి సురేష్, అల్వాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్ అవకాశాలు క్లిష్టం

## స్పోర్ట్స్

కచ్చితంగా నెగ్గాల్సిన మ్యాచ్ లో గతేడాది ఫైనలిస్టు పంజాబ్ కింగ్స్ మళ్లీ ఉస్సూరుమనిపించింది. వరుసగా ఐదో పరాజయంతో ప్లే ఆఫ్స్ అవకాశాలను క్లిష్టం చేసుకుంది. గురువారం ఐదుసార్లు చాంపియన్ ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో 6 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. అంతకుముందు సొంతగడ్డ ధర్మశాలలో జరిగిన మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 200 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రభ్ సిమ్రాన్ సింగ్ స్టన్నింగ్ ఫిఫ్టీ (32 బంతుల్లో 587, 6 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. అనంతరం ఛేజింగ్ ను ముంబై చివరి ఓవర్లో ఛేదించింది. 19.5 ఓవర్లలో 4 వికెట్లకు 205 పరుగులు చేసింది. తెలుగు స్టార్ తిలక్ వర్మ సూపర్బ్ ఫిఫ్టీ ( 33 బంతుల్లో 75 నాటౌట్, 6 ఫోర్లు, 6 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్ జాయ్ కు రెండు వికెట్లు దక్కాయి. ఈ విజయంతో ముంబైకి ఓదార్పు విజయం దక్కింది. మరోవైపు వరుసగా ఐదో పరాజయంతో ప్లే ఆఫ్ అవకాశాలను ప్రమాదంలో పడేసుకుంది పంజాబ్. శుక్రవారం జరిగే మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ తో లక్నో సూపర్ జెయింట్స్ తలపడనుంది. భారీ టార్గెట్ తో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ కు ఓపెనర్లు వెటరన్ రోహిత్ శర్మ (25), ర్యాన్ రికెల్టన్ (23 బంతుల్లో 48, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) శుభారంభం అందించారు. ముఖ్యంగా ఆరంభంలో ఎక్కువగా స్ట్రైక్ తీసుకున్న రికెల్టన్ దడదడలాడించాడు. ఫోర్లు, సిక్సర్లతో చెలరేగుతూ పంజాబ్ బౌలర్లను ఒత్తిడిలికి నెట్టాడు. దీంతో తొలి వికెట్ కు 61 పరుగుల శుభారంభం దక్కింది. పవర్ ప్లేలో ముంబై 59 పరుగులు చేయగా, అందులో సింహభాగం రికెల్టన్ చేసినవే కావడం విశేషం. ఇక పవర్ ప్లే ముగిసిన తర్వాత ఓవర్లోనే రికెల్టన్ పెవిలియన్ కు చేరాడు. కాసేపటికే వరుస ఓవర్లలో నమన్ ధీర్ (9), రోహిత్ ఔట్ కావడంతో ముంబై కష్టాల్లో పడింది. పది ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయిన దశలో పీకల్లోతు కష్టాల్లో పడిన దశలో తిలక్ వర్మ, షెర్ఫేన్ రూథర్ ఫర్డ్ (20) ఆదుకున్నారు. వీరిద్దరూ ఆరంభంలో వేగంగా స్ట్రైక్ రొటేట్ చేస్తూ, పరుగులు సాధించారు. ఈ దశలో నెమ్మదిగా గేర్లు మార్చిన తిలక్.. భారీ సిక్సర్లతో అలరించాడు. యజ్వేంద్ చాహల్ బౌలింగ్ లో 106 మీటర్ల భారీ సిక్సర్ ను తిలక్ బాదడంతో ఏకంగా అది స్టేడియం బయట పడటం విశేషం. ఆ తర్వాత కీలక దశలో సిక్సర్లతో తను అలరించాడు. వీరిద్దరూ నాలుగో వికెట్ కు 61 పరుగులు జోడించడంతో ముంబై రేసులోకి వచ్చింది. ఈ దశలో రూథర్ ఫర్డ్ ఔటైనా, విల్ జాక్స్ (10 బంతుల్లో 25 నాటౌట్, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) తో కలిసి తిలక్.. జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఈ విజయంతో ముంబై టోర్నీలో నాలుగో విజయం సాధించింది. మరోవైపు మ్యాచ్ కు ముందు తిలక్ పై రేసియల్ కామెంట్ చేసిన అర్షదీప్ సింగ్ కు తన బ్యాట్ తో సమాధానమిచ్చాడని ముంబై అభిమానులు అంటున్నారు. మరోవైపు వరుసగా ఐదో పరాజయంతో డీలా పడిన పంజాబ్.. మిగతా రెండు మ్యాచ్ లు గెలిస్తేనే నాకౌట్ దశకు చేరే ప్రమాదంలో పడింది. అజేయ అర్ధ సెంచరీతో రాణించిన తిలక్ కే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.





## తనను తానే ట్రోల్ చేసుకున్న రోహిత్ శర్మ

రాయ్‌పూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌పై గెలిచిన తర్వాత ముంబయి ఇండియన్స్ స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇది టీమ్‌మేట్స్‌కు నవ్వు తెప్పించింది. ఇందులో మరీ ముఖ్యంగా రోహిత్ తనను తాను స్వయంగా ట్రోల్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియోను ముంబయి ఇండియన్స్ ఎక్స్‌లో షేర్ చేసింది. మ్యాచ్ అనంతరం జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రోహిత్ మాట్లాడాడు. తనదైన శైలిలో రోహిత్ ఫన్నీ సెటైర్లు పేల్చడం అందరికీ నవ్వు తెప్పించింది. ఈ క్రమంలోనే తన బ్యాటింగ్‌పై తానే ట్రోల్ చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అందరూ తమవంతు కృషి చేశారని, ఈ విజయం సంపూర్ణ జట్టు కృషి అని అన్నాడు. అయితే తాను ఈ మ్యాచ్‌లో తాను టెస్టు ఇన్నింగ్స్ ఆడుతూ ఎంజాయ్ చేస్తుంటే, మిగిలిన వాళ్లు తమవంతు సహకారం అందించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారని అన్నాడు.'ఇది అద్భుతమైన విజయం! బ్యాటింగ్‌లో ఇది పూర్తిగా ఒక టీమ్ గేమ్. నేను మాత్రం నా టెస్టు క్రికెట్‌ను ఆస్వాదిస్తుండగా, జట్టులోని ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయడం చాలా సంతోషంగా ఉంది' అని రోహిత్ అన్నాడు. అయితే రోహిత్ ఈ మ్యాచ్?లో 26 బంతులు ఆడి కేవలం 25 పరుగులే చేశాడు. స్ట్రైక్ రేట్ 96 మాత్రమే. దీంతో ఇలాంటి స్లో ఇన్నింగ్స్ ఆడినందుకు రోహిత్ తనపై తానే సెటైర్ పేల్చుకున్నాడన్నమాట! ఇది చూసిన నెటిజన్లు 'హిట్?మ్యాన్ తనను తానే ట్రోల్ చేసుకుంటున్నాడు' అంటూ కామెంట్లు పెడుతున్నారు. 201 పరుగులు లక్ష్యాన్ని ముంబయి 19.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. తిలక్ వర్మ (75 పరుగులు, 33 బంతుల్లో), రికెల్టన్ (48 పరుగులు, 23 బంతుల్లో), విల్ జాక్స్ (25 పరుగులు, 10 బంతుల్లో) రఫ్ఫాడించగా, రోహిత్ శర్మ (25 పరుగులు, 26 బంతుల్లో), రూథర్?ఫోర్డ్ (20 పరుగులు, 21 బంతుల్లో) రాణించి జట్టు విజయంలో తలో చేయి వేశారు. బౌలింగ్?లో శార్దూల్ ఠాకూర్ 4, దీపక్ చాహర్, కార్బిన్ బోశ్, రాజ్ బవ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

## అర్ష్‌దీప్ సింగ్‌పై నిషేధం విధించాలి

### టీమిండియా మాజీ స్పిన్నర్ లక్ష్మణ్ శివరామకృష్ణన్

జాతి వివక్ష వ్యాఖ్యలు చేసిన పంజాబ్ కింగ్స్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌పై నిషేధం విధించాలని టీమిండియా మాజీ స్పిన్నర్ లక్ష్మణ్ శివరామకృష్ణన్ డిమాండ్ చేశాడు. ఈ సీజన్ మొత్తం ఆడకుండా చేయాలని బీసీసీఐని కోరాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌కు ముందు పంజాబ్ కింగ్స్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ షేర్ చేసిన ఓ వీడియో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ వీడియోలో తిలక్ వర్మను అర్ష్‌దీప్ సింగ్ కర్రోడా అని సంభోదించాడు. 'అరే ఓ కర్రోడా.. సన్‌స్క్రీన్ రాశావా?'అని అడిగాడు. అంతటితో ఆగకుండగా.. నమన్ ధీర్‌ను అందగాడని అభివర్ణించాడు. ఈ వీడియో నెట్టింట తీవ్ర దుమారం రేపింది. కొందరు ఈ వీడియోను సరదాగా తీసుకొన్న మరికొందరు మాత్రం జాతి వివక్ష వ్యాఖ్యలుగా పేర్కొంటూ అర్ష్‌దీప్ సింగ్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఎక్స్ వేదికగా స్పందించిన శివరామకృష్ణన్.. అర్ష్‌దీప్ సింగ్‌పై నిషేధం విధించాలని బీసీసీఐని డిమాండ్ చేశాడు. ఇలాంటి ఘటనలను డ్రెస్సింగ్ రూమ్ జోక్స్‌గా కొట్టిపారేస్తే ఇలాంటి సమస్యలు ఎక్కువ అవుతాయని అభిప్రాయపడ్డాడు.'తిలక్ వర్మ కెరీర్ ఆరంభంలో ఉంది. కాబట్టి ఈ జాతి వివక్ష వ్యాఖ్యలపై స్పందించడు. కానీ బీసీసీఐ.. ఈ వీడియో ప్రూఫ్‌తో అర్ష్‌దీప్ సింగ్‌పై చర్యలు తీసుకోవచ్చు. ఇది ఏ మాత్రం ఆట కాదు.. ఇదో వృత్తి. జాతి వివక్ష గురించి చెబితే నన్ను ఎవరూ నమ్మలేదు. ప్రతీ ఒక్కరు నన్ను తిట్టడంతో పాటు ట్రోల్ చేశారు. అర్ష్‌దీప్ సింగ్‌ను ఈ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లు ఆడకుండా నిషేధం విధించాలి. నేను మరోసారి ట్రోలింగ్ గురువుతానని తెలుసు. బీసీసీఐ చర్యలు తీసుకుంటుందంటే.. నా పట్ల జాతి వివక్ష వ్యాఖ్యలు చేసి వారి పేర్లు చెబుతాను. వారిపై బీసీసీఐ చర్యలు తీసుకుంటుందా? 'అని శివమరామకృష్ణ వరుస ట్వీట్స్ చేశాడు. ఈ ఘటన బీసీసీఐని ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెట్టింది. ఈ సీజన్ ప్రారంభానికి ముందే ఫ్రాంచైజీలకు ఆఫ్ ఫీల్డ్‌లో ఆటగాళ్ల ప్రవర్తనకు సంబంధించి ఏడు గైడ్‌లైన్స్‌ను బీసీసీఐ జారి చేసింది. ఈ క్రమంలో అర్ష్‌దీప్ సింగ్‌పై చర్యలు తీసుకుంటారా? లేక చూసి చూనట్లు వదిలేస్తారా? అనేది తీవ్ర చర్చనీయాంశమైంది.






## ధరల పెంపుపై ఆగ్రహం

హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదికగా జరగనున్న మే 22న సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లను తాజాగా విడుదల చేసింది సన్‌రైజర్స్ ఫ్రాంఛైజీ. అయితే ఈ సన్‌రైజర్స్, బెంగళూరు మ్యాచ్ టికెట్ల వ్యవహారం ప్రస్తుతం తీవ్ర దుమారం రేపుతోంది. విరాట్ కోహ్లీ, ప్యాట్ కమిన్స్ వంటి స్టార్ల పోరును చూడాలని ఆశపడ్డ అభిమానులకు ఇప్పుడు పెద్ద షాకే తగిలింది. మే 22న జరగనున్న ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ కోసం నేడు అనగా గురువారం సాయంత్రం 5 గంటలకు టికెట్ల విక్రయాలు ప్రారంభమయ్యాయి. బుకింగ్ ప్రారంభమైన నిమిషాల్లోనే సుమారు 6 లక్షల మంది ఆన్‌లైన్ క్యూలో చేరడం విశేషం. భారీ ట్రాఫిక్ కారణంగా సర్వర్లు మొరాయించడంతో గంటల తరబడి వేచి చూసినా చాలా మందికి టికెట్లు దక్కలేదు. కొద్దిసేపటికే 'సోల్డ్ ఔట్' బోర్డు కనిపించడంతో ఫ్యాన్స్ అవాక్కయ్యారు. ఈ మ్యాచ్‌కు ఉన్న క్రేజ్‌ను క్యాష్ చేసుకునేందుకు సన్‌రైజర్స్ హైదరాబాద్ ( ఫ్రాంచైజీ టికెట్ల ధరలను భారీగా పెంచేసింది. దీనిపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత మ్యాచ్‌ల్లో రూ.750 గా ఉన్న కనీస టికెట్ ధరను ఈసారి రూ.1,950కి పెంచారు. సామాన్య అభిమానులకు భారంగా మారేలా ఇతర గ్యాలరీల ధరలను కూడా భారీగా పెంచడంపై సోషల్ మీడియాలో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. టికెట్ల కేటాయింపులో పారదర్శకత లేదని, అంతర్గతంగా భారీగా అక్రమాలు జరుగుతున్నాయని క్రీడా ప్రేమికులు మండిపడుతున్నారు. అధికారిక వెబ్‌సైట్‌లో నిమిషాల్లోనే మాయమైన టికెట్లు, బయట బ్లాక్ మార్కెట్‌లో విపరీతమైన ధరలకు లభిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కావాలనే టికెట్లను హోల్డ్‌లో పెట్టి, కృత్రిమ డిమాండ్ సృష్టిస్తున్నారని అభిమానులు విమర్శిస్తున్నారు.

## బీసీసీఐ రూల్స్‌లో ఊహించని ట్విస్ట్!


ఐపీఎల్ 2026 సీజన్ క్లైమాక్స్‌కు చేరుకుంది. మే 24తో లీగ్ దశ మ్యాచ్‌లు ముగియనుండగా.. మే 26 నుంచి ప్లేఆఫ్స్ సమరం మొదలవుతుంది. అయితే ఈ కీలక మ్యాచ్‌లకు వర్షం ముప్పు పొంచి ఉండటంతో క్రికెట్ అభిమానుల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో ప్లేఆఫ్ మ్యాచ్‌లకు సంబంధించి బీసీసీఐ రూపొందించిన ప్రత్యేక నిబంధనల గురించి తెలుసుకుందాం. సాధారణంగా నాకౌట్ మ్యాచ్‌లన్నింటికీ రిజర్వ్ డే ఉంటుందని అందరూ భావిస్తారు. కానీ బీసీసీఐ నిబంధనల ప్రకారం క్వాలిఫయర్-1, ఎలిమినేటర్, క్వాలిఫయర్-2 మ్యాచ్‌లకు రిజర్వ్ డేలు లేవు. కేవలం ఫైనల్ మ్యాచ్‌కు మాత్రమే రిజర్వ్ డే కేటాయించబడింది. అంటే మొదటి మూడు నాకౌట్ మ్యాచ్‌లను ఏ రోజున నిర్ణయించారో అదే రోజున ఫలితాన్ని తేల్చాల్సి ఉంటుంది. వర్షం పడితే ఆటను పూర్తి చేయడానికి లీగ్ మ్యాచ్‌ల కంటే అదనంగా 120 నిమిషాల సమయం కేటాయిస్తారు. ఒకవేళ ప్లేఆఫ్ మ్యాచ్ జరిగే రోజున వర్షం కురిస్తే అంపైర్లు మొదట 20 ఓవర్ల పూర్తి మ్యాచ్ నిర్వహించడానికి ప్రయత్నిస్తారు. అది సాధ్యం కాకపోతే ఓవర్లను తగ్గిస్తూ వచ్చి కనీసం 5 ఓవర్ల చొప్పున మ్యాచ్ జరిగేలా చూస్తారు. ఒకవేళ 5 ఓవర్ల మ్యాచ్ కూడా జరగని పక్షంలో కనీసం ఫలితం కోసం సూపర్ ఓవర్ నిర్వహించే అవకాశం ఉందో లేదో పరిశీలిస్తారు. మైదానం పరిస్థితి సహకరిస్తే సూపర్ ఓవర్ ద్వారా విజేతను నిర్ణయిస్తారు. అదనపు సమయం తర్వాత కూడా వర్షం తగ్గకపోతే లేదా సూపర్ ఓవర్ కూడా నిర్వహించే అవకాశం లేకపోతే, బీసీసీఐ నిబంధనల ప్రకారం లీగ్ దశలో సాధించిన పాయింట్ల పట్టిక కీలకంగా మారుతుంది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న జట్టును విజేతగా ప్రకటిస్తారు. ఉదాహరణకు, క్వాలిఫైయర్-1లో మొదటి, రెండో స్థానాల్లోని జట్ల మధ్య మ్యాచ్ వర్షం వల్ల రద్దయితే, టేబుల్ టాపర్‌గా ఉన్న జట్టును నేరుగా ఫైనల్‌కు పంపిస్తారు. ఎలిమినేటర్ మ్యాచ్‌లో కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది.

## దేవదత్ పడిక్కల్, షెహనాజ్ గిల్ మధ్య ప్రేమాయణం

ఆర్సీబీ జట్టుకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కేవలం ఆటపరంగానే కాకుండా ఆర్సీబీ ప్లేయర్ల వ్యక్తిగత విషయాలపై కూడా నెటిజన్లు ఎప్పుడూ ఆసక్తి చూపిస్తుంటారు. తాజాగా ఆర్సీబీ స్టార్ ప్లేయర్ దేవదత్ పడిక్కల్, పంజాబీ చిత్ర పరిశ్రమలో పాపులర్ అయిన షెహనాజ్ గిల్ మధ్య ప్రేమాయణం నడుస్తోందంటూ సోషల్ మీడియాలో వార్తలు హల్చల్ చేస్తున్నాయి. గత కొంతకాలంగా షెహనాజ్ గిల్ తరచుగా ఆర్సీబీ మ్యాచ్‌లకు హాజరవుతూ స్టేడియంలో కనిపిస్తున్నారు. సాధారణంగా సినీ ప్రముఖులు మ్యాచ్ లకు రావడం సహజమే అయినా షెహనాజ్ గిల్ ప్రత్యేకంగా దేవదత్ పడిక్కల్‌ను ఉత్సాహపరుస్తూ అభిమానుల దృష్టిని ఆకర్షించింది. అంతేకాకుండా షెహనాజ్ గిల్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకు దేవదత్ పడిక్కల్ బ్యాటింగ్ స్టైల్ అంటే చాలా ఇష్టమని.. అతను ఆడుతుంటే చూడముచ్చటగా ఉంటుందని మనసులో మాట బయటపెట్టింది. అప్పటి నుంచే వీరిద్దరి మధ్య ఏదో ఉందనే ప్రచారం మొదలైంది. తాజాగా షెహనాజ్ గిల్ తన ఇన్‌స్టా ఖాతాలో చేసిన ఓ పోస్ట్ ఈ పుకార్లకు మరింత బలాన్ని చేకూర్చింది. "నా మనసు ఆర్సీబీలో ఉంది, నా జీవితం పంజాబ్‌లో ఉంది. పంజాబీలు తమ మనసుకు నచ్చిన చోట ప్రాణాలను సైతం ఇవ్వగలరు" అని ఆమె రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో ఆమె 'ఆర్సీబీ' అని స్పష్టంగా ప్రస్తావించడం, అందులోనూ తన మనసు అక్కడే ఉందని చెప్పడంతో నెటిజన్లు ఓ అంచనాకు వచ్చేశారు. దేవదత్ పడిక్కల్‌ను ఉద్దేశించే ఆమె ఈ కామెంట్స్ చేశారని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఈ డేటింగ్ వార్తలు గత కొన్ని రోజులుగా వైరల్ అవుతున్నప్పటికీ.. అటు దేవదత్ పడిక్కల్ కానీ, ఇటు షెహనాజ్ గిల్ కానీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. మౌనం అర్ధాంగీకారం అని కొందరు అంటుంటే, కేవలం స్నేహం వల్లే షెహనాజ్ అలా రాసి ఉంటుందని మరికొందరు వాదిస్తున్నారు. ఏది ఏమైనా, వీరిద్దరి మధ్య ఏదో నడుస్తోందన్న వార్త మాత్రం ప్రస్తుతం క్రికెట్, సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## బుమ్రా సారథ్యంలో అరుదైన మైలురాయి!

ఐపీఎల్ 2026 సీజన్‌లో ఐదుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ ఒక విలక్షణమైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. గురువారం ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాస్ వేయడానికి రావడంతో ఈ అరుదైన ఘనత సాధ్యమైంది. రెగ్యులర్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా వెన్నునొప్పి కారణంగా ఈ మ్యాచ్‌కు దూరం కాగా, స్టాండ్-ఇన్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వ్యక్తిగత కారణాల వల్ల అందుబాటులో లేడు. దీనితో బుమ్రా తన ఐపీఎల్ కెరీర్‌లో తొలిసారి నాయకత్వ బాధ్యతలు చేపట్టాడు. ఒకే సీజన్‌లో ముగ్గురు వేర్వేరు భారతీయ ఆటగాళ్లు (హార్దిక్, సూర్య, బుమ్రా) కెప్టెన్లుగా వ్యవహరించడం ఐపీఎల్ చరిత్రలోనే ఇదే మొదటిసారి. ఐపీఎల్ చరిత్రలో ఒకే సీజన్‌లో ముగ్గురు కెప్టెన్లను మార్చిన ఐదో జట్టుగా ముంబై నిలిచింది. గతంలో 2008లో ముంబై తరపున హర్భజన్ సింగ్, షాన్ పొల్లాక్, సచిన్ టెండూల్కర్ కెప్టెన్లుగా ఉండగా, ఆ తర్వాత పుణే వారియర్స్ ఇండియా (2013), సన్ రైజర్స్ హైదరాబాద్ (2021), పంజాబ్ కింగ్స్ (2024) ఈ జాబితాలో చేరాయి. అయితే పైన పేర్కొన్న జట్లన్నీ భారతీయులు ఇంకా విదేశీ ఆటగాళ్ల కలయికతో కెప్టెన్లను మార్చగా, ముంబై ఇండియన్స్ మాత్రం ఈసారి ముగ్గురు భారతీయులకే ఆ బాధ్యతలు అప్పగించి సరికొత్త ట్రెండ్ సెట్ చేసింది. వరుస గాయాలు, సీనియర్ల గైర్హాజరీ వల్ల ఈ పరిస్థితి తలెత్తినప్పటికీ, ఇది ముంబై టీమ్ లో ఉన్న లీడర్‌షిప్ డెప్త్‌ను తెలియజేస్తోంది. జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్సీ అరంగేట్రం కోసం చాలా కాలం వేచి చూడాల్సి వచ్చింది. ఏకంగా 156 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన తర్వాత ఆయనకు కెప్టెన్ అయ్యే అవకాశం దక్కింది. లీగ్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన తర్వాత కెప్టెన్సీ బాధ్యతలు



తీసుకున్న రెండో ఆటగాడిగా బుమ్రా నిలిచాడు. ఈ లిస్టులో రవీంద్ర జడేజా 200 మ్యాచ్‌లతో టాప్ లో ఉండగా, ఇప్పుడు బుమ్రా మనీష్ పాండే (153), అక్షర్ పటేల్ (148), కీరన్ పొలార్డ్ (137) వంటి దిగ్గజాలను వెనక్కి నెట్టాడు. టాస్ సమయంలో బుమ్రా ఒక చమత్కారమైన కామెంట్ కూడా చేశాడు. ముంబైకి కెప్టెన్ కాకముందే టీమిండియా టెస్ట్ టీమ్ కు కెప్టెన్ అవుతానని ఎప్పుడూ అనుకోలేదని నవ్వుతూ చెప్పిన మాటలు సోషల్ మీడియాలో హైలైట్ అవుతున్నాయి. ఈ 2026 సీజన్ ముంబై ఇండియన్స్ జట్టుకు అస్సలు కలిసి రావడం లేదు. వరుస ఓటములతో పాటు నాయకత్వ మార్పులు జట్టును ఇబ్బంది పెడుతున్నాయి. టీమ్ లోని కోర్ గ్రూప్ అలాగే ఉన్నా, కెప్టెన్సీలో స్థిరత్వం లేకపోవడం వల్ల మైదానంలో ప్లానింగ్ కష్టంగా మారుతోంది. అయితే ఈ క్లిష్ట పరిస్థితుల్లో కూడా బుమ్రా కెప్టెన్‌గా రావడంతో అభిమానుల్లో కొత్త ఆశలు చిగురించాయి. ప్రధాన కోచ్ మాహేల జయవర్ధనే పర్యవేక్షణలో ఉన్న ఈ టీమ్, కనీసం మిగిలిన మ్యాచ్‌ల్లో గెలిచి తమ గౌరవాన్ని కాపాడుకోవాలని చూస్తోంది. ప్లేఆఫ్స్ రేసులో నుంచి ఔట్ అయినప్పటికీ, బుమ్రా లాంటి అగ్రెసివ్ బౌలర్ నాయకత్వంలో ముంబై కొత్త ఉత్సాహంతో ఆడుతుందనే అంచనాలు ఉన్నాయి.

# విశ్వజి



## ఈ విత్తనాలు తీసుకుంటే బరువు ఇట్టే తగ్గుతారు..

చాలామంది బరువు తగ్గాలని కోరుకుంటారు. దీనికోసం ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ విఫలం అవుతుంటారు. ఒకవేళ మీరు బరువు తగ్గాలనుకుంటే కొన్ని విత్తనాలను ఆహారంలో చేర్చుకుంటే సరిపోతుంది. ఇవి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ఇప్పుడు బరువు తగ్గడంలో సహాయపడే కొన్ని విత్తనాల గురించి తెలుసుకుందాం.చియా గింజలు సైజులో చిన్నగా ఉన్నా కానీ దాన్ని తీసుకోవడం వల్ల ఎన్నో లాభాలు ఉంటాయి. ఈ గింజల్లో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆహారాన్ని తక్కువ తీసుకోవడానికి ఉపయోగపడతాయి. అవిసె గింజలు కొవ్వును కరిగించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఇందులో లిగ్నాన్లు, ఫైబర్ నిండి ఉంటాయి. దీంతో ఇవి జీర్ణక్రియను నెమ్మదిస్తాయి. వీటి వినియోగం ఆకలిని కూడా తగ్గిస్తాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మంచివి. సోంపు గింజలును మౌత్ ఫ్రెషర్ గా ఉపయోగిస్తాము. కానీ వీటిని తీసుకుంటే అనేక లాభాలు ఉంటాయి. సోంపు గింజలు జీర్ణక్రియ, ఆకలిని కూడా అణిచివేయడంలో సహాయపడతాయి. అంతేకాకుండా ఇవి జీవక్రియను పెంచుతాయి. బరువు తగ్గడానికి కూడా ఎంతో సహాయపడతాయి. గుమ్మడికాయ గింజల్లో ప్రోటీన్, మెగ్నీషియం, ఐరన్ అధికంగా నిండి ఉంటాయి. ఇవి శరీర కొవ్వును బాగా కరిగించడానికి ఉపయోగపడతాయి. నువ్వులు శతాబ్దాలుగా ఆయుర్వేదంలో ఉపయోగిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో ఉండే ఫైబర్, ప్రోటీన్ బరువు తగ్గడానికి ఎంతో ఉపయోగపడతాయి. వీటి వినియోగం ఇట్టే కొవ్వును కరిగిస్తాయి.

## నేరేడు పండ్లు తింటున్నారా..?



మన ఆరోగ్యం మనం తీసుకునే ఆహారంపై ఆధారపడి ఉంటుంది. తాజా కూరగాయలు, పండ్లు తీసుకుంటే మన శరీరానికి కావాల్సినంత బలం వస్తుంది. ఎంతో ఆరోగ్యంగా కూడా ఉంటాము. అయితే, పండ్లలో భాగంగా మనం నేరేడు పండు తినే ఉంటాము. నేరేడు పండ్లలో అనేక పోషకాలు నిండి ఉంటాయి. ఇందులో ఉండే కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, సోడియం, విటమిన్ సి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఎంతో సహాయపడతాయి. అయితే ఇప్పుడు నేరేడు పండ్లు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. నేరేడు పండ్లలో గ్లూకోజ్, ఫ్రక్టోజ్ పుష్కలంగా ఉంటాయి. దీని కారణంగా ఈ పండ్లను తినడం వల్ల అజీర్ణం, కడుపునొప్పి వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. ఈ పండ్లు రోగ నిరోధక శక్తిని కూడా పెంచుతాయి. ఇందులో ఉండే పొటాషియం, ఐరన్, కాల్షియం రక్తహీనతను నివారిస్తుంది. నేరడు పండ్లలో విటమిన్ ఏ, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. దీంతో ఇవి కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతూ, చర్మాని అనేక సమస్యల నుండి కాపాడుతుంది. జాగ్రత్తలు.. నేరేడు పండ్లను ఎప్పుడు ఖాళీ కడుపుతో తినకూడదు. కారణం.. ఇది వాతకారిగా పనిచేస్తుంది. అంతేకాకుండా ఖాళీ కడుపుతో ఈ పండ్లను తీసుకుంటే గ్యాస్ సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. ఈ పండును సరైన సమయంలో అంటే మధ్యాహ్నం భోజనం తర్వాత తీసుకోవచ్చు.

## గర్భిణీలు కొబ్బరి నీరు తాగితే ఏమౌతుందో తెలుసా..?



గర్భం దాల్చిన తర్వాత స్త్రీ శరీరంలో జరిగే మార్పులు, వాటికి అనుగుణంగా వచ్చే చిన్ని చిన్ని ఇబ్బందులను అధిగమించడానికి పోషకాలతో కూడిన ఆహారం, ద్రవాలు చాలా ముఖ్యం. ఇలాంటి సమయంలో ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన ద్రవాలలో ఒకటి – కొబ్బరి నీరు. కేవలం దాహాన్ని తీర్చడమే కాదు, ఇది గర్భధారణ సమయంలో తల్లికి, పెరుగుతున్న శిశువుకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది.

రోజూ కొబ్బరి నీరు తాగవచ్చా?

గర్భధారణ సమయంలో రోజూ కొబ్బరి నీరు తాగడం చాలా సురక్షితమైనది, ఆరోగ్యకరమైనది కూడా. పోషకాహార నిపుణులు, వైద్యులు కూడా దీనిని సిఫార్సు చేస్తుంటారు. అయితే, మితంగా తీసుకోవడం ఎల్లప్పుడూ మంచిది.

కొబ్బరి నీటి వల్ల కలిగే ప్రయోజనాలు:


గర్భధారణ సమయంలో డీహైడ్రేషన్ సాధారణం. కొబ్బరి నీరు ఎలక్ట్రోలైట్స్ (పొటాషియం, సోడియం, కాల్షియం, మెగ్నీషియం) పుష్కలంగా ఉండటం వల్ల శరీరానికి అవసరమైన ద్రవాలను అందించి, హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. ఇది ముఖ్యంగా ఉదయం అలసట (మార్నింగ్ సిక్‌నెస్) సమయంలో చాలా ఉపశమనాన్ని ఇస్తుంది. గర్భిణులలో సాధారణంగా కనిపించే వికారం, వాంతులు తగ్గించడానికి కొబ్బరి నీరు అద్భుతంగా పనిచేస్తుంది.దీనిలోని సున్నితమైన రుచి, సహజమైన చక్కెరలు జీర్ణవ్యవస్థను ప్రశాంతంగా ఉంచుతాయి. కొబ్బరి నీరు ఆమ్లత్వాన్ని తగ్గించి, గుండెల్లో మంట, అజీర్తి వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.లారిక్ యాసిడ్ వంటి యాంటీవైరల్, యాంటీబాక్టీరియల్ గుణాలు కొబ్బరి నీటిలో ఉంటాయి, ఇవి తల్లి, బిడ్డ ఇద్దరికీ రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. కొబ్బరి నీటిలోని సహజ చక్కెరలు, విటమిన్లు గర్భిణులకు అవసరమైన శక్తిని అందించి, అలసటను తగ్గిస్తాయి. కొబ్బరి నీటిలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరిచి, గర్భధారణ సమయంలో సాధారణంగా వచ్చే మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది.ఇది మూత్రపిండాల పనితీరును మెరుగుపరచి, మూత్రనాళ ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుంది. ముఖ్య సూచనలు : స్వచ్ఛమైన కొబ్బరి నీటిని తాగడానికి ప్రయత్నించండి.కొబ్బరి నీటిని త్రాగడానికి ముందు మీ వైద్యుడిని సంప్రదించడం ఎల్లప్పుడూ మంచిది, ముఖ్యంగా మీకు ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే. ఒకేసారి అతిగా కాకుండా, మితమైన పరిమాణంలో తీసుకోవడం ఉత్తమం.



## భోజనం తర్వాత వాకింగ్ చేయాలా? వద్దా?

వాకింగ్ ఆరోగ్యానికి ఎంతో మంచిది. బరువు తగ్గాలనుకునే వారికి వాకింగ్ సులభమైన మార్గం. అయితే, వాకింగ్ ఎప్పుడు చేయాలనే విషయంపై అవగాహన ఉండాలి. కొందరు ఉదయాన్నే వాకింగ్ చేస్తే. మరి కొందరు సాయంత్రం వాకింగ్ చేస్తారు. అయితే సాధారణంగా తిన్న తర్వాత వాకింగ్ చేయాలా వద్దా అనే అంశంపై వివిధ అభిప్రాయాలు వినే విని ఉంటారు. అయితే కొందరు భోజనం తర్వాత వాకింగ్ చేస్తే మంచిదని భావిస్తారు. మరికొందరు భోజనం తర్వాత వాకింగ్ చేయడం మంచిది కాదని నమ్ముతారు. ఈ క్రమంలో పలువురు వైద్యులు భోజనం తర్వాత వాకింగ్ చేయాలా వద్దా అని వివరించారు. వైద్యులు చెప్పిన ప్రకారం.. భోజనం తర్వాత దాదాపు 10 నుండి 15 నిమిషాలు పాటు అవసరమని చెప్పారు. భోజనం తర్వాత వాకింగ్ చేస్తే జీర్ణ వ్యవస్థ సరిగ్గా పనిచేస్తుంది. అంతేకాకుండా షుగర్ మెటబాలిజంలో ఎంతో సహాయపడుతుంది. తిన్న తర్వాత వాకింగ్ చేస్తే షుగర్ లెవెల్స్ పెరిగే అవకాశం తగ్గుతుంది. అయితే భోజనం తర్వాత వాకింగ్ సరైన రీతిలో చేయాలి. వాకింగ్ భోజనం చేసిన తర్వాత తేలికగా, ఇంట్లో చేసే విధంగా ఉండాలి.

# ఏడువేల అడుగులేస్తే..



ఆనందంగా జీవించాలంటే ఆరోగ్యంగా ఉండాలి. ఆరోగ్యంగా జీవించాలంటే? రోజూ నడవాలని చెబుతున్నారు నిపుణులు. నడకతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిసిందే. కానీ, ఒళ్లు రోగాలపుట్టగా మారిన తర్వాత ఎంత నడిస్తే ఏం ప్రయోజనం! అందుకే, ఆరోగ్యంగా ఉన్నప్పుడే నడకను జీవితంలో భాగం చేయాలని చెబుతున్నారు వైద్యులు. ప్రతి రోజూ ఏడువేల అడుగుల చొప్పున నడిస్తే.. ఆరోగ్యం మీ వెన్నంటి ఉంటుందని అంటున్నారు. నిత్యం ఏడువేల అడుగులు వేస్తూ, సరైన ఆహారం తీసుకుంటూ, సరిపడా విశ్రాంతి తీసుకుంటూ ఉంటే రెండు నెలల్లో శరీరం దృఢంగా తయారవుతుందట. ఇలా చేయడం వల్ల కార్డియోవాస్కులార్ సమస్యలు రాకుండా ఉంటాయట. బరువు నియంత్రణలో ఉంటుంది. మానసిక ప్రశాంతత పెరుగుతుంది. ఎనర్జీ లెవెల్స్ కూడా పెరుగుతాయని ఫిట్‌నెస్ నిపుణులు చెబుతున్నారు. రోజూ నడవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ శాతం తగ్గుతుంది. అలాగే రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. కీళ్లు, కండరాలు బలపడతాయి. మరింత మెరుగైన ప్రయోజనాలు పొందాలంటే ఏడువేల అడుగుల ప్రయాణాన్ని పది వేలకు పెంచుకోవచ్చని సూచిస్తున్నారు. సాధారణంగా అయిదు వేల అడుగుల నడకను శరీరక శ్రమ లేని (సెడంటరీ లైఫ్) జీవనంగానే గుర్తిస్తారు. అంతకంటే ఎక్కువ నడవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నడక వల్ల కలిగే అన్ని రకాల ప్రయోజనాలు పొందాలంటే కనీసం ఏడు వేల అడుగులు, ఓపిక చేసుకొని పదివేల అడుగుల దూరం నడవాల్సిందే! ఇంకెందుకు ఆలస్యం ముందడుగు వేయండి!


# మార్కెట్

## కీలక ఖనిజాన్వేషణలో సింగరేణి

హైదరాబాద్ జూన్ 12 (నమస్తేతెలంగాణ): సింగరేణి తాజాగా కీలక ఖనిజాల అన్వేషణ, పరిశోధన రంగాల్లో తొలి అడుగు వేసింది. ఈ దిశగా సీఎస్ఐఆర్(కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసర్చ్), ఐఎంఎంటీ (ఇనిస్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నది. గురువారం ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో నీతి ఆయోగ్ సభ్యుడు, డీఆర్డీవో రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ వీకే సారస్వత్ సమక్షంలో సింగరేణి జీఎం (ఎక్స్‌ప్లోరేషన్) బీ శ్రీనివాస్, జీఎం(బీడీ అండ్ఎస్పీ) రామదాసు, సీఎస్ఐఆర్, ఐఎంఎంటీ చీఫ్ సైంటిస్ట్..హైడ్రో మెటలర్జీ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ కాళీ సంజయ్ అగ్రిమెంట్‌పై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సింగరేణి చైర్మన్ బలరాం మాట్లాడుతూ%౦% వ్యాపార విస్తరణలో భాగంగా ప్రభుత్వాల సూచనల మేరకు కీలక ఖనిజాల అన్వేషణలోకి అడుగు పెట్టామన్నారు. ఈ రంగంలో సీఎస్ఐఆర్-ఐఎంఎంటీలు సాంకేతిక సహకారం అందిస్తాయని వెల్లడించారు. సింగరేణి ఓపెన్ కాస్టుల్లో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయిందని తెలిపారు. అలాగే ఎన్టీపీసీ నుంచి విద్యుత్ ఉత్పత్తి సమయంలో విడుదలయ్యే ఫ్లైయాష్‌లోనూ ఈ మూలకాలను కనుగొన్నారన్నారు. మణుగూరు సమీపంలోని దుర్గంగుట్ట బ్లాక్‌లో సగటున 266.21 పీపీఎం స్థాయిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు జీఎస్ఐ నిర్ధారించిందని, మొత్తంగా సింగరేణి గనుల్లో లాంథనం, సీరియం లాంటి ఆరు రకాల రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, ఇట్రిడియం, స్కాండియం, డిస్ప్రోజియం లాంటి హెవీ రేర్ ఎర్త్ మూలకాల ఉనికిని గుర్తించామన్నారు.

## కుప్పకూలిన విమాన షేర్లు..
# ఎయిర్ ఇండియా ప్రమాదంతో నష్టాలు





స్టాక్ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి

భారీగా పడిపోయిన ఇండిగో షేర్ విలువ

బోయింగ్ షేర్లూ ఢమాల్

ముంబై, జూన్ 12: గుజరాత్‌లో జరిగిన ఎయిర్ ఇండియా ఘోర విమాన ప్రమాదం.. దేశీయ స్టాక్ మార్కెట్లనూ ప్రభావితం చేసింది. అహ్మదాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గురువారం మధ్యాహ్నం లండన్‌కు బయలుదేరిన ఫ్లైట్.. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలింది. ఈ నేపథ్యంలో అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)ల్లో నమోదైన ఆయా విమానయాన రంగ కంపెనీల షేర్లు పెద్ద ఎత్తునే అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. మదుపరులు భారీగా పెట్టుబడుల ఉపసంహరణకు దిగారు. ఇండిగోకు గట్టి దెబ్బ దేశీయ విమానయాన రంగ దిగ్గజ సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ (ఇండిగో) షేర్ల విలువ భారీగా క్షీణించింది. ఈ ఒక్కరోజే ఎన్ఎస్ఈలో ఇండిగో స్టాక్ ధర రూ.187 పతనమైంది. ఇది కంపెనీ షేర్ విలువలో 3.3 2 శాతానికి సమానం. చివరకు రూ.5,444 వద్ద స్థిరపడింది. ప్రమాద ఘటనతో విమాన ప్రయాణ రక్షణపై ఏర్పడిన భయాలు ఎయిర్‌లైన్ స్టాక్స్‌ను ఒక్కసారిగా సెల్లింగ్ ప్రెషర్‌లోకి నెట్టాయని మార్కెట్ నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. అనుబంధ రంగాల్లోనూ.. విమానయాన అనుబంధ రంగాల కంపెనీల షేర్లూ నష్టాలకు గురయ్యాయి. యునిమెక్ ఏరోస్పేస్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్, భారత్ డైనమిక్స్, తనేజా ఏరోస్పేస్, టాల్ ఎంటర్‌ప్రైజెస్, ఎం టార్ టెక్నాలజీస్, ఆజాద్ ఇంజినీరింగ్ తదితర కం పెనీల షేర్ల విలువ 4.20 శాతం-1.34 శాతం వరకు పడిపోయింది. బోయింగ్ షేర్లు.. ప్రమాదానికి లోనైన ఎయిర్ ఇండియా విమా నం.. బోయింగ్ సంస్థది కావడంతో సహజంగానే ఆ కంపెనీ షేర్లు నష్టాల్లోకి జారుకున్నాయి. గురువారం అమెరికా స్టాక్ మార్కెట్ల ట్రేడింగ్‌లో ఒకానొక దశలో 8 శాతం వరకు పడిపోయాయి. ఆ తర్వాత కోలుకున్నా.. 5 శాతం నష్టాల్లోనే కదలాడుతున్నాయి. ఈ ప్రమాదంతో బోయింగ్ విమానాల అమ్మకాలు ప్రభావితం కావచ్చని, ప్రపంచ దేశాల నుంచి ఆర్డర్లు తగ్గిపోవచ్చన్న అంచనాలు ఈ అమెరికా కంపెనీ ఇన్వెస్టర్లను భయపెడుతున్నాయి.

సెన్సెక్స్ 823 పాయింట్లు డౌన్

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 823.16 పాయింట్లు దిగజారి 81,691.98 వద్ద ముగిసింది. ఇక ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ సైతం 253.20 పాయింట్లు లేదా 1.01 శాతం కోల్పోయి 24, 888.20 వద్ద స్థిరపడింది. దీంతో వరుస లాభాలకు బ్రేక్ పడ్డట్టైంది. అంతర్జాతీయ స్టాక్ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, మిడిల్‌ఈస్ట్ దేశాల్లో ఉద్రిక్తతల నడుమ ఉదయం ఆరంభం నుంచే సూచీలు నష్టాల్లో నడిచాయి. ఒక్కరోజే రూ.5.98 లక్షల కోట్లు ఔట్ స్టాక్ మార్కెట్ నష్టాలతో ఈ ఒక్కరోజే మదుపరుల సంపద లక్షల కోట్ల రూపాయల్లో ఆవిరైపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల షేర్ల విలువ రూ.5,98,759.27 కోట్లు హరించుకుపోయింది. దీంతో మదుపరుల సంపద రూ.4,49,58,383.92 కోట్లకు పరిమితమైంది. అంతర్జాతీయ మార్కెట్లు, వీక్లీ ఎఫ్అండ్‌వో గడువు ముగియడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసినట్టు చెప్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్

## జిల్లాలో అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

### మెరుపు దాడుల్లో భారీమొత్తంలో బియ్యం స్వాధీనం

అంబేద్కర్ కోనసీమ,మే15 : జిల్లాలో అక్రమ రేషన్ బియ్యం మాఫియాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. జిల్లాలోని అంబాజీపేట, పి.గన్నవరం ప్రాంతాల్లో పోలీసులు ఏకకాలంలో నిర్వహించిన మెరుపు దాడుల్లో భారీ మొత్తంలో అక్రమ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన జిల్లాలో మరోసారి రేషన్ మాఫియా కార్యకలాపాలపై చర్చకు దారితీసింది. పోలీసుల వివరాల ప్రకారం.. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు అంబాజీపేట, పి.గన్నవరం ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో బొలెరో వాహనాల్లో తరలిస్తున్న రెండు వాహనాలను పోలీసులు అడ్డుకుని తనిఖీ చేశారు. అంబాజీపేటలో పట్టుబడిన ఒక బొలెరో వాహనంలో 44 బస్తాల రేషన్ బియ్యం లభించింది. మొత్తం సుమారు 2,200 కిలోల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ బియ్యం మలికిపురం, రాజోలు ప్రాంతాల నుంచి ఆలమూరు వైపు తరలిస్తున్న సమయంలో పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. ఇక రెండు వాహనాల్లో కలిపి మొత్తం 50 కిలోల చొప్పున 79 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ వ్యవహారంలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు పి.గన్నవరం సీఐ భీమరాజు తెలిపారు. ప్రభుత్వం పేదల కోసం సరఫరా చేసే రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించి లాభాలు ఆర్జిస్తున్న మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. జిల్లాలో ఇటువంటి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు. ఈ ఘటనతో కోనసీమ జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం మరోసారి వెలుగులోకి వచ్చింది.

## బాబాయే కీచకుడయ్యాడు

### ఇంటికి చ్చిన బాలికపై పలుమార్లు అత్యాచారం

### కేసు నమోదు చేసిన పోలీసులు..నిందితుడి కోసం గాలింపు

తిరుపతి,మే15 : కాపాడాల్సిన బాబాయే కీచకుడయ్యాడు. కన్న బిడ్డలా చూసుకోవాల్సిన బాలికపై కామంతో కన్నేశాడు. పర్సనల్ ఫోటోలను అడ్డుపెట్టుకుని.. సోషల్ మీడియాలో షేర్ చేస్తానంటూ బ్లాక్‌మెయిల్ చేసి దారుణానికి ఒడిగట్టాడు. తిరుపతిలో జరిగిన ఈ ఘోరం బాధితురాలి తల్లి ఫిర్యాదుతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్‌లోని జగద్గిరిగుట్ట పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. కేసును తిరుపతి ఈస్ట్ పీఎస్‌కు బదిలీ చేశారు. నిందితుడు రామమూర్తిపై అత్యాచారంతో పాటు పోక్సో చట్టం కింద పోలీసులు వేట మొదలు పెట్టారు. సెలవులకని తన ఇంటికి వచ్చిన కూతురు వరుస అయ్యే బాలికపై కన్నేసి కామాంధుడిలా ప్రవర్తించాడు. హైదరాబాద్ కుత్బుల్లాపూర్ పరిధిలోని ప్రాంతానికి చెందిన 16 ఏళ్ల బాలిక ఇంటర్ చదువుతోంది. ఏప్రిల్ నెలలో వేసవి సెలవుల కోసం తిరుపతిలోని తన చిన్నమ్మ ఇంటికి వెళ్ళింది. అక్కడ పిన్ని భర్త రామమూర్తి బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించడం మొదలుపెట్టాడు. ఆమె ఫోన్లో ఉన్న కొన్ని వ్యక్తిగత ఫోటోలను చూసిన నిందితుడు.. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించాడు. ఈ ఫోటోలను అడ్డుపెట్టుకుని భయపెడుతూ బాధితురాలిపై రామమూర్తి పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డాడు. ఇంటికి వెళ్ళిపోయినా ఫోటోలతో బ్లాక్‌మెయిల్ చేయడం మానలేదు. పరీక్షలు రాసేందుకు హైదరాబాద్ వచ్చిన బాలిక మానసికంగా కృంగిపోవడాన్ని గమనించిన తల్లి.. నిలదీయగా అసలు విషయం బయటపడింది. బాబాయే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని తెలిసి తల్లి షాక్ తిన్నది. వెంటనే జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు ఘటనా స్థలం తిరుపతి కావడంతో 'జీరో ఎఫ్ఐఆర్' నమోదు చేశారు. అనంతరం కేసును తిరుపతి ఈస్ట్ పీఎస్‌కు బదిలీ చేశారు. తిరుపతి పోలీసులు నిందితుడు రామమూర్తిపై కఠిన సెక్షన్లు నమోదు చేశారు. బాధితురాలి శరీరంపై గాయాలు ఉండటంతో ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉండగా.. పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు.

## ప్రశాంతి నిలయం దర్శించుకున్న లోకేశ్

పుట్టపర్తి,మే15 : శ్రీ సత్యసాయి జిల్లాలో మంత్రి నారా లోకేశ్ రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయాన్ని మంత్రి సందర్శించారు. ప్రశాంతి నిలయంలో లోకేశ్‌కు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం సాయి కుల్వంత్ మందిరంలోని శ్రీ భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, టీడీపీ స్టేట్ మీడియా కోఆర్డినేట్ రాష్ట్ర కార్యదర్శి బి.వి రాముడు తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తిలో అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్ క్రాఫ్ట్(ఏఎంసీఏ) తయారీ కేంద్రానికి శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొననున్నారు. ఏఎంసీఏ ఇంటిగ్రేషన్, ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్, ఏరోనాటికల్ డెవలప్ మెంట్ ఏజెన్సీ, ఇతర రక్షణ రంగ ప్రాజెక్టులకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి శంకుస్థాపన చేయనున్నారు. రూ.15,803 కోట్లతో ఏఎమ్‌సీఏ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగనుంది. దీంతో 7,500 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నారు.

## ఆగివున్న లారీని ఢీకొన్న కారు

### ప్రమాదంలో ఇద్దరు మహిళల దుర్మరణం

చిత్తూరు,మే15 : జిల్లాలోని పూతలపట్టు మండలం పి.కొత్తకోట రైల్వే బ్రిడ్జి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలుకోల్పోయారు. ఆగి ఉన్న లారీని ఓ కారు బలంగా ఢీకొట్టింది. ప్రమాద సమయంలో కారులో ఎనిమిది మంది ప్రయాణిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. మిగిలిన వారు గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని గాయపడిన వారిని చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన వారు తెలంగాణకు చెందిన వారుగా సమాచారం. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆటుపోట్లు తట్టుకుంటేనే పార్టీని నడపగలం

**ఒంటరి పోరాటం చేసి దెబ్బతిన్న విషయం మరవద్దు**

**పార్టీ శ్రేణులతో జనసేనాని పవన్ కళ్యాణ్**

**పార్టీ సభ్యత్వం అంటే జనసేన ఆశయాలకు అద్దం**

**ఈ ఏడాది పార్టీ 25 లక్షల సభ్యత్వాల లక్ష్యం**

**పార్టీ కార్యకర్తల స్వేదం మరచిపోలేనిది**

**పార్టీ పిఎంసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్**



అమరావతి,మే15 : ఎన్నో ఆటుపోట్లు తట్టుకుంటేనే పార్టీని నడపగలమని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. పక్క రాష్ట్రంలో ఒకరు పార్టీ పెట్టి సీఎం అయ్యారని, తాను కూడా అలా వెళ్తే బాగుండేదని అనేక మంది సలహాలు ఇస్తున్నారని.. కానీ ఏపీలో పరిస్థితులు వేరనే విషయాన్ని వాళ్లు తెలుసుకోవాలని వ్యాఖ్యానించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో 'జనసేన ఉద్యమ ఆత్మీయ సమావేశం' నిర్వహించారు. ఈ సమావేశానికి పవన్ హాజరై మాట్లాడారు. ఒంటరిగా వెళ్లి దెబ్బతిన్నాం.. నేనూ రెండు చోట్లా ఓడిపోయా. జనసేన పార్టీకి మూలస్తంభం కార్యకర్తలే. కుటుంబం నడిపే పార్టీగా ఉండకూడదని కోరుకుంటున్నానని పవన్ అన్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమిళనాడు సీఎం విజయ్‌తో పోల్చి తనను వైసీపీ నేతలు విమర్శలు చేయడంపై పవన్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. దశాబ్దం కాలం పాటు నలిగిపోయి, ఫ్యాక్షన్ రాజకీయాలు తట్టుకుని ఇక్కడి వరకు వచ్చామని వ్యాఖ్యానించారు. ఈ మధ్యన పక్క రాష్ట్రంలో ఒక వ్యక్తి పార్టీ పెట్టి సీఎం అవగానే తనతో పోలిక పెట్టారని తెలిపారు. ఊర్లో పెళ్లికి ఏదో హడావుడి అన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మన ఊర్లో పెళ్లి జరుగుతుంటే. చిన్నపిల్లలు పరుగులు పెడుతుంటారని.. అలా ఉంది వారి ప్రచారమని ఎద్దేవా చేశారు. ఏపీలో ఉన్న రాజకీయ పరిస్థితులు వేరని.. అక్కడి పరిస్థితులు వేరని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. 2019లో తాను పోటీ చేస్తే రెండు చోట్లా ఓడించారని.. దీంతో తనతో ఉన్న నాయకులు వెళ్లిపోయారని ప్రస్తావించారు. పొంతన లేని పోలికలు పెట్టి.. ప్రచారం చేయడం మానుకోవాలని వైసీపీ నేతలకు హితవు పలికారు. కమ్యూనిస్టులు పార్టీ పెట్టి ఎన్నో దెబ్బలు తిని నిలబడ్డారని ప్రస్తావించారు. అదేవిధంగా ఒక రాజకీయ పార్టీ నడపడం అంటే అంత ఈజీ కాదని తెలిపారు. 2007 నుంచి 2018 వరకు దశాబ్దం పాటు తాను ఇబ్బంది పడ్డానని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. దెబ్బతినకుండా ఏదీ రాదని.. 2024కి అధికారంలో భాగస్వామ్యం అయ్యామని తెలిపారు. ఈరోజున అందరూ తనను వదిలేసినా.. తాను పార్టీని ముందుకు తీసుకెళ్తున్నానని స్పష్టం చేశారు. కార్యకర్తల నుంచి బలమైన నాయకత్వం తనకు రావాలని కోరుతున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కేవలం ఒక సంఖ్య కాదని, అది పార్టీ విలువలను, అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఒక గొప్ప యజ్ఞమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అమరావతిలో జరిగిన పార్టీ కార్యక్రమంలో ఆయన పాల్గొని, జనసైనికులను ఉద్దేశించి ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు కార్యకర్తలు పడుతున్న కష్టాన్ని, పార్టీ ఇస్తున్న భరోసాను ఆయన వివరించారు. పార్టీ సభ్యత్వ నమోదుపై నాదెండ్ల మనోహర్ కీలక గణాంకాలను వెల్లడించారు. 2024 ఎన్నికల తర్వాత జనసైనికులు ఎంతో బలంగా నిలబడి 12 లక్షల 12 వేల సభ్యత్వాలు చేశారని గుర్తు చేశారు. ఈ ఏడాది పార్టీ 25 లక్షల సభ్యత్వాలను లక్ష్యంగా పెట్టుకోగా, క్షేత్రస్థాయిలో జనసైనికుల కృషి వల్ల ఇప్పటికే 21 లక్షల 50 వేల సభ్యత్వాలు పూర్తి కావడం విశేషమని ఆయన కొనియాడారు. ఏటా సభ్యత్వాల సంఖ్య గణనీయంగా పెరుగుతుండటం పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణకు నిదర్శనమని చెప్పారు. కష్టకాలంలో పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు జనసేన ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మనోహర్ భరోసా ఇచ్చారు. 2020లో సభ్యత్వ నమోదు ప్రారంభించినప్పటి నుండి దురదృష్టవశాత్తూ 1,034 మంది జనసైనికులు ప్రాణాలు కోల్పోయారు. పార్టీ సభ్యత్వం ఉండి మరణించిన వారందరికీ కలిపి ఇప్పటి వరకు రూ. 46 కోట్ల 35 లక్షలను చెక్కుల రూపంలో వారి కుటుంబాలకు అందజేశాం అని ఆయన వివరించారు. రాజకీయాల్లో కష్టాలు, సమస్యలు సహజమని, కానీ జనసేన ఎప్పుడూ తన సిద్ధాంతాలకు కట్టుబడే ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. పార్టీలో వర్గాలు లేదా భిన్న నాయకత్వాలు ఉన్నాయని వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. జనసేనలో ఎలాంటి వర్గాలు లేవు. మనందరికీ ఉన్నది పవన్ కళ్యాణ్ నాయకత్వం ఒక్కటే. నిజాలు తెలుసుకోకుండా ఎవరూ తొందరపడి మాట్లాడవద్దని సూచించారు. పార్టీ కోసం వీరమహిళలు, జనసైనికులు ఎంతో ధైర్యంగా నిలబడ్డారని, వారి కష్టానికి తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను జనసైనికులు ఒక అవకాశంగా తీసుకోవాలని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం మన ముందు ఉందని, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడమే మన లక్ష్యం కావాలని కోరారు. ఏ రోజూ స్వార్థం కోసం పని చేయని జనసైనికుల కృషితో పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## అలజడులు సృష్టిస్తున్న వైసిపి అల్లరిమూకలు

### చిల్లర విషయలతో ఆందోళనలతో అరాచకం

### నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఘాటు విమర్శలు

కర్నూలు,మే15 : వైసీపీ నేతలపై నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కర్నూలులో వైసీపీ నేతల ఆందోళనలపై స్పందించారు. రౌడీ మూకల గురించి మాట్లాడాల్సిన అవసరం లేకపోయినా ప్రజాప్రతినిధిగా మాట్లాడుతున్నట్లు తెలిపారు. వైసీపీ నాయకులు చిల్లర ఇష్యూలను పట్టుకొని అల్లరి మూకలతో అలజడులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కర్నూలులో గురువారం జరిగిన వైసీపీ ఆందోళనలో సగం మందికి పైగా గంజాయి బ్యాచ్, క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ కలిగిన వారే పాల్గొన్నారని తెలిపారు. ఎస్వీ మోహన్ రెడ్డి స్క్రాప్ మనుషులతో మాట్లాడిస్తున్నారని మండిపడ్డారు. బాలు అనే వ్యక్తి అమ్మాయిలను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు దోచుకున్నాడని తెలిపారు. పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే వైసీపీ నాయకులు ఇలాంటి వారి కోసం ఆందోళనలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన మంత్రిపై ఏవేవో మాట్లాడుతున్నారని బైరెడ్డి శబరి ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు వ్యాపారాలు చేసి కష్టపడి సంపాదించడం తప్పా అని ప్రశ్నించారు. తండ్రి పేరు చెప్పుకొని రాజకీయాల్లోకి వచ్చారని వైసీపీ నేత అంటున్నారని.. జగన్ తండ్రి పేరు చెప్పి రాజకీయాల్లోకి రాలేదా అని ప్రశ్నించారు. గంజాయి బ్యాచ్‌పై నిఘా పెడతామని స్పష్టం చేశారు. ముచ్చుమర్రిలో మైనర్ బాలికను అత్యాచారం చేసి చంపిన వాళ్లు వైసీపీ కార్యకర్తలే అంటూ ఆరోపించారు. బాలికను చంపిన వారిని వైసీపీ నేతలు పరామర్శించి.. తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా తాను శవ రాజకీయం చేయలేదన్నారు. బాలిక శవం కోసం 5 రోజులు గాలించామని.. అప్పుడు వైసీపీ నేతలంతా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. వైసీపీ నేతలు కాదు...రాక్షసులంటూ విరుచుకుపడ్డారు. రాయలసీమ అభివృద్ధిపై బహిరంగ చర్చకు వైసీపీ నేతలు సిద్ధమా.. తాను సిద్ధం అంటూ ఎంపీ సవాల్ విసిరారు. 'అమ్మాయిలను బ్లాక్ మెయిల్ చేసి వీడియోలు తీసి బెదిరిస్తుంటే పోలీసులు స్పందించడం తప్పా. పోలీసులను లాక్కొచ్చి పనిష్మెంట్ ఇస్తారట.. పోలీసులు అంటే ఏమనుకుంటున్నారు. టీడీపీ ఎవరినీ వదలదు.. మేము తప్పుచేసినా యాక్షన్ తీసుకుంటారు. భూకబ్జాలు చేశారంటున్న వాళ్లు ఆధారాలతో ఎందుకు ముందుకు రాలేదు' అని ఎంపీ బైరెడ్డి శబరి ప్రశ్నించారు.

## పొదుపు చర్యల్లో టిడిపి మరో అడుగు

### మహానాడును వర్చువల్‌గా నిర్వహించాలని నిర్ణయం

### నెల్లూరు వేదికగా నిర్వహించాలనుకున్న మహానాడు రద్దు

### మంగళగిరి పార్టీ కార్యాలయంలో మహానాడు ఏర్పాట్లు

### వర్చువల్గా జిల్లా పార్టీ కార్యాలయాలద్వారా ప్రసారం

అమరావతి,మే15 : పొదుపు చర్యల్లో భాగంగా తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. మహానాడును ఈసారి ఆన్‌లైన్‌లో నిర్వహించాలని నిర్ణయించారు. అమరావతిలోని తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో వేదిక ఏర్పాటు చేసి నిర్వహించాలని పార్టీ నేతలకు సీఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,845 క్లస్టర్లలో పార్టీ శ్రేణుల కోసం ప్రత్యేక స్క్రీన్లు ఏర్పాటు చేయనున్నారు. ఎన్టీఆర్ భవన్ నుంచి పొలిట్ బ్యూరో సభ్యులు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసారి నెల్లూరు జిల్లాలో మహానాడు నిర్వహించాలని తొలుత నిర్ణయించి ఏర్పాట్లు ప్రారంభించారు. పొదుపు చర్యల్లో భాగంగా ఆన్‌లైన్‌లో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 27, 28న మహానాడు జరగనున్న సంగతి తెలిసిందే. తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడుపై పార్టీ హై కమాండ్ కీలక నిర్ణయం తీసుకుంది. ముందుగా నెల్లూరులో మూడు రోజుల పాటు నిర్వహించాలని భావించిన మహానాడును ఇప్పుడు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో హైబ్రిడ్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు మే 27, 28 తేదీల్లో రెండు రోజుల పాటు మహానాడు కార్యక్రమం నిర్వహించేందుకు నిర్ణయించారు. భారీ జన సమీకరణకు బదులుగా సాంకేతికతను వినియోగిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులను అనుసంధానించే విధంగా ఈసారి మహానాడును నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. టీడీపీ చరిత్రలో హైబ్రిడ్ విధానంలో మహానాడు నిర్వహణకు తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. పార్టీ కార్యకర్తల భాగస్వామ్యాన్ని పెంచుతూ, సమర్థవంతమైన నిర్వహణకు ఈ విధానం ఉపయోగపడుతుందని టీడీపీ నేతలు భావిస్తున్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో పరిమిత సంఖ్యలో నేతలు ప్రత్యక్షంగా పాల్గొనగా, జిల్లాలు, నియోజకవర్గాలు, క్లస్టర్ల స్థాయిలో నాయకులు, కార్యకర్తలు వర్చువల్ విధానంలో హాజరుకానున్నారు. మంగళగిరిలో జరిగే మహానాడుకు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీ సభ్యులు, అధికార ప్రతినిధులు ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రత్యక్షంగా హాజరవుతారు. అలాగే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఎంపీలు, ముఖ్య నాయకులు తమ తమ నియోజకవర్గాల నుంచి ఆన్‌లైన్ ద్వారా కార్యక్రమంలో పాల్గొంటారు. పార్టీకి చెందిన 1848 క్లస్టర్ల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు కూడా ఆయా క్లస్టర్ల నుంచే వర్చువల్‌గా మహానాడులో పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఒకేసారి మహానాడును వీక్షించేలా సాంకేతిక సదుపాయాలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా మహానాడులో ప్రవేశపెట్టే రాజకీయ, ఆర్థిక, సంక్షేమ తీర్మానాలు సహా అన్ని కార్యక్రమాలు సంప్రదాయ మహానాడు తరహాలోనే నిర్వహించనున్నట్లు టీడీనీ నేతలు వెల్లడించారు. తీర్మానాల ఆమోదం, నాయకుల ప్రసంగాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చలు అన్నీ హైబ్రిడ్ మోడల్‌లో కొనసాగనున్నాయి. పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రభుత్వ విధానాలపై చర్చ, భవిష్యత్తు రాజకీయ వ్యూహాల రూపకల్పన వంటి అంశాలు ఈ మహానాడులో ప్రధాన అజెండాగా ఉండనున్నాయి.

## నీట్ పేపర్ లీక్ సూత్రధారి కులకర్ణి

న్యూఢిల్లీ,మే15 : నీట్ యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న ప్రొఫెసర్ పి.వి.కులకర్ణిని సీబీఐ అరెస్టు చేసింది. నిందితుడిని పుణెకు చెందిన రసాయన శాస్త్ర అధ్యాపకుడిగా గుర్తించిన అధికారులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) తరఫున పరీక్ష ప్రక్రియలో కొన్నేళ్లుగా కులకర్ణి పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రశ్నపత్రాలను పొందే అవకాశం అతనికి దొరికింది. ఏప్రిల్ చివరి వారంలో మరో నిందితురాలైన మనీషా వాఘ్మారే సహాయంతో నిందితుడు పేపర్ లీక్ కుట్రకు పాల్పడినట్లు సీబీఐ అధికారులు ఆరోపిస్తున్నారు. మహారాష్ట్రలోని పుణెలో తన నివాసంలో ఎంపిక చేసిన విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ తరగతులను కులకర్ణి నిర్వహించినట్లు సీబీఐ అధికారులు తెలిపారు. మనీషా సహాయంతో పలువురు విద్యార్థులను సమీకరించి వారికి రహస్యంగా కోచింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నీట్ ప్రశ్నపత్రాలను లీక్ చేసినట్లు ఆరోపించారు. ఈ తరగతుల్లోనే ప్రశ్నలు, సరైన జవాబులను విద్యార్థులకు చెప్పారని అధికారులు తెలిపారు. ఆ ప్రశ్నలు మే 3న నిర్వహించిన అసలు నీట్ యూజీ 2026 ప్రశ్నపత్రాల్లో వచ్చాయని వెల్లడించారు. దీంతో మే 14న మనీషాను అరెస్టు చేయగా.. తాజాగా కులకర్ణిని అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి జైపూర్, గురుగ్రామ్, నాసిక్, పుణె, అహల్యానగర్ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఏడుగురిని సీబీఐ అరెస్టు చేసింది. వారిలో ఐదుగురిని ఇప్పటికే కోర్టులో హాజరుపర్చగా.. ఏడు రోజులపాటు పోలీసు కస్టడీకి అప్పగించింది. గురువారం అరెస్టయిన మిగిలిన ఇద్దరు నిందితులను ట్రాన్సిట్ రిమాండ్ నిమిత్తం పుణెలోని కోర్టులో హాజరుపరిచారు. తదుపరి విచారణ కోసం ఆ ఇద్దరినీ ఢిల్లీకి తరలించనున్నారు.

## ప్రజలకు చేరువగా ప్రత్యేక పీజీఆర్ఎస్

### ఒక నెల-ఒక గ్రామం-నాలుగు సందర్శనలు కార్యక్రమం

### ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రణాళిక

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,మే15 : ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు వారి సమస్యలను తెలుసుకొని, వేగవంతంగా పరిష్కరించే లక్ష్యంతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం మైలవరం నియోజకవర్గం, జి.కొండూరు మండలం, కుంటముక్కల గ్రామంలో ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమంతో పాటు ఒక నెల-ఒక గ్రామం-నాలుగు సందర్శనలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించి, నిర్దిష్ట గడువులో పరిష్కరించేందుకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రెవెన్యూకు సంబంధించి మొత్తం 61 అర్జీలు వచ్చాయి. అదేవిధంగా పంచాయతీరాజ్‌కు 9, వైద్య ఆరోగ్యశాఖ, వ్యవసాయ శాఖలకు మూడు చొప్పున, మత్స్య శాఖకు రెండు అర్జీలు వచ్చాయి. డీఆర్‌డీఏ, పౌర సరఫరాలు, కార్మిక, పోలీసు, గ్రామీణ నీటి సరఫరా శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయి. మొత్తం 83 అర్జీలు రాగా.. ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిసారించి సమస్యలకు సత్వర, నాణ్యమైన పరిష్కారాలను చూపాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను స్థానికంగానే అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం ఇలాంటి కార్యక్రమాల ద్వారా కలుగుతుందని, భూ సమస్యలు, పింఛన్లు, రేషన్, తాగునీరు, విద్యుత్, గృహాలు, ఉపాధి, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు సమన్వయ అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యారంగం బలోపేతానికి చర్యలు

### యూనివర్సిటీల్లో 1,523 ఫ్యాకల్టీ పోస్టులు భర్తీ

### విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ వెల్లడి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వం మరో ముందడుగు వేస్తుందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. రాష్ట్రంలోని 19 యూనివర్సిటీలు, ఆర్జీయూకేటీ వర్సిటీల్లో 1,523 ఫ్యాకల్టీ పోస్టులు భర్తీ చేయనున్నట్లు ఆయన వివరించారు. అందుకు సంబంధించిన నియామకాల నోటిఫికేషన్ ఈ రోజు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు 1,020.. అసోసియేట్ ప్రొఫెసర్లు 334 పోస్టులు.. ప్రొఫెసర్లు 63, లెక్చరర్లు 104 సహా 279 బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు వివరించారు. ఈ నియామకాల్లో కాంట్రాక్ట్ ఫ్యాకల్టీకి అదనపు వెయిటేజ్ వర్తింప చేస్తామని లోకేశ్ తెలిపారు. మే 18వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. ఇది ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యారంగం బలోపేతానికి మరో ముందడుగు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 4,343 పోస్టులకు గాను ప్రస్తుతం 972 మంది మాత్రమే సేవలు అందిస్తున్నారని ఆయన సోదాహరణగా వివరించారు. అకడమిక్ ఎక్సలెన్స్, రీసెర్చ్, ఇన్నోవేషన్‌కు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఎన్ఏసీ, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుదల లక్ష్యంగా ఈ నియామకాలు చేపడుతున్నట్లు చెప్పారు. పారదర్శక, ప్రతిభ ఆధారంగా ఈ నియామక ప్రక్రియ చేపడతామని వివరించారు.




## ఎట్టకేలకు థియేటర్లలోకి కురుప్ప

తమిళ స్టార్ హీరో సూర్య నటించిన భారీ చిత్రం 'కరుప్పు' విడుదలకు ఎట్టకేలకు అడ్డంకులు తొలగాయి. గత కొన్ని రోజులుగా ఈ సినిమా విడుదలపై నెలకొన్న అనిశ్చితి అభిమానులను, నిర్మాతలను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. అయితే అన్ని సమస్యలు సద్దుమణగడంతో సినిమా ప్రపంచవ్యాప్తంగా మే 15, శుక్రవారం థియేటర్లలో సందడి చేసింది. తెలుగులో ఈ సినిమా 'వీరభద్రుడు' పేరుతో విడుదల అవుతోంది. సినిమా విడుదల సందర్భంగా సూర్య అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డియర్ ఆల్.. మాతో ఉన్నందుకు ధన్యవాదాలు. ఈరోజు నుంచి 'కరుప్పు', 'వీరభద్రుడు' థియేటర్లలో విడుదల అవుతున్నాయి' అంటూ ఆయన సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ సందేశం అభిమానుల్లో ఆనందాన్ని నింపుతోంది. మొదట ఈ చిత్రాన్ని మే 14న విడుదల చేయాలని భావించినప్పటికీ, చివరి నిమిషంలో కొన్ని కారణాలతో విడుదల వాయిదా పడింది. దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ప్రేక్షకులకు క్షమాపణలు తెలిపింది. కొన్ని ప్రయాణాలు కాలాన్ని మాత్రమే కాదు.. మనసును కూడా పరీక్షిస్తాయి. సినిమా కోసం ఎదురుచూసిన ప్రతి ఒక్కరికీ మేము క్షమాపణలు చెబుతున్నాం. విడుదలలో జరిగిన ఆలస్యం మమ్మల్ని కూడా బాధించింది. అయినప్పటికీ మాపై మీరు చూపించిన నమ్మకం, ప్రేమ మాకు ఎంతో బలం ఇచ్చాయి అంటూ నిర్మాణ సంస్థ భావోద్వేగ ప్రకటన విడుదల చేసింది. అలాగే 'కరుప్పు' కేవలం తమ సినిమా మాత్రమే కాదని, ప్రేక్షకులందరి కథ అని పేర్కొంది. ఎన్నో కష్టాలు, నిద్రలేని రాత్రుల తర్వాత ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామని తెలిపింది. తమిళనాడు, తెలుగు రాష్ట్రాల్లో విడుదల ఆగిపోయిన సమయంలో ముంబై, పుణెలోని కొన్ని థియేటర్లలో సినిమా ప్రదర్శన జరిగినట్లు సమాచారం రావడంతో నిర్మాతలు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో సినిమా పైరసీకి గురయ్యే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. సూర్య సరసన త్రిష హీరోయిన్‌గా నటించింది.




## పెద్ది ప్రమోషన్లలో కొత్త ఎమోషన్


### బుచ్చిబాబును లాంగ్ డ్రైవ్ తీసుకెళ్లిన రామ్‌చరణ్

రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో, చిత్ర యూనిట్ ప్రమోషన్ల స్పీడ్ పెంచింది. సినిమాపై హైప్ క్రియేట్ చేసేందుకు సరికొత్తగా ప్లాన్ చేస్తోంది. తాజాగా హీరో రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు ప్రచారంలో భాగంగా ఒక ప్రత్యేకమైన ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అయితే ఇది మామూలు ఇంటర్వ్యూలా కాకుండా, రామ్ చరణ్ స్వయంగా కారు డ్రైవ్ చేస్తూ బుచ్చిబాబును ఒక షికారుకి తీసుకెళ్లారు. ప్రయాణంలోనే వీరిద్దరూ సినిమా ముచ్చట్లను పంచుకున్నారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ.. సినిమా పనులతో ఇంత బిజీగా ఉన్నప్పటికీ, నన్ను ఇలా లాంగ్ డ్రైవ్‌కు తీసుకువచ్చినందుకు థాంక్యూ చరణ్ సార్ అంటూ తన ఆనందాన్ని పంచుకున్నారు. దానికి చరణ్ స్పందిస్తూ.. 'అదంతా సరే కానీ, మన 'పెద్ది' సినిమా ఎప్పుడు వస్తుందో ప్రేక్షకులకు కచ్చితంగా చెప్పు' అని నవ్వుతూ అడిగారు. దీంతో వీరిద్దరూ కలిసి జూన్ 4న 'పెద్ది' సినిమా థియేటర్లలోకి వస్తోందని అధికారికంగా ప్రకటించారు. భారీ అంచనాలతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులందరూ థియేటర్లలో చూసి ఎంజాయ్ చేయాలని రామ్ చరణ్, బుచ్చిబాబు కోరారు



# మెగాఫోన్ పట్టిన రామ్ పోతినేని

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన అభిమానులకు అదిరిపోయే బర్త్ డే సర్ప్రైజ్ ఇచ్చారు. ఇన్నాళ్లూ తన నటనతో, డ్యాన్స్‌తో వెండితెరపై మ్యాజిక్ చేసిన రామ్, ఇప్పుడు సరికొత్త అవతారంలోకి మారబోతున్నారు. తన 23వ చిత్రం ద్వారా రామ్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించాడు. ఈ వార్త ఇప్పుడు ఫిల్మ్ నగర్ వర్గాల్లో సంచలనంగా మారింది. ఎవరూ ఊహించని విధంగా ఒక ఉత్కంఠభరితమైన సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌తో రామ్ తన దర్శకత్వ ప్రయాణాన్ని ప్రారంభించ బోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'వీర' అనే పవర్ ఫుల్ టైటిల్‌ను ఖరారు చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ అత్యంత ఆసక్తికరంగా ఉంది. 'ది స్టోరీ ఆఫ్ ఏ లోన్ వోల్ఫ్' అనే ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ పోస్టర్ చూస్తుంటే, రామ్ ఒక ఇంటెన్స్ రోల్‌లో కనిపించబోతున్నారని స్పష్టమవుతోంది. ఈ సినిమా కోసం రామ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన సొంత నిర్మాణ సంస్థ అయిన 'స్రవంతి మూవీస్' ఉండగానే, ప్రత్యేకంగా 'రాపో సినిమాటిక్స్' అనే కొత్త ప్రొడక్షన్ హౌస్‌ను ప్రారంభించారు. తన కలల ప్రాజెక్ట్‌ను రామ్ సోదరుడు కృష్ణ పోతినేని ఈ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకం గా నిర్మించనున్నారు. దర్శకుడిగా తన నిర్ణయం గురించి రామ్ స్పందిస్తూ.. 'ఇన్నాళ్లు వాళ్ల కథల్లో నా ముఖం చూశారు.. ఈ కథలో నా గొంతు వింటారు' అంటూ పవర్ ఫుల్ కోట్‌ను షేర్ చేశారు. తనలోని మరో కోణాన్ని ఆవిష్కరించేందుకు రామ్ పూర్తి స్థాయిలో సిద్ధమైనట్లు ఈ మాటలు చెబుతున్నాయి. భారీ అంచనాలు నెలకొన్న ఈ చిత్రం డిసెంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది.






# పర్సెంటేజీ విధానంపై 15మందితో కమిటీ

### ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం

సింగిల్ స్క్రీన్ థియేటర్ యాజమాన్యాలు, నిర్మాతలకీ మధ్య సినిమాల ప్రదర్శనల విషయంలో వివాదం నెలకొన్న క్రమంలో ఓ అంగీకారానికి వచ్చారు. దీనిపై వాణిజ్య మండలి అధ్యక్షుడు డి.సురేశ్‌బాబు ఆధ్వర్యంలో శుక్రవారం థియేటర్ యాజమాన్యాలు, నిర్మాతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకుంది. పర్సంటేజీ విధానంపై కమిటీ ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. 15 మందితో కమిటీ వేయనున్నట్లు వెల్లడించింది. ఈ కమిటీ రెండు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. దీనిపై సి.కల్యాణ్ మాట్లాడుతూ.. రెండు నెలల్లో సమస్య పరిష్కారం అవుతుందన్నారు. సినిమాల విడుదలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టంచేశారు. కమిటీలో ఐదుగురు నిర్మాతలు, ఐదుగురు ఎగ్జిబిటర్లు, ఐదుగురు డిస్టిబ్యూటర్లు ఉంటారని ఆయన తెలిపారు. శుక్రవారం జరిగిన సమావేశంలో నిర్మాతలు అల్లు అరవింద్, చదలవాడ శ్రీనివాసరావు, సుప్రియ యార్లగడ్డ, రవి కిషోర్, మైత్రీ రవి, సి.కల్యాణ్, దిల్ రాజు, రాధా మోహన్, చెరుకూరి సుధాకర్, భోగవల్లి బాపినీడు, సాహు గారపాటి, సతీష్ కిలారు, నాగవంశీ, ఎస్ కె ఎన్, రాజేష్ దండా, ధీరజ్ మొగిలినేని దాదాపు 50 మంది నిర్మాతలు పాల్గొన్నారు. ఎగ్జిబిటర్స్ తరపున విజయేందర్ రెడ్డి, శ్రీధర్ తదితరులు హాజరయ్యారు.

# పల్లెటూరి ప్రేమకథ దూరదర్శిని

ప్రస్తుత కాలంలో సినిమా విజయాన్ని బడ్జెట్ నిర్ణయించడం లేదు, కేవలం కంటెంట్ మాత్రమే శాసిస్తోంది. బలమైన కథాంశంతో వస్తున్న చిన్న చిత్రాలు కూడా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధిస్తూ సంచలనం సృష్టిస్తున్నాయి. సరిగ్గా అదే బాటలో, కేవలం కథనే నమ్ముకుని ఈ వారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'దూరదర్శిని'. టైటిల్‌తోనే సగటు ప్రేక్షకుడిలో పాత జ్ఞాపకాలను తట్టిలేపిన ఈ సినిమా, థియేటర్లలో సందడి చేస్తోంది. చిత్ర కథ మట్టపర్రు అనే పచ్చని పల్లెటూరి చుట్టూ తిరుగుతుంది. ఊరిలో కుల రాజకీయాలు, అంతరాలు ఉన్నప్పటికీ.. హరి (సువీక్షిత్), వాణి (గీతికా రతన్) చిన్నప్పటి నుండి ఒకరినొకరు ఇష్టపడతారు. ప్రతి శుక్రవారం దూరదర్శినిలో వచ్చే చిత్రలహరిని చూడటానికి వెళ్లే క్రమంలో వీరి మధ్య ప్రేమ చిగురిస్తుంది. అయితే, ఊరిలో పలుకుబడి ఉన్న వ్యక్తి, వాణి అన్నయ్య అయిన పరశురామ్‌తో హరికి గొడవ జరగడంతో వీరి ప్రేమాయణం మలుపు తిరుగుతుంది. పేదవాడైన హరి, పెత్తందారీ కుటుంబానికి చెందిన వాణిని ఎలా దక్కించుకున్నాడు? వీరి ప్రేమ కథకు కుల సమీకరణాలు ఎలా అడ్డంకిగా మారాయి? అనేదే ఈ సినిమా ఇతివృత్తం. ఒర్శకుడు కార్తికేయ 1990ల నాటి గ్రామీణ వాతావరణాన్ని, అప్పటి మనుషుల భావోద్వేగాలను అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించారు. ముఖ్యంగా 'దూరదర్శిని' అనేది కేవలం టైటిల్ మాత్రమే కాకుండా, కథలో ఒక కీలక పాత్రలా సాగుతుంది. ప్రథమార్థంలో హీరో హీరోయిన్ల మధ్య సాగే సన్నివేశాలు నెమ్మదిగా సాగినప్పటికీ, పల్లెటూరి అందాలు, అల్లరి చిల్లర కామెడీ ప్రేక్షకులను అలరిస్తాయి. విరామ సమయానికి కథలో వేగం పుంజుకుంటుంది. ద్వితీయార్థంలో కుల వివక్ష వల్ల కలిగే పరిణామాలు, భావోద్వేగపూరితమైన సన్నివేశాలు సినిమాను నిలబెట్టాయి. ÷-లక్లైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది.నూతన నటీనటులైన సువీక్షిత్, గీతికలు తమ నటనతో ఆకట్టుకున్నారు. తొలి చిత్రమే అయినా ఎంతో పరిణతితో నటించి పాత్రలకు ప్రాణం పోశారు. ఇక హీరో స్నేహితులుగా నటించిన భద్ర, బలరామ్ గ్యాంగ్ పండించిన కామెడీ అక్కడక్కడా నవ్వులు పూయిస్తుంది. విలనిజం పండించిన పరశురాం తన గంభీరమైన నటనతో మెప్పించారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor,
MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published
at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell :
7989575563, Mail:thecrimenews123@gmail.com